7.714

# RAMARAJIYAMU

OR

# NARAPATIVIJAYAMU

## BY VENKAYYA

EDITED FOR THE FIRST TIME

BY

GUSTAV OPPERT, PH.D.,

Prof. of Sanskrit and Comparative Philology, Presidency College, Madras.

AMY SASTRULU & SONS

ESPLANADE, MADRAS.

*All Rights Reserved.*

రామరాజీయము.

# RAMARAJIYAMU

OR

# NARAPATIVIJAYAMU

## BY VENKAYYA

EDITED FOR THE FIRST TIME

BY

GUSTAV OPPERT, Ph.D.,

Prof. of Sanskrit and Comparative Philology, Presidency College, Madras.

V. RAMASWAMY SASTRULU & SONS

292, ESPLANADE, MADRAS.

1923.

*All Rights Reserved.*

Printed by

V. RAMASWAMY SASTRULU & SONS

at the "VAVILLA" PRESS,

Madras.- 1923

# PREFACE.

THE poem entitled *Rámarájiyamu*, and known also as *Narapativijayamu*, in honor of the brave Ràmarája, contains a genealogy of the Narapati princes who ultimately swayed the destinies of the Kingdom of Vijayánagar. The Ràmaràjiyamu was composed at the beginning of the second half of the 10th century by Súrayya's son Venkayya, the court-poet of Kòdandaràmaràja. This prince, better known as Rámaràja, and son-in-law of the famous king Krishnaràja, was like his father-in-law, a great patron of Telugu literature. I have elsewhere shown that there existed two Krishnaràjas who had as their sons-in-law princes of the name of Ràmaràja.[1]

The Ràmaràjíyamu was written previously to the battle of Tàlikóta, in which Kódandaràmaràja was defeated and killed by the united armies of the Muhammedan Chiefs of Bijapur, Golkonda, Ahmadabad and Bedar.[2]

The narrative is continued nearly up to the period of this catastrophe, and leaves Ràmaràja in the plenitude of his power occupying his throne with his sons round him.

As is usual with work of this kind, the book traces the descent of the Naraptis from Nàràyana through Chandra, the Moon, to the Bharatas, hence to Nanda and from him to the Chàlukyas and through Vijala of Kalyàna to Kódandaràmaràja, the hero of the poem.

The descent is traced as follows:—From Nàràyana, Brahman, Atri, Chandra, Budha, Purúravas, Ayu, Nahusa,

1 See my *Contributions to the History of Southern India*, Part I, p. 43.

2 See Wilson's *Descriptive Catalogue of the Mackenzie Collection*, Second Edition, Madras, 1882, p. 268.

# Genealogical Table of the Narapatis from Bukkaraja.



Yayàti, Puru, &c., descended the Bharatas, and the 83rd in descent from Arjuna was Nanda; his 9th descendant was Chàlukya, and from him was descended Vijala or Bijjala of Kalyàna. His grandson was Víra Hemmaliràya; Hemmaliràya's son was Tàtapinna. Tàtapinna was succeeded by Sómadèva, Ràghavadèva, Pinnasauri and Bukkaràja. This Bukkaràja had two sons Singaràja and Ràmaràja the latter of whom was the father of Timmarája, Kondaràja and Sríraṅgaràja. The sons of the last-named prince were Kònaràja, Timmarája, Ràmaràja or Aliràmaràja, son-in law of Krishnaràja, Tirumalaràja, Venkataraja or Venkatàdriràja. Of these, the fourth son, Tirumalaràja, had four sons: Raghunàtharâja, Srìrangaràja, Ràmaràja and Venkataràja. The third of these, Ramaràja was the father of Tirumalaràja and Srìrangachikkaràja, the son of the last being Ràmadévaràja. The fifth son of Sríraṅgaràja, Venkataràja, had two sons Ràmaràja and Rangaparàja or Srìrangarâja, the latter of whom had in his turn two sons Venkatàdriràja and Gôpàlaràja. Rámaràja, the third son of Sríraṅgaràja and the son-in-law of Krishnaràja, had also five sons: Krishnaràja, Peddatimmaràja, Kondarája, Chinnatimmaràja and Sríraṅgaràja of whom Kondaràja had a son named Ràmaràja, and Srìrangaràja had two sons Peddavenkataraja and Chinnavenkataràja, the sons of the latter being Tirumalaràja, Venkataràja and Sríraṅgaràja. Venkataràja had three sons named Kôdandaràmaràja or briefly Ràmaràja, Timmarája and Venkatàdrirája, the eldest of whom Kódandaràmaràja became the son-in-law of the famous Krishnaràja of Vijayanagar. This Kódandaràmaràja, who appropriated the regal power had four sons: Peddavenkataràja, Chinnavenkataràja, Kòdandaràmaràja and Venkataràja, and Timmaràja the younger brother of Kódandaràmaràja had two sons: Sríraṅgaràja and Chinnavenkataràja. Thi

Kòdandarämaräja the son-in-law of king Krishnaräja, fell, as has already been mentioned previously, in the battle of Tälikòta, but Venkayya closes his Rämaràjíyamu previously to this event

The annals of the Narapati family contain thus many important and interesting accounts concerning the Telugu country, to some of which I have alluded in previous publications of mine.

The poem is written in classical Telugu, in a choice and superior style. It abounds, as is usual in works of this kind, in Alankäras and other rhetorical figures so highly esteemed by the people of this country.

The book is compiled from two MSS. in the Government Oriental MSS. Library, and I am greatly indebted to the learned Pandit M.R.Ry., Kokkonda Venkataratnam Pantulu Gäru for the valuable assistance he rendered me in the publication of it, and also to M.R Ry., D. Rägha-vayya Pantulu Gäru, who kindly helped me in revising the proofsheets.

GUSTAV OPPERT.

MADRAS,
*30th January, 1893.*

శ్రీ

# రామరాజీయము.

— —

శ్రీరామామణినిస్తుల స్తనయుగశ్రీగంధ సంకాంకవి
స్ఫారోరస్స్థలుఁ డార్తరక్షణచణత్వప్రచారుండు స
త్కారుణ్యాంబుధి రామమూర్తి కృతార్థత్వప్రభావంబు చే
కూరం జేయుచుఁ బ్రోచుఁ గాతఁ గృపచేఁ గోవిందరామాధిపున్. 1

మ. వనజాక్షీసుమబాణ రామనృప కృష్ణ [illegible] కృపాదృష్టిచే
వనిశంబుం దగఁ బ్రోచుఁ గావుత విభావంతుండు పుత్రాంగనా
జనగంధేభతురంగవీరభట భూపాది [illegible] కాం
చనవస్త్రాదిసమస్తసంపదలు [illegible] నర్థిన్ గడున్. 2

ఉ. ముద్దియ [illegible] మనలు మోము [illegible] దన్నిపూ
సద్దియ [illegible] వనుండి శ్రీ [illegible] చుఁ గాత యే
ప్రొద్దును [illegible] నిజ [illegible] నాలోక నేత [illegible]
[illegible] ప్రోచుఁ [illegible] ము నేతుఁ గాఁ గృపన్. 3

ఉ. మున్ను [illegible] ముండు [illegible] వలీ [illegible] చుచున్నమా
యన్న [illegible] నంచు నలినానన [illegible] పిల్వఁ బోయి తాఁ
జన్నని [illegible] గిలిడు నామ [illegible] కోరికల్
చెన్న [illegible] రామన్ప [illegible] పుత [illegible] మతిన్. 4

ఉ. భూవినుతాతినిశ్చితఁ బొల్చుముఖంబు మరం దలిర్పఁగా
భావజుఁ గన్నతల్లి మురగ్రంజను [illegible] యాస్ప్రం
తీవన ముద్దుపట్టి రజనీపతి [illegible] చెల్లెలైన
శ్రీవనజాక్షి రామవిభుగేహమున న్విహరించుఁ గావుతన్. 5

చ. మది మదనాంతకుం ద్రిపురమర్దను నిల్పి తపంబొనర్చి యా
సదయుని చెట్టఁబట్టి యయిసామున నిల్చి జగంబులెల్ల స
మ్మదమున నేలు సర్వగుణమండన గౌరి దయామతి న్విభా
స్పదునిఁగఁ జేయుఁగాత రిపుభంజను నార్వీటిరామభూవిభున్. 6

తే. కవులహృత్పద్మవనవాటిఁ గలయ మెలఁగు, సైకతశ్రోణి వారిజజాతురాణి
వాణి ఘనవేణి రామభూవల్లభాఖ్యు, తాను నెప్పుడు వాగ్విభవాఢ్యుఁ జేయు. 7

క. ఈరీతి నఖిలభువనా, ధారులునైనట్టి దేవతావరులలస
త్కారుణ్యలబ్ధసంపద, నారూఢిగ రామనృపతి యలరుచు వేడ్కన్. 8

తే. ఒక్కనాఁడంబురుహబాంధవోదయమున, స్నానసంధ్యాద్యనుష్ఠానదానవిధుల
నిష్ఠఁ గావించి హరిపదనీరజముల, నిచ్చనిచ్చలభక్తిచే నిరవుకొల్పి. 9

సీ. కస్తూరికాగురుకాశ్మీరమిళితమౌగంధంబు మైనిండఁ గలయనలఁది
జాజులు మల్లెలు జతఁగూర్చి సట్టి సంపఁగిపూవుటెత్తులు సిగనుజుట్టి
దిక్కులఁ గాంతిచేఁ దేజరిల్లఁగఁ జేయురమణీయమణిభూషణములఁ దాల్చి
బంగారుజిలుగుదుప్పటిహొయల్జిగిబిగి నీటు మీఱఁగ వల్లెవాటువేసి
తే. నవవసంతజయంతుల గెలువఁజాలు, రూపమువసి సతుల్ కుసుమచాపబాణ
భగ్నహృదయాబ్జలగుచు విభ్రాంతిఁ దనర, వసుమతీనాథ నేత్రోత్సవంబుగాఁగ.

సీ. రాజవంశాంబుధిరాకాసుధాకర రాజాధిరాజ వీరప్రతాప
కామ హన్నిబ్బరగండ సన్నుత మహారాజ చాళుక్యనారాయణాంక
హత్తుమువ్వరగండ హత్తుహన్నిబ్బరగండ వైయ్యరగండ చండశౌర్య
యరిరాయమర్దన ధరణీవరాహ గండరగండ యని భట్లు సరసమధుర
తే. వాగ్విజృంభణ మీఱఁ గైవారములను, జేయ నిరువంకలను సతుల్ సేరి మెలఁగ
భూసురాశీర్వినాదము లోభరుకలఁగ, శంఖభేరీమృదంగనిస్వనము చెలఁగ. 11

సీ. భూరిబాహాబలస్ఫూర్తిచేతి మహాప్రచండులౌ జెట్లు కైదండలిడఁగఁ
జెలఁగుచు సదుపజీవులు చెంత నిర్మలముక్తామణిచ్ఛత్త్రముల ధరింప
నంతంతఁ గదిసి సారాన్వయాధీశ్వరులడపంబుఁ గత్తిఁ బావడలఁ బట్ట
చెలువొప్పఁగఁ దదాప్తాయులు గిండిఁ గాళాంజిఁ బాదుకలున్ సరటిదర్పణముఁ బూన
తే. నమ్రులగుచున్న ధారుణీనాథవరుల, సంద డిరువంకఁ బాయ వందంద వేత్ర
ధరులు సాహోనినాదులై తఱుచు మెలఁగ, నగరు వెలువడి మొగసాల వడచివచ్చి.

సీ. ప్రాకటహేమచిత్రవిచిత్రితంబులై కొమరొందునై మార్త్యకుడ్యములను
రమణీయమౌక్తికరంగవల్లికలతో విలసితంబగు వేదికలనురహిఁ
ఘనపద్మరాగసంఘటితోన్నతములునై తనరారువిద్రుమస్తంభములను
వితతపార్శ్వవజ్రాశ్మకృతకరికరముల సాధించుమనకతారోహణములఁ
తే. గలిగి లక్ష్మీనివాసాఖ్యఁ జెలఁగి చూచు, జనులకెల్లను రోహణాచలనిభంబు
మదినిఁ గదురఁగఁజేయుచు ముదమొనర్పఁ, బాలినట్టిమహాసభాసదనమునను. 13

క. కోరికలీరికలెత్తి మ, హారమణులు మెలఁగుచునవుఁడెల్లను నెంతేఁ
గారుణ్యమతిని వినుచును, బేరిమి మణిఖచితసింహాసనస్థుండై. 14

తే. చెలులు బాంధవజనములుఁ జేరఁ గొల్వ, రుచిరచందనపల్లవరచనలలర
మన్ననలఁజాలఁగాంచి చేసన్నఁ బూని, సర్వాసనకాసనాసీనులై చెలంగ. 15

సీ. కోసలు గెలిచి కైకొన్నయేనుఁగులివి సాళ్వుఁడిచ్చినజవాశ్వంబులివియె
పాండ్యుఁడేఁటేఁటను బనుపుముత్యములివి ద్రవిళుఁడంపినయట్టిద్రవ్యమిదిగొ
చోళుచేఁదెచ్చినసుందరీచయముగన కాళింగుఁ డొసఁగినకనకమిదిగొ
మగధునిచేఁగొన్నమండలాగ్రంబిది లాటసేనుఁడంపుసొమ్ములివిగొ
తే. యనుచు సచివులు దెలుపఁ గైకొనుచు యువతి, వారకరమణికంకణక్వణనకలిత
చామరోద్ధూతపవనసంచలితకచ, సంతతంబుఁ జూచు రాజసంబంతి మెఱసి. 16

చ. నరవరసంఘమౌళిఘనరత్నకిరీటమణిప్రభాస
చ్ఛురణసరోజుఁడౌచుఁ గనుసన్ననుసేంద్రనిమాడ్కిఁ దిమ్మనా
మరమణి కార్యదక్షుఁడయి పత్రిరామునసంద్రుఁడెంతయున్
గురుకవిసామ్యయుక్తముగఁ గొల్వననుండె సురేంద్రుపైఁబడిన్. 17

క. ఈలీల రామధరణీ, పాలుఁడు సకలప్రకృతుల భాస్కరుఁడై పే
రోలగమున మృదుగానం, బాలించుచుఁ గావ్యసరణులరయుచు వేడ్కన్. 18

క. నగుమొగమున నను గనుఁగొని, జగతీసువంశమణివి సత్కవివగుటన్
దగుదువు మామన్ననకుఁ బొ, సఁగంగనందుగుల సూరసచివునిఁబెంగా. 19

క. రారమ్మనుచును మిక్కిలి, గారవమునఁ బిలిచి చెంత గద్దియపైన
న్నారూఢునిఁగా నొనరిచి, తోరముగాఁ జేలములను దొడవులొసఁగెన్. 20

క. ఈవిధమున బహుమానముఁ, గావించి మదీయవంశకర్తలచర్యల్
భూవలయంబున వ్యాసవచోవిరచితలీల సర్వశుభకరమగుచున్. 21

క. పంచమవేదంబని బుధు, లెంచం దగి భారతాఖ్యనెసఁగినదానిన్
మించినభక్తిని నాక, ర్ణించనె నామదికి నెపుడుఁ బ్రీతి జనించున్. 22

ఆ. తారలెన్నవచ్చు వారిధినవలీల, దాటవచ్చు గిరుల మీటవచ్చు
భారతార్థమెఱిఁగి పలుకంగవచ్చునె, చిలువ రేనికైన నలువకైన. 23

క. కన్నంత బుధులచేతను, విన్నంతయు నంధ్రభాష విరచింపఁబడెన్
జెన్నలరఁగ భారతమా, నన్నయభట్టాదికవిజనంబులచేతన్. 24

క. ఆవిద్వత్కవులాదిగ, భూవలయంబందుఁ గలుగుపూర్వకవీంద్రుల్
మావంశజులగురాజుల, నేవిధమునఁ జెప్పినారొ యితరకృతులలోన్. 25

క. నీవును సంక్షేపముగా, నావిధమును దెలిసి పేరులాఘునచర్యల్
గావింపుము కృతిరూపము, గా వినవలెననెడువాంఛ గలిగెను మాకున్. 26

తే. అనిననౌఁగాక యని సంస్కృతాంధ్రకవుల, వినుతులొనరించి తత్పాదవనరుహముల
డెందమున నిల్పి వ్యాగుపచోబృందగరిమ, రామరాజీయమనుకృతి రహిరచింతు. 27

## వంశావళి.

సీ. నారాయణునినాభినలినగర్భంబున నాలుగుమొగములనలువ వొడమె
నాభారతీమనోహరుపదాంగుష్ఠంబువలన దక్షుండూరువులను గలహ
భోజనుండును నాభిఁబులహుండు కర్ణములను బులస్త్యుండు త్వక్కునను భృగువు
కరములవలనను గ్రతువు ముఖంబుల నంగిరసుఁడు ఘ్రాణమందు వలవ
తే. సిష్ఠుఁడును మనమున మరీచియును నేత్రములను నత్రియు ననఁగను గలిగి రిలమిఁ
బదుగురు తనూజులురుబాహుబలులు సవవి, దూరులనలార్కతేజులు వారిలోన,

చ. జగదభివంద్యపాదజలజాతుఁ డమేయుఁ డజేయుఁ డాలస
న్నిగమరసాతిలోలకమనీయమనోంబుజుఁ డుగ్రపాపదు
ర్నగబలసూదనుం డలఘురమ్యతపోధనుఁ డర్కభాస్వరుం
డగణితపుణ్యమూర్తియగునత్రిమహామునిఁ జెప్పనొప్పదే. 29

క. ఆయత్రికి ననసూయకుఁ, దోయజభవతోయజాక్షధూర్జటులతుల
శ్రీయుతులై జనియించిరి, తోయజవిద్వేషిదత్తదుర్వాసులనన్. 30

ఉ. వారలలోన నొప్పె ననవద్యగుణాకరుఁ డాశ్రితాంబుదో
దారుఁడు దారితప్రకటతామసచక్రుఁడు చక్రవాకని
స్తారకరుండు సారకరజాతరుచిస్ఫుటనవ్యమోదక
ల్హారసరోవరుండు వరభావ్యతచంద్రుఁడు చంద్రుఁడున్నతిన్. 31

క. అతనికి రోహిణికి గుణా, న్వితుఁడగుబుధుఁడుదయమయ్యె నీరేజవనీ
హితపరిసరవర్తనచే, క్షితితలజనతతికి మిగుల క్షేమకరుండై. 32

క. ఆరోహిణేయునకిళాం, భోరుహనేత్రకును సతతబుధనుతశౌర్యో
దారుండు సరససుగుణా, ధారుండు పురూరవుండు దగ జనియించెన్. 33

సీ. ఆసహాయశూరతనవిలోన శాత్రవగణములనెల్లను గడఁకనణఁచి
వితతత్రయోదశద్వీపంబులెల్లను బాహుబలస్ఫూర్తిఁ బరఁగనేలి
కరమర్థిఁ గ్రతువుల సురలఁ దన్పుచుఁ బ్రజలభ్యుదయంబుల నలరుచుండ
ధర్మస్థితినిఁ బ్రోచి ధనదుతోనెనయగుసంపదలను జాల సొంపుమిగిలి
తే. గరుడగంధర్వకిన్నరవరులతోడ, నెయ్యమొనరించి మెలఁగుచు నిర్జరేశు
మన్ననలఁ గాంచెఁ దత్సభాసన్నవిబుధ, చయము వొగడఁ బురూరవశ్చక్రవర్తి.

తే. ఆపురూరవుఁడూర్వశియందుఁ బ్రేమ, దనరనాయువు ధీమంతుఁడును వసువు దృ
ఢాయువుఁజిరాయువుశతాయువనఁగవరుసఁ,గనియెనార్వురుగొడుకులవినుతయశుల.

క. ఆయవనీశులలోపల, నాయువు ధరనీతిబాధలందకయుండన్
న్యాయముగనేలె శాత్రవ, నాయకనరసేవితాంఘ్రినలినుం డగుచున్. 36

సీ. అమరేంద్రుఁడాదిగా నమర సంఘమువచ్చి తమహావిర్భాగసంతతులఁ గొనఁగ
నవరత్నమయభూషణముల గోచయముఁ భూసురప్రతతికి భూరిరీతిసఁగి
రాజసూయంబులు వాజపేయంబులు మొదలుగాఁగల మఘములనొనర్చి
రాకేందుకీర్తిసురభిదామముల దిగంగనలకు శృంగారమును ఘటించి
తే. యాయువును గాంచె స్వర్భానుయందు నహుషు
క్షత్రవృద్ధు ననేనసుఁ గరభు రజి సు
యశుల బాలార్కతేజుల నలఘుమతుల
వరకుమారుల నేవుర వారిలోన. 37

మ. మఘముల్వేయిక్కలొనర్చి దేవతల సన్మానంబుఁ గావింపుచున్
లఘుమార్గేతరుఁడై కుభృత్తతికి నశ్లాఘ్యత్వ మొందించి ని
త్యఘనోదారత భూజనంబులకు నత్యంతప్రమోదంబుగా
నఘదూరంబుగ ధాత్రినేలె నహుషుండాఖండలుండోయనన్. 38

తే. ఆనహుషునకుఁ బ్రియవాసయనెడి ముద్ది
యకు యయాతి సంయాతి ప్రయాతి యన సు

తులు జనించిరి వారిలోపల యయాతి
చిరయశోహారి రాజ్యాభిషిక్తుఁ డయ్యె. 39

సీ. పాకారి దోడ్పడ దేవదైత్యసంగరమునఁ జెక్కుచెక్కుసులఁ దునిమి
హయమేధరాజసూయాతిరాత్రాదియాగంబుల సురలయాఁకలినడంచి
తనకనియునుపక ధరఁగలయట్టియర్థము బ్రాహ్మణులకు దానముగ నొసఁగి
వర్ణాశ్రమంబుల వరుసనడపుచు జలనిధిమేఖలను నలంకరించి
తే. సకలపురరాజమౌ ప్రతిష్ఠానపురము, దనకు వరరాజధానిగాఁగను యయాతి
ధర్మమెంతయు నాల్గుపాదముల నడచి, పెంపు సొంపు వహింపంగఁ బృథ్వినేలె.

క. కవివృషపర్వతనూజల, సవినయను దేవయానశర్మిష్ఠల భా
ర్గవునమతి ననురక్తిని, బ్రవిమలమతి యౌ యయాతి పరిణయమయ్యెన్. 41
తే. ఆసతులయందు సకలశాఖ్యావహుండు, నగుచు యదుతుర్వసుల దేవయానవలన
ననఘ శర్మిష్ఠయందు ద్రుహ్యానుపూరు, లనఁగ సుతులను నేవురఁ గనె యయాతి.

క. వారలలోపల నెంతయుఁ, బూరుఁడు సదసద్వివేకభూషణుఁ డరిసం
హారుఁడు హాటకభూధర, ధీరుఁడు నయమార్గవిజితధిషణుం డొప్పెన్. 43

సీ. జనకుండు వేఁడ యౌవనమొసఁగి తదనుమతిని రాజ్యాభిషిక్తి వహించి
సకలధాత్రీశ్వర మకుటాగ్రరత్నప్రరుగ్భాసిపాదసరోజుఁ డగుచుఁ
దనపెంపుఁబూర్వజు లొనరింప నలముచే నాలుగువేలఁగుఁ నేలనేలి
హరి మెచ్చ బహుదక్షిణాన్వితముగ శతక్రతువుల సురలకామెతలొనర్చి
తే. క్షితినిఁ గలిదోషమేమియుఁ జెందకుండ, నరసి రక్షించి ప్రజలకాహ్లాదమొసఁగి
పరమధర్మజ్ఞుఁడనుచు దిక్పాలసభల, గణనకెక్కుచుఁ బూరుభూకాంతుఁ డలరు.

క. ఆపూరునకును గౌసి, ల్యాసంకిజుఁడదనమదయు మయ్యెను గిరుణా
కూపారుఁడు జనమేజయు, భూపాలుఁడు రాజసాంకభూషణుఁ డగుచున్. 45

సీ. అదనుదప్పకయుండ నరసి నీరదములు నింపుసొంపుగను వర్షింపుచుండ
వేళ్లను గొలుచని వినుతి సేయఁగఁ దగి సకలసస్యములు దున్నకయె పండ
ముదముతో ధేనుసమూహములు స్వర్గిద్దులందను జేపి చన్నవిసి పిదుక
వ్యాకులత్వములేక ప్రాకటసంతోషకరితులై నూఱేండ్లు ప్రజలు మనఁగ
తే. నఖిలధర్మంబు లభ్యుదయాభివృద్ధిఁ, దనరఁగను జనమేజయమనుజభర్త
రాజ్యమేలుచుఁ బెక్కధ్వరంబు లొనరఁ, జేసి విప్రులనెల్ల దక్షిణలఁ దనిపె.

క. ఆజనమేజయనరపతి, రాజాన్వయనంతవలనఁ బ్రాగీశమహా
రాజేంద్రుఁ గాంతివైభవ, రాజేంద్రుంగనియె విబుధరాజి నుతింపన్. 47

సీ. చండవిక్రమమున సాధించి నిష్కంటకంబుగాఁ బూర్వదిగ్భాగ మెల్లఁ
బ్రాభవంబున నేలి ప్రాగీశనామంబుఁ దనకు నెంతయును సార్థముగఁ జేసి
మనుమార్గవర్తియై యనుదినంబును సర్వజనహితమ్మునుసన్నఁ బనులొనర్చ
భూరిదక్షిణలిచ్చి పురుషోత్తముని విమాకసంశునిఁ గూర్చి యాగములొనర్చ
తే. జారచోరులబాధలు మారిభయము, దొలఁగ ధనధాన్యసమృద్ధియుఁ గలిగి పుణ్య
ధర్మతత్పరవృత్తియుఁ దనరఁ బ్రజలు, వినుతిసేయంగఁ బ్రాచీశ విభుఁడు వెలఁగె.

క. ఆప్రాగీశాత్మజులకు, భూప్రముఖులయశోధనుండు సౌడమేను సంఖ్యా
తిప్రభుసుభుం డప్రతి, మప్రకటపరాక్రమసమగ్రమణియౌచునఁగన్. 49

శా. ఏలెన్ స్వర్గసరీతభూమిని యం జేకాంతపుత్రంబుగాఁ
బోలెన్ విద్విషులద్రిగహ్వరములం దుద్వృత్తిచే డాఁగఁగాఁ
జాలెన్ సంతతయాగకృత్యము నస్వప్నప్రభం బ్రోవఁగాఁ
బోలెంబూర్వనచంద్రకోటికినగాఁ బోవంగ సంఖ్యాతిగాన్. 50

క. సీతకరసంసిద్ధునుఁ, డాతనికిన్ స్వసుతుఁ డనఁదగునాసం
ఖ్యాతికి వరాంగికిని నహు, యాతిమహీపాలకాఖ్యాతిం డుదు ప్రభ్రుటన్. 51

సీ. అసదృశబాహుగర్వాతిరేకోన్నతి నంపనభూమునిఁ బగలనపంచి
హితమతితోఁ బ్రీతినెదుగ నెంచినన్నాతికులాధీశులంగృపను మనిచి
నిరుపమసయస్ఫూర్తి నిష్కంటకంబుగా ధరణీతలంబును స్థిరత నేలి
యరయిక గడుఁగల్గియనురక్తజనులను సంపన్నులైయుండ సంతరించి
తే. యశ్వమేధాదిమఖములనమరపతికిఁ, బ్రమద మొనరించి కాంచ భానుమతియందుఁ
బ్రీతివలుకొత్తఁగను నహుయాతిభూతలాధిపేంద్రుండు సార్వభౌమాఖ్యసుతుని.

ఉ. చండవిరోధివీరన్నపసంఘముఁ ద్రుంచి తదీయమత్తవే
దండతురంగరత్నధనధాన్యముఖాఖిలవస్తుసంతతుల్
మెండుగ సార్వభౌమన్నపమిత్రుఁడు గైకొని నిత్యవైభవా
ఖండలుఁడై ప్రజల్గడు సుఖస్థితినుండఁగ నేలె రాజ్యమున్. 53

మ. యమునాదేవధునీతటంబుల సరోజాక్షున్ హరింగూర్చి యా
గములున్ బ్రాలు సుదక్షిణాన్వితముగాఁ గావించి యాసార్వభౌ

మమహీశుండు సునంద నాఁగఁదగుభామారత్నమందుం బ్రమో
దము దళ్కొత్తఁగఁగాంచె దండితరిపూత్సాహున్ జయత్సేనునిన్. 54

శా. నానాభూపతులెల్ల నిష్కపటులై నానాఁటనుం బ్రేమపెం
పూనన్ వైరములేక కొల్వ రతిచేనొప్పారుచెంతే జనుల్
దానోత్సాహముచేఁ జెలంగ మిగులన్ ధర్మంబుతోడం జయ
త్సేనుండేలె ధరిత్రి యాగములచే జేజేలఁబోషింపుచున్. 55

తే. ఆజయత్సేనుఁడును విదర్భావనీత, లాధిపేంద్రుని ప్రియపుత్రియాసుభద్ర
యనుపయోరుహపత్త్రాయతాక్షినలనఁ, గనియెఁ బ్రీతి సురాచీనమనుజవిభుని. 56

ఉ. మానవనాథులెల్లనని మార్కొని యోడి సమస్తవస్తువు
ల్గానికలిచ్చి కొల్వ నవఖండవసుంధర నేలుచు న్నరా
చీనుఁడు భానుజాదివిజసింధుతటంబుల నూఱుయజ్ఞముల్
మానితనిష్ఠఁ జేసెఁ బలుమాఱు నిలింపులకింపుసొంపుగన్. 57

క. ఇననిభుఁడైనసురాచీ,నునకు విదేహక్షితిపతనూజారత్నం
బనఁదగుమర్యాదాబ్జన,యనకు మహాభౌమనరవరాగ్రణి పుట్టెన్. 58

మ. బలవద్వైరులఁ ద్రుంచి శత్రువనుశబ్దంబేమి లేకుండ దో
ర్బలగర్వోన్నతిచేనొనర్చుచు మహాభౌమావనీనాయకుం
డిలనేలెం బ్రజలెప్పుడున్సుఖముచేనెంతే మనంగీర్తి ది
క్కుల రాజిల్లఁగఁజేసె జన్నములు పెక్కుల్దేవతల్మెచ్చఁగన్. 59

తే. ఆమహాభౌమసర్వంసహాతలాధి, పాధ్యునకును బ్రసేనజయాసుపుష్ప
యనుసుధాకరబింబాస్యకనుజనించె, ఘనుఁడునయుతానియుతుఁడనుమనుజవిభుఁడు.

క. భయభక్తి నఖిలభూవర, చయమనిశముగొలువ రాజసంక్రందనుఁడై
నయమున ధరఁ బాలింపుచు, నయుతానియుతుండు చేసె నానాధ్వరముల్. 61

క. మానితచరితుండగునయు,తానియుతునకుఁ బృథువాసతనయామణియౌ
భానుమతికి నక్రోధన, భూనాథుండుదయమయ్యె బుధమతులెసఁగన్. 62

క. బంటుతనంబున నాము, క్కంటగునక్రోధనుండు కదనస్థలిలోఁ
గంటకులఁదునిమి ధర ని,ష్కంటకముగనేలి చేసెఁ గ్రతుశతమేలమిన్. 63

క. ధీనిధియక్రోధనభూ,జాని జగద్విదితపుణ్యచరితాకాళిం
గైవకరందవయందును, తానుగ దేవాపియనుకుమారునిఁగాంచెన్. 64

సీ. కడిమి దిగ్విజయంబుఁ గావించునో నిషధతురుష్కశకయుగంధరయవనులు
రథికతురంగవారణపదాతులతోడ నెదిరింపనందఱ మదములడఁచి
యెదురెందులేక తుహినమహీధ్రసేతుమధ్యోర్విఁ గలసర్వమనుజపతులు
నిటలతటాగ్రసంఘటితకరపుటులై చేరి నమస్కృతుల్సేయుచుండ

తే. రాజ్యమంతయుఁ దానేలి ప్రజల నీతి, మార్గమునఁ బ్రోచి దేవాపిమనుజవిభుఁడు
రాజసూయాశ్వమేధాధ్వరములొనర్చి, మణులుదక్షిణలుగ బ్రాహ్మణులకొసఁగె.

క. ఆదేవాపి విదేహ,క్ష్మాదయితునితనయయైనమర్యాదాశా
తోదరియందును గాంచెను, మోదంబున రుచికుఁడనెడుముద్దుకుమారున్. 66

క. రుచికమహానరవరహిమ, రుచి సాధువిరోధినరుల రూపడఁచి నయ
ప్రచురతను నిఖిలభూవర, నిచయము సేవింప ధారుణీతలమేలెన్. 67

క. నిజభుజదర్పముచే ది,గ్విజయార్జితమైనధనము విప్రులకిడి పం
కజనాభుఁ గూర్చి రుచికమ,నుజనాథుఁడు యాగములను నూఱునొనర్చెన్. 68

తే. ఆరుచికునకును వరాంగియైనదేవి, యనునధూటీమణికి ఋక్షుఁడనఁగఁ బరఁగు
నందనుఁడు పుట్టెనతఁ డెదురెందులేని, కడిమిపెంపున బుడమినొక్కరుఁడె యేలె.

చ. సరసిజగర్భమూర్తియనిశంబును శుద్ధశస్రుక్కుఁ దానజా
తరిపుఁడు నాఁ బ్రజన్గడుముదంబలరారఁగఁ బ్రోచి ధర్మత
త్పరతఁ జరించి యజ్ఞములఁ దామనసోదనుఁ గూర్చి చేసి భూ
సురులకొసంగె ఋక్షనృపసోముఁడు శుద్ధసువర్ణరాసులన్. 70

క. ఆఋక్షేశుఁడు తత్సుత, కూరిమిసుతయైనజ్వాలను గులపాలికగాఁ
గోరి వరియించి తద్రా, మావల్కంబందుఁ గాంచె మతివరనృపతిన్. 71

ఉ. మండితఘోరవీరరణమండలిఁ గిట్టి విపక్షధారుణీ
మండలనాథకోటిఁ బరిమార్చి పరాక్రమరేఖనెన్న రు
ద్రుండనఁ బోలు నామతివరుండిలనొక్కరుఁడేలి వైభవా
ఖండలుఁడై ప్రజన్మనిచె గౌరవమొప్ప దయార్ద్రబుద్ధితోన్. 72

క. మతివరుఁడు చేసెఁ గ్రతువుల, శతములనొకటొకటికొసఁగె జాంబూనదని
ర్మితరథకరిహయముల వి,ప్రతతికి దక్షిణలుగాఁగఁ బరమప్రీతిన్. 73

క. మతివరనృపతి జగద్వం,దిత సుచరితయౌసరస్వతీనదియందున్
హింతసుతిఁ గాంచెను ద్రసు భూ, పతినినతండేలె వసుధఁ బరహితములరన్. 74

చ. వినయముతో సమస్తఋషివిసరము నాశ్రితతంబు నేర్పుమైఁ
బనులొనరించు ధర్మపరిపాలనకాత్మజనుల్సలంగ స
జ్జనసుతుఁడై త్రసుండు సుసంఘములెల్లను పచ్చి వేడ్కతోఁ
గనుఁగొని సన్నుతింపఁగ మఖంబులు నూఱును జేసెఁ బల్మఱున్. 75

తే. ఆ త్రసుండును గాళిందియౌకసంద, యనఁగఁ బరఁగుమహేంద్రయానగాంచి
రథికసంతోషకరితాత్ములగుచు నిలుఁ, దనుకుమారు మహోదారు నఘువిదూరు. 76

మ. సకలక్షోణితలంబు నేకధనశిష్టంబుగా ధర్మముల్
బ్రకటంబౌచును న్యాయవాదమునకుం బాలించి వర్తింప రా
జనులోత్తంసులుగొల్వ నిల్చుఁడును రాజ్యంబేలె గీర్వాణయా
చకభూదేవుల యాగదక్షిణలచే సంతుష్టినొందింపుచున్. 77

క. కాంతాజనమణియైనన్, దంతీనను నిలభూతధాత్రీపతిక
త్యంతగుణాన్వితుఁడగునన్, దుష్యంతుఁడు జన్మించె సకలజనసన్నుతుఁడై. 78

క. ఆదుష్యంతుఁడు సకలము, సోదయితులుగొలువ రాజ్యమేలుచు నెంతే
మేదినికనురాగము సం, పాదించె సమస్తపరిపాలకుఁడై. 79

క. శరనిధిసంవీతవిశ్వం, భరయంతలి ప్రజలు హర్షభరితులగుచు మా
కరయఁదలిదండ్రి దుష్యం, తరసాజ్ఞల్లభుఁడే యనఁగ దయతోఁ బ్రోచెన్. 80

క. అగులంకారగొని తెచ్చిన, సిరుమ్నాభసుతనుఁ గోసఁగి చేసెను నానా
ధ్వరము దుష్యంతుఁడు నిర్జరనాయకు పాఠణమున సంతోషింపన్. 81

క. తేజోనిధి దుష్యంతో, ర్వీజాని శకుంతలను వరించి కనియెఁ ద
ద్రాజనిభాననను భరతున్, రాజన్యజేయమానచరిత్రున్ శుభున్. 82

సీ. శైశవంబందున సింహాదిసత్వసంఘములను దమియించి కణ్వమౌని
గనుఁగొని సర్వదమనుఁడవు గమ్మని పేరిడి ప్రేమచేఁబెనుపఁ బెరిగి
కడిమిచే శత్రులగర్వంబు వారించి సింహాసనస్థుఁడై చెలఁగి ప్రజలు
సంతతాభ్యుదయంబులెంతేనిఁ దనరఁబెన్నెలదాఁనొక్కరుఁడేలుచుండి

తే. త్రిస్మృకరజాసరస్వతీదేవతాల, గంగిణీతీరములననురక్తిఁబెక్కు
రాజసూయాశ్వమేధాధ్వరములఁజేసి, బ్రాహ్మణులదక్షిణలఁదన్పె భరతవిభుఁడు.

క. శ్రీ మించఁగ భరతమహా, భూమీశుఁడు కేకయేంద్రపుత్రి సునందా
భామను వరించె వారికి, భూమన్యుండుదితమయ్యె బుధజననుతుఁడై. 84

శా. కోపోద్రేకదయాభరంబున రిపుక్షోణీతలాధీశులన్
న పుల్లార్చుచు భూజనంబులకు నాయుర్భోగోన్నతిన్సమ్మదం
బాపాదింపుచుఁ గీర్తియే ధనముగా నార్జించి భూమన్యుధా
త్రీపాలుండిలయేలెఁ దాఁ దుహినభూభృత్సేతుపర్యంతమున్. 85

క. భూమన్యుఁడు దాశార్హా మ, హామనుజపతిసుత విజయయనుసతివలనన్
జైత్రుఁ గనియెఁ బూర్వాకరి, శ్రీసుందరనాథనిభచరిత్రు సుపుత్రున్. 86

సీ. చతురబ్ధివేష్టితక్ష్మాచక్ర మేలుచు సద్భక్తి విప్రపూజలు నొనర్చి
ప్రతిదినంబును జేయు వ్రతములు ముదితుఁడై పస్నమ్యఁ జేఁ జెటఁ బసిఁడిఁ గురియ
నయ్యర్థమునను శాలాదిసాధనములఁ గాంచనమయములుగాఁగఁ జేసి
ధాత్రీశ్వరోచితాధ్వరములనేకము గావించి సుజల వేశ్యలను దేల్చి
తే. క్రతువు క్రతువుకుఁ గనకంబు గాఁగఁ బోసి, భూరివస్త్రంబు గాఁగను భూసురులకు
సినట్టుగఁ గొనిపోవ నొప్పుఁ జెట్టి, వినుతికెక్కె సుపుత్రు పృథ్వీశ్వరుండు. 87

క. రాకేందుబింబముఖిని, త్వాపప్రియపుత్రియా సువర్ణను సతిఁగాఁ
జేకొని ప్రేమ సుపుత్రుం, డాకాలనిశాననఁ గాంచె హస్తినమాయన్. 88

సీ. తనసంతోషంబునకును దనకును వరరాజధానిగాఁ దనపేరఁ దనరఁ బురముఁ
గావించి నిష్కంటకంబుగ నుదయాస్తగిరులు మేరఁగలధరణి యుప్పా
రసరమునకుఁ జెల్లించఁ జేసి యేలుచు నయమార్గమున భూజనముఁ బ్రోచి
భాగీరథీతీరభాగంబునం దశ్వమేధాదియాగసమితి సుదక్షి
తే. ణాన్వితంబుగ నొనరించి యమితఖ్యాతిని, విప్రులను బ్రోచి హస్తిపృథ్వీశ్వరుండు
పూతచరిత త్రికర్తృపుత్రియాయ, నాదవలన నికుంభాఖ్యసుపుత్రుఁ గనియె. 89

ఉ. ఆలములోన శత్రుల నిజాసిపథంబున మిత్రసుత్రశం
దాలజవాశ్వవీరసుభటప్రకరంబులతోడఁ గాలుపె
న్వ్రేలికిఁ బంచి భూప్రజలఁ బ్రోచుచు నొప్పె నికుంభధారుణీ
పాలుఁ డశేషభూభరణభారవహోజ్జ్వలబాహుదండుఁడై. 90

ఉ. అచ్చుగ నానికుంభవసుధాధిపచంద్రముఁ డేలురాజ్యమం
దెచ్చటఁ జూచినం బరహితేచ్ఛయు నిర్మలపుణ్యవర్తనం
బొచ్చెమొకింతలేనిక గుణోజ్జ్వలభావములుల్లసిల్లఁగా
నిచ్చలు భూప్రజల్గనిరనింద్యశుభోచితవైభవంబులన్. 91

తే. జాహ్నవీతీరమునను నిష్ఠాగరిష్ఠ, చిత్తమున నికుంభుండు దక్షిణాసంగి

ధారుణీనాయకోచితాధ్వరములెల్ల, పరుసఁగావించి సురల భూసురులఁదనిపె. 92

క. జంభద్విట్ప్రభుఁడైనని, కుంభనృపాగ్రణికి సరసగుణఖని వసుదే
వాంభోజముఖికి శౌర్యవి, జృంభుఁ డజామీఢధారుణీశుఁడు పుట్టెన్. 93

మ. నతులై కాన్కలొసంగి సంతతము భూనాథోత్తముల్గొల్వఁగాఁ
జతురంభోధిపరీతభూమి నసదృక్చర్యుం డజామీఢుఁ డం
చితదోర్గర్వము పర్వ నేలెను బ్రజల్ చేజేయ నన్ధర్మమూ
ర్జితమై మిక్కిలి నాల్గుపాదములచేఁ జెన్నొంది వర్తింపఁగన్. 94

క. హెచ్చుగఁ దనకత్తిమొనన్, దెచ్చినసిరి వెచ్చపెట్టి దితిజారి మదిన్
మెచ్చ నజామీఢుండు వి, యచ్చరులనుదనిపె సత్కృతాధ్వరుఁడగుచున్. 95

తే. ఆయజామీఢమనుజనాయకునకుదయ, మైరి కౌసల్య శిక్ష వినాయుననుస
తులవలన నూటయిరువదినలువురు సుతు, లందు సంవరణుండు రాజయ్యె ధరను. 96

సీ. అనుగప్తులై సర్వమనుజేశ్వరులు గొల్వ ధరణి నేకాతపత్రముగ నేలి
దహనసమీరణాగ్రహాచారదోషసంభవము లాధయము లేపట్ల లేక
పరహితాచరణ భూసురసురారాధనఁ బరమధర్మజ్ఞతఁ బ్రజలు మనఁగ
నమరసరిత్తీరమందు వసిష్ఠుఁ డధ్వర్యుఁడుగాఁగ సంవరణుఁ డశ్వ

తే. మేధకంబు మఱియును మేదినీవ, గోచితాధ్వరములఁ జేసి ఖేచరులను
ధరణిసురులను బ్రోచి భాస్కరజయైన, తపతిని వరించి కురుధరాధిపునిఁ గనియె. 97

సీ. విద్విషుండను పేరు వినఁబడకుండ ధరాచక్రమేలుచుఁ బ్రజల ధర్మ
మార్గంబుచేఁ బ్రోచి మహనీయనిష్ఠ యజ్ఞాలగారంబు దానపని దున్న
చున్నచో సురలు ప్రసన్నులై పరమిత్తు మననిందు మృతిఁ బొందు ప్రాణికోటి
నాకనివాసంబునందు సుఖంబుండ వరమిండనిన నిచ్చ వారు నిలిచి

తే. తమహావిర్భాగములు సంతసమునఁ గొని భు, జింపఁగా శతమఖములఁ జేసి దక్షి
ణలుగ మణులిచ్చి సకలవిప్రులను దనిపి, విను మొకక్కనుగురుమహీవిభుఁడు మిగుల.

క. అనఘుఁడు కురుభూపతి మగ, ఘనదొరయసుత సుబలయనుతామరసనిభా
ననవలనఁ గనెఁ బరిక్షి, జ్జనపాలు మహాయశోవిశాలు దయాళున్. 99

మ. అనిశంబున్ సకలావనీశ్వరులు పాదాక్రాంతులై కొల్వ భూ
జనులత్యంతవిభూతిఁ జెన్నెసఁగ రాజ్యంబేలి సన్మార్గవ
ర్తన రాణించి పరిక్షితుం డెపుడు గీర్వాణద్విజవ్రాతమ
ర్త్యనురాగంబు దలిర్పఁ జేసె హయమేధాద్యనయజ్ఞావళిన్, 100

తే. ఆపరీక్షిన్మహానృపాలామృతాంశు, నకును బహుదానసుత సంయామకు జనించె
భీమసేనుండు ప్రాలేయధామవంశ, భూషణుఁడు బాంధవాశ్రితపోషణుండు. 101

చ. పరనృపతుల్భయాకులతఁబాఱ హిమాచలవింధ్యధారుణీ
ధరగుహలన్వసింపఁబ్రమదంబున భూప్రజలొప్ప నేలెను
ర్వరఁదగ భీమసేననృపవర్యుఁడు సంతతసర్వమానవే
శ్వరమకుటాగ్రరత్నరుచిజాలవిరాజితపాదపద్ముఁడై. 102

క. లోకేశు హరినిఁగూర్చి య, నేకక్రతువులనొనర్చి యెంతయుఁబుణ్య
శ్లోకుఁడగుభీమసేనధ, రాకాంతుఁడు జాహ్నవీతరంగిణిచెంతన్. 103

క. కువలయవనబాంధవవం, శవనధిశశి భీమసేనజనవరుఁడు సుభ
ద్రవలనఁగనియె సకలవిబు, ధవరసన్నుతయశఃప్రతాపుఁ బ్రదీపున్. 104

చ. హితమతితో సమస్తధరణీతలుఁగొల్వఁ బ్రదీపుఁ ధారుణీ
పతియెదురందులేనిపటుబాహుబలంబున నేలె రాజ్యమా
తతముగ ధర్మతత్పరతఁ దామరతంబరయై ప్రజల్మహో
న్నతి విలసిల్ల యజ్ఞముల నాకనివాసులఁ దుష్టిఁజేయుచున్. 105

తే. ఆప్రదీపుండు భీమరాజాత్మజను సు,నందను వరించి తత్సతియందు ధర్మ
పరుల దేవాపి శంతను బాహ్లికులను, వరతనూజులఁ గాంచెను వారిలోన. 106

క. శంతనుఁడు గర్వితారిక్ష్మా, కాంతుఁడు సింహాసనస్థుఁడై భూజనుల
త్యంతవిభూతినిఁ జెలఁగఁగ, నెంతయు నయవృత్తి నేలెనిల సకలంబున్. 107

క. సర్వేశుఁగూర్చి ధరఁగల, సర్వధనము ద్విజులకొసఁగి శంతనుఁడును దా
నుర్వీశోచితమఖముల, బర్వములొనరించెఁదగ సుపర్వులకెప్పుడున్. 108

సీ. జనకునాదేశంబుచందంబునను జహ్నుతనయను వరియించి త్రిపథగ
యందు భీష్ముండనునందనుఁగాంచెఁ బదంపడి కడుఁబ్రేమ దాశరాజ
వరతనూభవ సత్యవతినినుద్వాహమై కనియె నాయోజనగంధివలనఁ
దనయులఁ జిత్రాంగదవిచిత్రవీర్యులనిరువుర వారిలో నిద్ధచరితుఁ
తే. డావిచిత్రవీర్యుండు రాజయ్యె ధరకు, భీష్మననుమతి సకలపృథ్వీవరేంద్రు
లనిశమును గత్తువిన్యస్తహస్తులగుచు, గొలువఁ బ్రజలెల్ల సుఖములనలరుచుండ. 109

క. సరసిజదళనేత్రు రమా, వరుఁ గూర్చి విచిత్రవీర్యవసుధాధిపుఁడ
ధ్వరములు నూటయొనర్చెను, బరమోత్సవమొంది సురలు ప్రణుతులొనర్పన్. 110

ఆ. అనృపాలుభార్యలంబికాంబాలిక, లనలికచజలజనయనలు వ్యాసు ..

పరమువలనఁగనిరి వరుసను ధృతరాష్ట్రి, పాండురాజవరుల భవ్యయశులు. 111

క. వారియువురలోఁ బాండుఁడు, ధారమణుఁడొనర్చె భుజపరాక్రమరేఖన్
మీరి ధరఁగలుగు సకలము, హీరాజులనెల్లనన్న కరిగాపులుగాన్. 112

తే. దానజపహోమదేవసంతర్పణములు, మగఁటిమి నిసీతిబాధల మట్టుపెట్టి
పేదసాదల విన్నపం బాదరించి, ప్రజలఁ బాలించె నయమునఁ బాండునృపతి. 113

క. ఎక్కువ కడిమిని నాలుగు, దిక్కులఁగల నృపుల గెలిచి తెచ్చిన ధనమిం
పెక్కనమద సత్కీర్తుల, ముక్కనిడి చేసెఁ బాండుఁడశ్వరశతముల్. 114

తే. రాజకులవర్ధనుఁడు పాండురాజు కుంతి, యందు ధర్మజభీమార్జునులను మాద్రి
యందు నకులుండు సహదేవుఁడనఁగ నమర, వరుసవరమున సుతులేవురను గనిరి.

క. వారలలో నర్జునుఁడు ధ, ధారమణుల నెల్లఁ బటుపరాక్రమమునఁ దాఁ
బోరులను గెలిచి తద్ధన, సారు ధీగఁగొని ఘనంపుఁ యాఖ్య వహించెన్. 116

సీ. అనిమిషాధిపు గెల్చి హవ్యవాహనునకు ఖాండవం బాహుతిగాఁగ నొసఁగి
జగడంబు మరిఁ గోరి చనుదేరఁ బండితో పెనఁగి ముక్కంటికిఁ బ్రియ మొనర్చి
జంభారి ప్రార్థింపఁగని కాలకేయాదిగలిజులఁ దునిమి దేవతలఁ బ్రోచి
గోగ్రహంబున మరల్చి కుంభజ ప్రముఖులతలపాగలఁదునుక నుత్తరకునిచ్చి

తే. చండగాండీవనిర్ముక్త సాయకములఁ, గురుబలం బెల్లఁ బఱిమార్చి ధరకు రాజు
గా యుధిష్ఠిరుఁ జేసి వేడ్కలనుదేల, నర్జునుం డర్జునయశోధనార్జనుండు. 117

చ. సానతురంగరక్షణముఁ జాలి నసుంధరఁ జుట్టి వచ్చుచో
బవర మొనర్చి భూవరులఁ బల్వుర గెల్చి హయంబుఁ దెచ్చి పై
భవమునఁ దత్క్రతు ప్రయము పాండుసుతాగ్రజుఁ జేయఁ జేసి దా
నవరిపుతోడ ఫల్గునుఁడొనర్చె ననారతసఖ్యముద్దగన్. 118

క. ననధిగభీముఁడు పద్మన, వినుత పరతుఁ దమరనిభుఁడు విజయుఁడు మోదం
బునను సుభద్రనుఁ గాం, చెను నభిమన్యుని విభవవిజితశతమన్యున్. 119

క. ఆయభిమన్యుఁడు చాపా, ద్యాయుధవిద్యాప్రవీణుఁడప్రతిహతశౌ
ర్యోద్యతభుజుఁ డార్యజనవి, ధేయుఁడనుచు జనులు సన్నుతింపఁగఁ దనరెన్. 120

సీ. కృప గురు గురుసుత కృతవర్మ బాహ్లిక కర్ణ సౌబల శల్య కౌరవేంద్ర
భీష్మ ప్రభృతి యోధబృందంబుతోఁ బోరి వరచిత్రదృఢలాఘవములు మెఱయ
శరము ... పజ్జరి ... కాలఁగావించి రథతత్య కార్ముకముఖ ... ... ...
సాధనంబులఁ ద్రుంచి ... బృహద్బలుఁ డాదిగాఁగ రాజులనెబ్బనిచి

తే. ధర్మనందనుమదికి మోదంబు మిగుల, బ్రధనమొనరించి బాహుసంరంభమునను
వాసుదేవార్జునులకెనవచ్చుననుచు, సమరులెన్నంగనభిమన్యుఁడొప్పె మిగుల. 121

క. గురుతనయునిశరవేదన, హరికరుణనుదొలఁగనుదయమయ్యెఁ బరిక్షి
ద్వరుఁడభిమన్యువునకును, త్తరకును సద్బుధజనప్రతతినుతులెసఁగన్. 122

తే. చక్రధరభక్తిఁ బ్రహ్లాదుసాటియనఁగఁ, దగుపరిక్షిన్నృపాలుఁడు ధరణి నేలెఁ
జతురుదధివేష్టితావనిచక్రమందుఁ, గలుగునృపులెల్లఁ దనకరదాతలుగను. 123

సీ. విక్రమంబునను దిగ్విజయంబుఁ జేయుచో నుర్వియు ధర్మంబునొక్కరీతిను
గోవృషాకృతులఁగైకొనియున్న రాజన్యమాత్రవేషంబుఁగలి బహిరించి
ఐచ్చి వానిసదన్నఁ బ్రచ్ఛన్నుఁగని సోత్రియుఁబూనిన వాఁడు పట్టుపడ మ్రొక్కి
శరణన్నఁ బ్రోచి రసాధర్మదేవతలను మన్ననతోఁ దృప్తులనునయించి

*తే. ప్రీతిధర్మదేవునకుఁ బరిక్షితుండు, తనకిఁ దనంబులైనట్టి విమలశౌచ
ఘనదయామానతపములన నెడుమూఁడు, పాదములనిచ్చి నాలుగుపాదము ను
నడపఁగాఁజేసి వేడుకఁ బుడమి కొసఁగె. 124

సీ. అమరసరిత్తీరమందుఁ గృపాచార్యు నాచార్యుఁగాఁగొని హరినిఁగూర్చి
నముచిసూదనుఁడాదినాకసంవాసులు ముదముతో వచ్చి కన్పట్టఁగట నిలిచి
తమతమయజ్ఞభాగములందుకొనుచుండ భూరిదక్షిణలచే భూసురులను
దనుపుచు నశ్వమేధత్రయంబొనరించి మఱియు రాజోచితమఖములెల్ల

తే. జేసి కడుఁబ్రేమ నా పరిక్షితుఁడు నుత్త, రుని తనూభవ యగు మాద్రియను వధూటి
యందుఁ గాంచెను జనమేజయశ్రుతసేన, భీమసేనోగ్రసేనుల బిరుదములుగల. 125

క. ఆజనపాలురలో జన, మేజయుఁ డా రాజేంద్రుఁ డపుడు మేదినికెల్లన్
రాజై యొనర్చె జనకుని, యోగ్యస్థానమునఁ దా ధర్మమున్నతిఁ జెందన్. 126

సీ. తక్షకుపయినల్గి చతుశ్శ్రీహోద్ధ్వరమును జేయనెంచి మునిఁగని యాతఁడందు
శరణుఁజొచ్చుట విని జంభారి నెడఁబాపి తక్షకుఁ గూడ వేల్వ నాక్షణమున
నంబరవీధిని నాయహిరాజు నిల్పి యాస్తీకుఁడరుదెంచి స్వస్తిపూర్వ
కంబుగా దీవించి క్రతువు మాన్పను మాని హరిఁగూర్చి జనమేజయావనీశుఁ

తే. డనిమిషవ్రాతమరుదెంచి యధ్వరోత్స, వంబునన్నాళ్లు నిలిచి నైయ్యంబుతోన
తమహవిర్భాగములఁగొనవమరలటిని, చెంత మూఁడశ్వమేధముల్ చేసి వేడ్కన్. 127

---

* ఇది పంచపాదితేటగీతి.

క. దినదినమును వైశంపా, యనుచే వ్యాసప్రణీతమహాభారతమున్
వనజోదరశివచర్యలు, జనమేజయుఁ డాలకించి సర్వముఁ దెలియన్. 128

క. వనజాహితకులమణియగు, జనమేజయమనుజవరవృషభుఁడు వపుష్టం
దును శంఖశతానీకుల, ననఘులనిరువురనుగనియె నతిమోదమునన్. 129

తే. ఆకుమారులలో శతానీకనృపతి, యాజ్ఞవల్క్యునిశిష్యుఁడై యతఁడు సెప్ప
సాంగములుగాఁగ వేదము ల్చదివి కృపుని, వలన దివ్యాస్త్రశస్త్రలాభంబుఁబడసె.

ఉ. శోక పెనంగుశాత్రవులశోఁడిమియెల్లనడంచి యాశతా
నీకుఁడు బాహుశక్తి ధరణీభర మెల్ల వహించి సజ్జనా
నీకముఁ బ్రోచి దుష్టజననిగ్రహమున్దగఁజేసి యజ్ఞముల్
ప్రాకటలీలఁ జేయుచు సుపర్వులకా మెఁతఁ జేయు నెప్పుడున్. 131

క. ప్రాకటయశుఁడైనశతా, నీకునకు విదేహధారుణీధవసుతకున్
శ్రీకరమూర్తి సహస్రా, నీకుఁడు జన్మించె విబుధనికరము వొగడన్. 132

శా. శ్రీనారాయణభక్తుఁడున్నతజయశ్రీమంతుఁడౌ నాసహ
స్రానీకుండొకరుండ యేలెను మహాసర్వంసహాచక్రమున్
భూనాథోత్తములెల్లఁ గొల్వఁ బ్రజలున్ భూత్యాయురారోగ్యస
ద్దానోత్సాహులునై సుఖింప మిగులన్ ధర్మంబు వర్ధిల్లఁగన్. 133

క. శ్రీకాంతుఁగూర్చి మఖముల, నేకంబులు సేసె విప్రులెల్లఁ దనియ న
స్తోకధనమిడి సహస్రా, నీకనృపతి సురతరంగిణీప్రాంతమునన్. 134

సీ. ఆసహస్రానీకుఁ డశ్వమేధజుఁ గనె నతఁ డుర్విఁ బాలించె హితుఁడె కాని
యహితుఁడౌ భూపతినరసిన లేకుండె లేమి భూజనులందు లేమిఁ జెంద
ద్రవ్యసంపన్నత ధనదుతో నెనయయి పరమేశభక్తితత్పరతఁ జెలఁగి
క్రతువులఁ జేసి దేవతలతృప్తియొనర్చి వరకీర్తి దిక్కులం బరఁగఁ జేసి
తే. యానృపచర్య వర్తించి యార్యవినుతు, పొగడ నధిసీమకృష్ణాఖ్యపుత్త్రుఁ గాంచె
నాతఁ డెదురంగు లేనిసాహసముకడిమిఁ, బుడమి నేలెను ధర్మవిస్ఫురణ మెఱసి. 135

క. అధిసీమకృష్ణధరిత్రీ, ధవుఁ డచ్యుతుఁ గూర్చి యాగతతులొనరించెన్
దివిజులు పూర్వనృపాలుర, సవనంబులకనయటంచు సన్నుతిసేయన్. 136

క. ఆయధిసీమకృష్ణున్, నాయకునకుఁ జక్రుఁడనెడినరపతిగలిగెన్
ధీయుతుఁ డతఁ డిల యేలెను, న్యాయంబునఁ బ్రజలఁ బ్రోచి యహితులనడఁచెన్.

క. ఆచక్రనృపతి రండవ, యాచక్రధరుండు సద్గుణావళినిపటం

చాచక్రవాళపరిష్కృత, భూచక్రజనములచేతఁ బొగడంబడియెన్. 138

క. ఫణితల్పుఁగూర్చి నిర్మల, మణులంబుజగర్భవంశమణులకుఁగడు ద
క్షిణలొసఁగుచుఁ జక్రనృపా, గ్రణి చేసె మఖంబులొప్పఁగనియుత్స్వేద్యన్.

క. ఆవసుధేశబిడౌజుఁడు, భూవలయం బాదిరాజపుంగవచరితం
బై వెలయ నేలె ధర్మ, ప్రావీణ్యము మెఱసి బాహుబలగర్వమునన్. 140

ఉ. అండజరాజతల్ప నలినాక్షు రమావరుఁగూర్చి యాగముల్
చండవిరోధిరాజమదసామజయూథమృగేంద్రమూర్తి స
త్త్వుండొనరించె దక్షిణల భూసురకోటులకుం దన్పి వేడ్కనా
ఖండలముఖ్యనిర్జరనికాయమువొంగ మహావిభూతితోన్. 141

క. వానికిఁ జిత్రరథుండను, భూనాథుండుద్భవించె భూమి నెలమున్
దానాకరుఁడేలె ధర్మము, నూనముగా జనులకెల్ల నుత్సవమొదవన్. 142

సీ. ఆచిత్రరథనరనాథతనూజుండు బహురథుఁడనుతనూభవుఁగాంచె నానృపాల
కావతంసము సంతతాధ్వరర్యై మహాసుకృతియై పాల్చి వసుమతి దనర
రాజ్యమేలుచు నిందిరాపతిప్రీతిగాఁ గ్రతువులొనర్చుచు వితతకీర్తి
దిక్కులఁబరఁగించి దేవేంద్రసన్నిభుఁడైయొప్పె సృష్టిమదాఖ్యుండు

తే. నైన ప్రియనందనునిఁ గాంచె నాతఁడుర్వి, పాలనముఁజేసె ధర్మతత్పరత మెఱసి
బాహుబలగర్వమున రిపువ్రాతమానమడఁచి, చేసెఁ గ్రతువులు పెక్కు దక్షిణలొసంగి.

ఉ. నూనుగ సృష్టిమత్క్షితిశుఁడాంచెనుఁ బొంగ నా నిర్జితద్విష
త్సేనుని సత్యసంధుని సుషేణునినాతఁడజాతశత్రుఁడై
దానపరుగ్గ్రతౌఘ్వయులుదారులనై జనులెల్లనిల్లనం
భోనిధివేష్టితంబయినభూతలమేలియొనర్చె జన్నముల్. 144

తే. ఆసుషేణుఁడు సునిశ్చగరాధకేంద్రుఁ, గాంచెనతఁడుర్వి గలికలికల్మషంబు
గాఁగఁబాలించి రిపులను గర్వమడఁచి, మురహరునిఁగూర్చి చేసె నధ్వరశతంబు.

క. ఆసునిభునకు నృచక్షుఁడు, వాసవనిభమూర్తిగలిగి వనధర్మగుణో
ద్భాసితుఁడయి బాహుబలమునఁ, దా సర్వధరిత్రి నేలె దళితాహితుఁడై. 146

తే. ఆనృచక్షునృపాలకుఁ డాగమోక్త, దక్షిణలొసంగి రాజోచితంబులైన
యాగములఁజేసె హరిఁగూర్చి యవ్విశాల, తేజకుఁడును గాంచె రిపుదవానలుని నలుని.

మ. అహీత్రవ్రాతము పోరుబన్నొంగి భృత్యామాత్యపుత్రాంగనా
సహితంబై చని వింధ్యగహ్వరములన్ సహ్యాచలాగ్రంబులన్

మహీకాహార్యమునందు డాఁగి ప్రజకల్మిన్నెల్ల ధర్మంబునన్
మహిఁ బాలించె నలుండు రెండవనలక్ష్మానాయకుండో యనన్. 148

మ. పరమాత్ముండగు చక్రిఁ గూర్చి నలభూపాలుండు చేసె న్నయా
తిరఘూత్తంసులమాడ్కిఁ బెక్కుమఖముల్దివ్యప్రసంతిస్థలిం
జిరపుణ్యుండు పరిప్లవుండు జనియించెం దన్మహాజానికిన్
ధరణీచక్రము నాపరిప్లవనృపాగ్ర్యాత్ముండు దానేలుచున్. 149

ఉ. సర్వతవైరివీరనృపఖండనుఁడై వరకీర్తి దిక్కులన్
బర్వఁగ వర్ణధర్మపరిపాలనగల్గి కృతాధ్వరంబులన్
సర్వనిలింపకోటులకు సంతతమున్ప్రియమందఁ జొనర్చుచుం
బూర్వనరేంద్రచర్యకెనఁ బోలుచునొప్పెఁ బరిప్లవుండిలన్. 150

తే. ఆపరిప్లవనరనాయకాధిపునకుఁ, గలిగె మేధావియనుమహీకాంతుఁడతఁడు
కడిమిపెంపున నిష్కంటకముగ వసుధ, ధర్మమున నేలి క్రతువులఁ దనిపె సురల.

క. ఆమేధావికి సునయ, క్ష్మామండలపతి జనించె శౌర్యస్ఫురణన్
దా మహినేలెను శ్రీరఘు, రాముని చందమునఁ బ్రజలు ప్రణుతులొనర్పన్. 152

క. అతనికి నృపంజయుండను, సుతుఁడుగలిగె నాఘనుండు క్షోణీతలమం
చితధర్మస్థితి నేలుచుఁ, గ్రతువులొనరించె దూర్వుఁ గనియెం బ్రీతిన్. 153

సీ. ఆదూర్వుఁడుర్వి నేకాతపత్రంబుగ ధర్మంబుతో నేలె దానవాంత
కునిఁ గూర్చి జన్నంబులొనరించె నప్పుణ్యవ్రతమునకు జన్మించె నిమినృపాలుఁ
డతఁడు భూమీశులనాహవంబున గెల్చి వారలు భయభక్తిఁ జేరి కొలువ
వసుధఁ బాలింపుచు నసదృశవైభవంబులఁ ననశ్వరముల ననిమిషులను

తే. దనివినొందించెఁ గనె బృహద్రథునతండు, ధరణికధిపతియై ప్రజనరయికలను
నరసి రక్షించి చేసెను హరినిఁ గూర్చి, యాగశతమునుగనె సుదాసాఖ్యసుతుని.

సీ. ఆసుదాసనరనాథాగ్రణి ముదమునఁ గనియె శతానీకమనుజవిభుని
నతఁడు దుర్దమనధరాధీశుఁ గాంచె నమ్మానవేశునకు విహీనకరుఁడు
పుట్టెను దద్రాజపుంగవునకు దండపాణిగల్గెను దండపాణికుదయ
మయ్యెను నిమి యమ్మహారాజునకు క్షేముఁ డాక్షేమనృపతికి వసుమూర్తి

తే. యాబృహత్క్షత్రుఁ డాతనియనుఁగుఁదమ్ముఁ
డగుబృహద్రథుఁ డాభూతలాధిపునకుఁ
బొడమెను పురంజయుండనుభూవరుండు
వానికుదయించె శిశునాగసద్ధనుండు. 155

తే. వానికినిబుట్టె శృంగుఁడానసుమతీశు, పేర శృంగాఖ్యకులముర్విఁ జెంపుఁ గనియెఁ
గనియెనారాజచంద్రుండు కాకవర్ణు, నతఁడు గాంచెను క్షేమవర్మ నెడిసుతుని. 156

సీ. ఆక్షేమవర్మకు సుక్షేత్రుఁ డుదయించె నతనికి విధిసారుఁ డనెడుసుతుఁడు
జనియించె నావిధిసారునకును బర్బుకుఁడు పుట్టె మఱి బర్బుకునకు వాజ
నేయుఁ డాధారుణీనేతకు నందివర్ధనుఁ బట్టినందివర్ధనుఁడు గాంచెఁ
బ్రీతి మహానందినాతండు గనె శిశునాగపార్థివుని నానరవరునకుఁ

తే. గలిగె సుజ్యేష్ఠుఁడు సుజ్యభూకాంతునకును, వసుమ వసునకు భద్రకనసుమతీశుఁ
బద్మహస్తునకును బుళిందాభిధానుఁ, డామహారాజునకు ఘోషుఁ డనఁగ సుతుఁడు.

వ. కలిగెనాఘోషునకు ద్విపిమిత్రుండు, ఆరాజచంద్రునకు భగవంతుండు, ఆమహీపాలాగ్రణికి దేవభూమి, ఆభూస్వామికి భూమిమిత్రుండు, ఆన్నపకంఠీరవునకు నారాయణుండు, ఆసతతదానోత్సవునకు సుశర్మకృష్ణులు, ఆయశోధనులందుఁ గృష్ణునకు శ్రీశాంతతనుండు, ఆయంగపురందరునకుఁ బౌర్ణమాసుండు, ఆమహావీరునకు లంబోదరుండు, ఆప్రతాపమార్తాండునకు బలిగుండు, ఆవైరిసంహారునకు మేఘుండు, ఆభోగదేవేంద్రునకు స్వాతి, ఆసుగుణాభిరామునకు వంశమానుండు, ఆచండవిక్రమునకు నరిష్టకర్ముండు, ఆపుణ్యమూర్తికి హాలేయుండు, ఆసూరాగ్రణికిఁ దిలకుండు, ఆశ్రితజనావనునకుఁ బుష్పతోయుండు, ఆప్రశస్తునకు సునందుండు, ఆసుమతికి స్వసుండు, ఆనీతినిపుణునకుఁ బటుండు, ఆసౌఖ్యంపలక్ష్మీప్రసన్నునకు వికసాతి, ఆసతతకృతాగ్నిహోత్రవరోహునకు నరిదమనుండు, ఆమేరుధీరునకు గోమతి, ఆహరిహరభక్తునకుఁ బురిమంతుండు, ఆకలుషవిదారునికి శ్వేతుండు, ఆయవనఘునికి వేశాసితుండు, ఆయతిరథశ్రేష్ఠునకు స్కందుండు, ఆమహోరస్కునకు యజ్ఞశాంతుండు, ఆభూభుజునకు విజయుండు, ఆపయోధిగంభీరునకుఁ జంద్రబీజుండు, ఆచంద్రవత్ప్రియదర్శనునకు మనువు, ఆమనుమార్గచరితునకు నందుండు, ఆనందనందన పదారవిందసేవాసక్తునకు భూతనంది, ఆచిత్రజసమానాకారునకు నంది, ఆరాజపరమేశ్వరునకు శిశునంది యశోనంది యనునిరువురు జనియించిరి. ఆసింహపరాక్రము లిరువురకుఁ బదునలుగురు సుతులుదయించి వారలు బాహ్లీకదేశాధీశులైన, వారితోఁ బుత్రమిత్రుండు దుర్మిత్రుండు ననురాజు లిరువు నేకస్థులై కయ్యంబునం బొదివిన నాపదునలుగురోపినంత పెనంగి యొక్కకాలంబునం బాహ్లీకదేశంబు విడిచి యేడ్గురు కోసలదేశాధిపతులైరి. మఱియు నేడ్గురు నాంధ్రదేశాధీశ్వరులైరి. అందు నందక్ష్మాపాలవర్యుండు దనపేర నందపురంబనుపురంబుఁ గావించి యదిదనకు రాజధానిగా నసదృశపరాక్రమంబున సేతుగోదావరీపర్యంతమహీమం

డలంబునకంటకంబుఁగావించి యదిదనకునేలుబడిగాఁ బ్రతిదినవిరచితషోడశమహా
దానపరతంత్రుండై ప్రతాపనిర్జితాశేషభూపాలుండై ప్రవర్ధమానయశగకర్పూర
పూరితాజాండకరండుండై సకలవిద్యావిశారదుండై పరఁగుచుండి. 158

తే. ఆహారహము యోగపాదుకామహిమచేసు,రాపగను స్నానమొనరించియరుగుదెంచు
చున్నచో వేఁడుకొని సతియొక్కనాఁడు, వెంటనంటిన నందభూవిభుఁడుసనియె.

క. సతితోనిటులనె నంద, క్షితిపాలుఁడుగాశికేగి చేసెను స్నానం
బతివ రజస్వలయైనను, గతి మునుపటివలెనుబాదుకల లేకున్నన్. 160

క. చింతించి నందుఁడటఁదన, చెంతనుగలపంచశతము క్షితిసురులకునే
కాంతమునఁ దెలిపెఁ దనస్వ,త్వాంతము వారందు కాత్మనలరుచుఁబతితోన్. 161

క. మంచిదిగాకనసీశ్వర, పంచాస్యా భూమిసురులప్రార్థన వృథగా
వించునె నీవేలెడుపుర, మంచితగతి మాకొసంగుమననిత్తుననెన్. 162

క. వారంగఁకునొడఁబడియా, భూరమణుని నారితోన పురిఁదొంటిగతిన్
జేరఁదపమహిమఁజేసిరి, యారాజీవోద్భవాన్వయానళియంతిన్. 163

క. చనుదెంచి నందమహిపతి, తనపురమాద్విజులకొసఁగి తానొండు పురం
బున నిలిచియేల ధారుణి, జనసన్నుతులెసఁగ సకలసౌఖ్యోన్నతుఁడై. 164

వ. ఆనందమహీమండలేశ్వరునకుఁ దొమ్మిదవవాఁడై చళుక్యభూపాలుం డుదయించె నతండు సహస్రబాహువలె విదళితాహితచతురంగబలాలంకృతరణరంగవిజయర మాకరగ్రహణోత్సాహుండును, సహస్రఫణాధరుబలె సర్వసర్వంసహాభారభరణుం డును, సహస్రకిరణుబలె నిఖిలదిక్ప్రకాశితతేజుండును, సహస్రలోచనుబలె భువ నస్తుత్యాంశాలోకనతత్పరుండును నై, శరణాగతరక్షణమొనర్చుచు సతతంబును మఖంబులఁజేయించుచు ధర్మమార్గంబున ధరణిఁబాలించె. 165

తే. ఆచళుక్యవంశజులయినట్టినృపతు, లనిఁబెక్కండ్రు పాలించిరంతవాఁకు
లాంబునిధిశశియాబిజ్జళాఖ్యనృపతి, పుట్టి ధరనేలె వైరుల మట్టుఁబెట్టి. 166

సీ. క్ష్మాభరణంబగుకల్యాణపుర మేలి కల్యాణబిజ్జళాఖ్యను వహించి
దుష్టనిగ్రహమును శిష్టరక్షణమును బూనికావించుచు భూజనముల
నయమార్గమునఁ బ్రోచి నాల్గుపాదముల ధర్మము పరిక్షితురీతి మహిని మెలఁగఁ
జేసి దీనార్థుల శ్రీదులఁగావించి ఘనమగుకీర్తి నల్గడ నించి
తే. యసదృశపరాక్రమక్రీడనతిశయిల్లి, భరతకురునృగనలధరాపతులఁబోలి
వితరణాదిగుణాళిచే వినుతికెక్కి, వెలసెఁగల్యాణబిజ్జళవిభుఁడు మిగుల. 167

## బి రు ద గ ద్య ము.

జయజయ, స్వస్తి, సమదగజ పంచమహాశబ్ద, మహామండలేశ్వర, కల్యాణపుర వరాధీశ్వర, ఆత్రేయసగోత్ర, క్షత్రియాచారకులపవిత్ర, చాళుక్యనారాయణ, చాళుక్యచక్రవర్తి, మండలీకరధరణీవరాహ, వెంగత్రిభువనిమల్ల, పాయకాభుణు పయిలేజొజ్జారుబొల్లితే జొల్లియాన్, సాములామణివిలె మణివియాన్, సాములా జక్కిడివరాజాయతెక్కిడీలు మన్నియాన్, సాములాతాకు ఉత్సాయి బాహు అల వితోమన్నియాన్, సాములాజాళు కాళుపడుకాయితే మన్నియాన్, సాములాయ బాలుతలెసలితె మన్నియాన్, సాములాబయిత్సాసైత్సాతవిసాపాణవితే మన్ని యాన్, సాములాకాలేభిడిపాడ్రిపాతుకాయితు మన్నియాన్, సాములాభర్త రూదిగుడాకుంజకాశాఘోరాసాశాబాహుత్తునర్న మన్నియాన్, సాములాసామోరు దావతే సప్పసాళు తేభాగియాతే ముత్తిశియోసరితే మన్నియాన్, సాములాపోడు ఉరగలాశి ఉపరిదేఖతేమన్నియాన్, సాధర్తారు, శ్రీరాజ, రాజపరమేశ్వర, శ్రీ రాజరాజేశ్వరదివ్యశ్రీపాదపద్మారాధకాది మహాబిరుదావదానోజ్జ్వల, కల్యాణబిజ్జ లేశ్వర, విజయీభవ, దిగ్విజయీభవ. 168

తే. అని పొగడ్తకు నెక్కెఁ గల్యాణబిజ్జ, లక్షితీశుఁ డారాజులలామ మనసు
మనుమఁడై నట్టి వీరహొమ్మాళిరాయఁ, డవనిఁ బాలించె సకలజనాళి మెచ్చ. 169

క. కలనైన నలజడనిరోడి, పలుకాభూవరుఁడు జనులు పలుకకయుండన్
విలుకోఁపునఁ గావించెను, బలశౌర్యములఖిలనృపులు ప్రణుతిరొనర్పన్. 170

వ. ఆవీరహొమ్మాళిరాయమహీపాలుం డొక్కనాఁడు నూఱు వేలరథంబులు లక్షయేనుం గులన్ని గుఱ్ఱంబులు శతసహస్రాయుతపదాతివర్గంబును గొలిచిరా, జయదుందుభిస్వన ప్రకుపితాచలకందరకంఠీరవుండై, సర్వాలంకృతాభిరాముండై సకలసంపదలకునిక పట్టై పరమభాగవతజనాకీర్ణంబై పరాశ్చర్యంబై వీరనారాయణదేవనివాసంబై యొ ప్పుగంగాపురాఖ్యకుఁ బ్రతినామంబగు మాయాపురంబునకరుగుదెంచి, పౌరులెదు రుకొన రాజగృహంబుం బ్రవేశించియుచితకరణీయంబులొనరించియారాత్రిసుఖ నిద్రఁ జెంది, మఱునాఁడరుణోదయంబున స్నానసంధ్యాద్యనుష్ఠానంబులొనర్చి, మున్ను తనచేఁ బ్రతిష్ఠచేయఁబడిన చెన్నకేశవస్వామి దేవాలయంబునకరిగి యద్దేవునకు సద్భక్తినురంబున నున్న పదకమఱులు చ్యుతిగాఁ గరయుగంబునఁ గర్ణయుగళంబు మూసికొని ప్రవరాన్వితసగోత్రనామసహితసాష్టాంగనమస్కారంబులాచరించి, తత్ప్రసాదంబు మాళినిడి యాహర్తుఖాదారభ్య సాయంసమయావధి దేవాలయంబు

ప్రదక్షిణంబుఁ గావింతునని విద్వజ్జనసమక్షంబున సంకల్పంబుఁ గావించి, చెన్న కేశవస్వామిదివ్యశ్రీపాదపద్మంబులు నిండుడెందంబను నరవిందమధ్యంబునం బొందు పఱిచి, మందమందగమనమున శ్రీహరిసహస్రనామంబులు చర్చించుచుఁ బెద్దలగు బ్రాహ్మణులు వెంట రాఁ దన్మార్గంబునఁ దనుక్లేశంబు సకోర్చి ప్రదక్షిణంబొనరించు నెడఁ బ్రదక్షిణప్రదక్షిణంబునకు గరుడస్తంభోపకంఠభూమి నుదురంట సాష్టాంగదండప్రణామంబొనర్చుచుఁ దక్షిణంబుడుగక ప్రదక్షిణనమస్కారంబు సేయుచు, సాయంకాలసమయంబునం బ్రదక్షిణం బొనర్చి గరుడస్తంభంబు చెంత నిలిచి బ్రాహ్మణజనంబు లిరుగెలంకలఁ దొలంగ సాష్టాంగదండనమస్కారం బొనర్చుచు నచ్చో శంఖచక్రముద్రితస్థాపితోపసంఘర్షణోపలక్షితశంఖచక్రలాంఛిత భుజయుగళుండైన నిరీక్షించి విద్వజ్జనంబులు పౌరులు బంధువులు మంత్రిసామంతపరివారనికరంబును విస్మయంబంది యితనిచరితంబు దివ్యంబని పలుదెఱంగులం గొనియాడిరంత నాపిన్నహోబళిరాయమహామండలాఖండలుండు నిజపురంబునకరుగుదెంచి వీరనారాయణదేవచరణాంభోరుహారాధనానుసంప్రాపిత సకలసామ్రాజ్య విశేషభోగంబులుం బరమభాగవతజనసఖిత్వంబునుం గల్గి పెద్దకాలంబు ధాత్రిఁ బాలించుచుండె. 171

తే. ఆమహారాజునకు సుతుఁడైన తాత, పిన్నమమహేశ్వరేశుఁడు పృథివి నేలె
రంతిహైహయనసగరనృగపురూరు, భరతశశిబిందుముఖమహీవరులఁ బోలి. 172

క. ఆతాతపిన్ననృపవరుఁ, డాంతితభుజవిక్రమమున నహితోర్వీశ
వ్రాతముల గెలిచి ధర వి, ఖ్యాతిగఁ దద్ధనమొసంగి క్రతువులఁ జేసెన్. 173

బిరుదగద్యము.

స్వస్తి, సమస్తసద్గుణాభిరామ, చంద్రవంశాన్వయాబ్ధిసోమ, నిస్తులౌదార్యనిరాకృతసూర్యనందన, వైరిభూపాలాభినందన, సమస్తసురాచార్యవెలుకురాచనాయకరాజసప్తాంగహరణ, నానాదిగంతరాగతసామంతనికరమకుటమణిఘృణివిరాజితచరణ, శరణాగతరక్షణ, మన్నెమన్నీబిరుద, మహామండలాధిపతిమస్తకశాసన, వైరిపాకశాసన, వీరహోబళిరాయతనూజ, తాతపిన్నరాజ, జయ, విజయీభవ. 174

వ. అనియారాజేంద్రుండు వందిజనవందితుండగు. 175

ఆ. తాతపిన్ననృపసుధాధామనరకీర్తి, చంద్రికాభిరామసరణియమరఁ
గాశిసేతుమధ్యకటకవనీమిక, జనచకోరములకు సమ్మదముగ. 116

ఆ. తాతపిన్నరాట్ప్రతాపంబు మిక్కిలి నిండి పర్వఁగమలజాండములర

విజయజలజనయన వేడ్కచేఁగైకొన్న, కుంకుమంపుబరణికొమరునమరి. 177

చ. అతనికి సోమదేవవసుధాధిపుఁడుద్భవమంది నిర్జితా
హితుఁడయి తాల్చె భూభరమహీనపరాక్రమరేఖ నెన్నఁగా
క్షితిధరజామనోహరునికిం బ్రతియౌచును నీతిచే బృహ
స్పతిసరిఁబోలి ధర్మమునఁ బాండుసుతాగ్రజుఁడై కొనౌ దైమె. 178

క. సకలజనంబులు సిరులం, దొకటనునచ్చిక ములేకనుండఁ బెనుచుచుం
బ్రకటముగ ధనము విప్రత,తికినిడి సవనములు సోమదేవుఁడొనర్చెన్. 179

సీ. బలవంతుఁడగునడబాలనాయకునిని పారుఁడౌ గుజ్జుపీరి నేని
కాద్రపసోన్నిద్రు రుద్రపాధిపు మహాశౌర్య గారాగడ్డి సాహసాంకు
గంగినాయకుని సంగ్రామరంగంబున సింగంబు మత్తమతంగజముఁ
బట్టుకైవడిఁబట్టి చట్టలెత్తించి కిన్కనునసహాయుండునై గంగినేని
తే కొండవ్రాగ్ద్వారసీమనుద్దండవృత్తిఁ, గంబములఁబాఁతి తోరణాగారఁగట్టి
వినుతికెక్కెను సకలభూజనులచేత, సోమదేవన్నపాలసుత్రాముఁ డెలమి. 180

సీ. కదనరంగంబునఁ గరితురంగమవీరవితతితోఁబలుమారు విఱుగిఁదోలి
యమితోగ్రశౌర్య మహమ్మనుఁబట్టి నీ కేరుఁజుట్టదనుగుమారునకిది
గాక ఘనత్వాదకమౌట నుదురంట దండంబుఁ బెట్టెదఁదన్నుఁ గాచి
విడువుమన్ననుగాచి విడిచియద్భుతుకును మిక్కిలితంబునశ్వములవాని
తే. చేతనిప్పించి కరుణన్నఁబ్రీతిఁగాచు, బిరుదు తగునీతనికెయని ధరణిపతులు
సన్నుతింపఁగనాదిరాజన్యచర్యఁ, దేజరిలె సోమదేవధాత్రీవరుండు. 181

సీ. దండెత్తి చని మహోద్దండవృత్తిని గంగినేనికొండవవీటిగానుగట్టి
కందనవోలునుగండికోలునుగోటరాచూరు నెట్టనంటిరాజ్యకైన
సాధింపరానిమొసలిమడుగు మఱియాతగిరినగిరిము సాతానికోట
వరుసతో సాధించి పరమహర్షంబునఁదత్వమహజనతతులఁబ్రోచి
తే. ధరకుఁబోడవని వినుతింపఁదగినయట్టి, యారవీటిపురాధ్యక్షుఁడగుచుఁదాను
పిన్నన్నపసోమదేవుండయిన్నదగియె, నఖిలసత్కవిసురభూజమనుచునెప్పుడు 182

## బిరుదగద్యము.

జయజయ, నిఖిలమహాభాగనలమముఖ్యవిఖ్యాతకీర్తి, ఏకదివసఘటికైకధాటీహృతా
హృతకోటరాచూరు సాతానికోట కందనవోలు యాతగిరి కలువకొల్లు మొసలి
మడుగు గంగినేనికొండాభిధానవస్తదుర్గప్రవర్తి స్థలదుర్గ జలదుర్గ గిరిదుర్గ వనదుర్గ

శారాశిదుర్గ ఖిఘాళ, సముద్ఘుష్యమాణబిరుదాపదాన హాళహాళికాకర్ణనపులకితక పోల, నాకులపాటిముదుగంట్యానెగొందికుంతిసరవిజయలక్ష్మీసమక్షీకరణలక్షిత, నాకులపాటివీరక్షేత్రభారతీమల్ల ముదుగంటివీరక్షేత్రభారతీమల్ల ఆనెగొందివీర క్షేత్రభారతీమల్ల కుంతివీరక్షేత్రభారతీమల్ల వీరక్షేత్రభారతీమల్ల బిరుదభరితానుభావ, స్వభావగంభీరాంభోనిధి, సత్వగుణవాసుదేవ, సకలనరదేవచూడామణి, అసిభరణపటిమసహదేవ, ఆదిదేవ, సుపర్వరమణీమణిస్తుత, వరద, భయద, హోసబిరుదరగండ, వీరప్రతాపబిరుద, బిరుదుమన్నెరగండ, పరగోలసురత్రాణ, శరణాగతత్రాణబిరుద, రాయరాయరంగభీభత్స, రాయరాహుత్తరగండ, మైవరగండ, గండరగండ, తాతపిన్నమరాజతనూజ, సోమదేవరాజ, విజయీాభవ, దిగ్విజయీాభవ. 183

వ. అని బిరుదులఁబొగడ మహీతలంబుఁబాలించె. 184

మ. హరిశౌర్యుండగుసోమదేవవసుధాధ్యక్షుసత్కీర్తి భా
సురతన్మన్దెసలెల్లనిండి తగఁబొల్చున్ భూజనస్తుత్యమై
హారమందారపటీరహీరకలశాంభోజాహిరాట్పారదా
శరదభ్రాంబుజగర్భసూనుసురవల్లీసూక్తివారింపుచున్. 185

ఉ. ఇమ్మహి సోమదేవమనుజేంద్రుప్రతాపము నిండి దిక్కులన్
బమ్మినఁజాతపాతనవపల్లవబింబఫలారుణాంబుజా
తమ్ములటంచుఁగోకిలకదంబము కీరచయంబు వంచనన్
కమ్ములుగ్రమ్ముచుండునొడికంబుగ భ్రాంతివహించి పల్మరున్. 186

తే. సోమకులదీపకుండగుసోమదేవ, రాజవరునకునుదయించి రాఘవేంద్రుఁ
డఖిలనృపతులు ముకుళితహస్తులగుచుఁ, గొలువ ధరయేలెనతఁడు దోర్బలము మెఱసి.

సీ. ఎదిరించువైరులమదమడంపను శరణనినను రక్షింపనతఁడె నేర్చు
భావింప జనులకు భయముఁబుట్టింపనాహ్లాదమునొనరింపనతఁడె నేర్చుఁ
బరమధర్మమ్ముదప్పక నడపను జనతతిచేత నడపింపనతఁడె నేర్చుఁ
గమనీయనీతిమార్గముదెలివిగఁదెలియను దాను దెల్పనునతఁడె నేర్చు

తే. నార్యజనులనుబోషింపనతఁడె నేర్చుఁ, గానియొరులంమనీ నేర్పు గానుపింప
దనుచు సకలజనంబులు వినుతిసేయ, వెలసెనెంతయు రాఘవోర్వీభుజుండు. 188

## బిరుదగద్యము.

జయజయ, స్వస్తి, నిస్తులప్రతాపతపనోదయనిరస్తపరిపంధిసామంతాధికారాంధకార, వసుంధరాభారభరణధురంధర, సీమంతినీజనమందహాస చంద్రికా

గ్రంథాలయము
వరుస సంఖ్య



వికాస, అనన్యసామాన్యసకలగుణనివాస, యవనబలమర్దనోత్సాహ, తుళువబలసం
హారవిహార, శబరకులబలనిహననవినోద, వాసుదేవచరణకమలసేవాసక్తచిత్త, శర
ణాగతవజ్రపంజర, వీరవ్రతశీల, కవికులసరసకవితాకర్ణనకర్ణాభరణ, మహాదానకంక
ణమణికంకణ, ఉత్సాహసహాయ, శౌర్యసామ్రాజ్య, సోమదేవరాజతనూజ, రాఘ
వరాజ, విజయరాఘవ, దిగ్విజయరాఘవ. 189

వ. అని కవిభటానీకంబులు పొగడ, రాఘవమహీపాలుండు ధర్మంబున రాజ్యంబేలె.

సీ. జహ్నుతనూభవ జడగతినడుగక కడునడిఁబఱచి సాగరముఁజేరఁ
కల్పద్రుమములైదు కంపించి శాఖోపశాఖల మిగులనాశలకుఁబాఱ
భుజగేశుఁడెంతేని బుసచేత ముకలుమలకలుగా రసాతలముఁదూఱ
సురధేనువొకపడిఁబఱుపున వనిఁజేరి పూరినిఁగరిచెను సారెసారె

తే. నారవీరారిగర్వవిదారియైన, సోమదేవునిరాఘవక్షోణిపాలు
దశదిశాత్యంతపరిపూర్ణధవళకీర్తి, లలితనిర్మలరుచిహాశాహాళికి బెదరి. 191

మ. అరయన్ రాఘవుపావకాంబకము మున్నావాహినీనాథునొ
క్కరునిన్ స్రుక్కఁగఁజేసె రాఘవమహీకాన్తామనోహారిబం
ధురతేజంబనుపావకామ్బకము శత్రుక్షోణిభృద్వాహినీ
శ్వరులన్ బెక్కురనుక్కడంచుననుచున్ వర్ణింతురుర్వీజనుల్. 192

చ. పరబలభేది రాఘవనృపాలుఁడు పంకజనాభుఁగూర్చి యా
గ్వరములనగ్రహారములుదాత్తమతిన్ దగఁజేసి ధారుణీ
సురులకొసంగెఁబర్వముల శుద్ధసువర్ణగవాదిదానముల్
గరిమనుబిన్నశౌరిని జగద్వినుతున్ ఘనుఁగాంచె వేడుకన్. 193

క. ఆపిన్నశౌరి శాత్రవ, భూపాలుర నెల్లఁగెలనఁబోరిగొని బాహా
టోపమున నేలె ధర సుఖ, మాపాదించుచును జనులకలజడి మాన్పన్. 194

చ. కుపితవిరోధిరాజమదకుంజరసింహము పిన్నశౌరియే
లుపుడమియందు నెందుఁగలలోపల నైనను గేలినైనన్
గృపణవిధంబు లోభమును గిల్బిషవర్తనబొంకునోటమిన్
గపటమనూయగోపమును గర్వముఁబుట్టదు లేశమాత్రమున్. 195

చ. అనఘుఁడు పిన్నశౌరి సుజనావనదక్షత రూపరేఖలన్
వినుతపరాక్రమంబునను విశ్రుతదానగుణంబు పెంపునన్
వనజదళాక్షుఁడ త్తనయు వానివిరోధిని వానిమిత్రుఁదా
నెనయగు దీటువచ్చు మతియొంతయు సాటగుఁజూడఁజూడఁగన్, 196

తే. చిన్నశౌరియశము వెన్నకేళాకూళి, విన్నవాఁకఁబలుకువెలఁదిఁబుడుకు
దాడుకు రిక్కచేని నాడలిచూపాడయాని, మేటితేజిఁబోలు దీటు లేమి. 197

ఆ. వైరిధారుణీశవంశపారావార,ముల దహించు మిగులఁ జెలఁగి జనులు
సన్నుతింపఁజిన్నశౌరిప్రతాపంబు, బాడబానలంబుపగిదిఁదనరి. 193

క. ఆరాజేంద్రుఁడు బుక్కధ,రారమణునిఁగాంచెనతఁడు రాజకులసుధా
పారావారనిశాకరుఁ,డై రాజిలె సరససత్కళారూఢిమెయిన్. 199

చ. అతివిభవంబునన్దితిసుతాహితరాజు మహాపరాక్రమో
న్నతి మృగరాజు సోయగమునన్మరురాజు సమస్తస
ద్ధృతిని సుధర్మరాజు పటుధైర్యమునన్గిరిరాజు వాక్ప్రశ
స్తత ఫణిరాజు నిర్జితశాత్రవరాజగు బుక్కరాజిలన్. 200

శా. చక్షుశ్శ్రోత్రవరాహకూర్మగిరిరాట్సాంగత్యమున్మాని సం
రక్షాపేక్ష మనంబునన్దలఁచి గోత్రాదేవియొప్పుఁదా
నక్షీణాశ్రయగామియై మహాసుకృతిగామియై యాశాపతంబొప్ప స
ర్వక్షేమంకరుఁడైనబుక్కవిభుశౌర్యస్ఫారదోఃకీలిపైన్. 201

సీ. అడుగనిచ్చితినిప్పుడంతియు లేదనుమాటదాఁబుట్టదేనాఁటనైన
గెలిచి నచ్చితిఁ గాని కలననోటమియనుమాటదాఁబుట్టదేనాఁటనైన
మనసెంతచెప్పిన విని పరాముగఁజేయుమాటదాఁబుట్టదేనాఁటనైన
మొదటన చనవిచ్చి తుదనది వేఱగుమాటదాఁబుట్టదేనాఁటనైన
తే. ననుచు జనులెల్లఁబొగడఁగ నాఁటినుండి, ఘనము నేలుచుఁదనకులమునుదదాఖ్య
నలర వెలసెను సతతకృతాధ్వరుండు, రాజపరమేశ్వరుఁడు బుక్కరాజవిభుఁడు.

## బి రు ద గ ద్య ము.

జయజయ, స్వస్తి, శ్రీసంతత వేంకటాచలపతిచరణారవిందసేవాకందళిత సామ్రాజ్యసుఖోపభోగ, సాళువనరసింహరాయరాజ్యప్రతిష్ఠాపనాచార్య, శౌర్యగరిష్ఠ, సకలకళావిశారద, దైనందినవితరణ నానాదిగంతరాగతవనీపకజాలపరిపాలనగుణవిశేష, అసహాయశౌర్య, సుమేరుధైర్య, అష్టాదశవిద్యాప్రజ్ఞాప్రవీణ, రాజకులాభరణ, రాజరాజేశ్వర, చిన్నశౌరిరాజతనూజ, బుక్కరాజ, విజయీభవ, దిగ్విజయీభవ. 203

క. అని సకలరాజసభలను, వినుతింపఁగ బుక్కరాజవిభుఁడొప్పెను స
జ్జనులనుగాచుచు దుష్టులఁ, దునుముచు ధరనేలె మిగుల దోర్బలశక్తిన్. 204

క. సోమాన్వయాబ్ధిరాకా, సోముండగు బుక్కరాజ సుత్రాముయశ
శ్రీమించెఁ దగడె గెలిచెను, గానుదుఘక్ గామపాలుఁ గామవిదారిన్. 205

మ. పురముల్మూటిని నొక్కపెట్టుగను రూపున్మాపు ఫాలాక్షునెం
పరయంజాలిన బుక్కరాజమణియత్యుగ్రప్రతాపంబు మే
దురమై దిక్కులనిండఁ బర్వుచుఁ గవిస్తోత్రక్రియాపాత్రమై
సారిదిక్ శాత్రవకాననంబుల దహించున్దావవహ్నిక్రియన్. 206

సీ. ఆబుక్కరాజేంద్రుఁ డబ్బళీదేవి యల్లాదేవి యనుసతులను వరించి
యబ్బళీదేవియందాత్మజులను సింగవిభుఁడాదిగాఁగను వేడ్కఁగాంచి
నం దెలయొసఁగ నానందనులాపురిఁ దమునును నిజరాజధానిగాఁగ
నేలుచుఁగులము నందేపేరి గిరిత్రిదనరఁగఁ బ్రశాత్రఘిన్నపక్షి
తే. నతిశయిల్లిరి మఱియును నానృపాలుఁ, డనఘమతియుఁడు యల్లాదేవియందు రామ
భద్రపదలబ్ధజనితునక్షుద్రశౌర్య, భానునిభతేజు రామభూపాలుఁ గనియె. 207

సీ. మదకరికొకటికిర్వది గుఱ్ఱములు గుఱ్ఱమునకును విలుకాండ్రు ముగురు విచ్చు
కత్తులవారికై కాంప్రట్లన ర్లనిట్టియేనుఁగుబలములు మూఁడు
వేలయేనూఱునుద్వృత్తితో నహనంగఁ గంచనోల్యాధిపుఁ గాఁదఱుంచి
మొనఁ ద్రుంచి గట్టిగా ముట్టడిడిగిన నాబిబ్బిని మిక్కిలియుబ్బుఁ బెంచి
తే. ప్రకటసప్తాంగములఁ గొని రామవిభుఁడు, కంచనోల్లాజధానిఁ జుఁగాఁగ నసుమ
తియును నేలి మహాహవదీక్షఁ బూనె, బలిమికలిమి నాశాతనిశ్చయుఁ డెనయఁ. 208

చ. మగఁటిమికోర్వలేక దయమాలుదు ఝాళిపాయుక్షుబ్ధచే
సగరతఁ గన్నతీర్థమిడఁ జాలకనయ్యకుఁ దున్నఁ జూచి శ్రీ
నగధర నీవె దిక్కని జనంబులు నగ్గొనవంతఁ గ్రోలియా
సగరునిఁ బోలి రామన్నపచంద్రుఁడు చెందఁడు తత్వకాగముక్. 209

## బి రు ద గ ద్య ము.

జయజయ, స్వస్తి సమస్తసమాసమాయ బలాబ్జోన్మీలితసప్తసాగర ఘుంఘు మితకల్లోలజాల, శరణాగతపాల, హల్లిసుసేనోల్లాసిత సప్తశతసైంహస గ్రహణ పరాక్రమధుర్య, రత్నసానుధైర్య, దుర్వారతరసర్వాయిసైనికహరణ, సవాబిబ్బి రాజసప్తాంగహరణమార్గచరణ, రిపునృపయానకజయాన కాననముఖరీకృతకుంభగిరిదరీ నికర, పోషితావనిసురప్రకర, నిరవాపాదపదుర్గనివాసికాసపుడయు దుర్మదఖల నిర్మథన, కర్మఘౌరేయ, దానరాధేయ, వీరరమాసమారోహణారంభసోపానదో

స్తమ్భ, వాక్కుంభీనసనార్వభౌమారంభ, పరిపంథినృపపుండరీకాధిపరాజమండల
కబళనవ్యగ్రమోదగ్రమండలాగ్రసింహికాతనూజ, రామరాజ, విజయాభవ, దిగ్వి
జయీభవ. 210

క. అని బిరుదు పొగడఁగా బుక్కనృపాలునిరామభూమికాంతుండలరున్
వననిధిపరీతధాత్రీ, జనములనయస్ఫూర్తిఁ బ్రోచి సన్నుతిఁగనుచున్. 211

సీ. పరమధర్మంబున నరవిభవంబున సరి ధర్మతనయుండు హరిహయుండు
సత్కాంతిసొంపున సంపదపెంపునఁ బ్రతి యామినీరాజు రాజరాజు
కమనీయగుణమున ఘనవితరణమున నెన దశరథరాముఁడినసుతుండు
విక్రమప్రౌఢి సద్విమలతేజోరూఢి సాటి నరుండు వైశ్వానరుండు

తే. గానియితరులనెటు దీటుగా నుతింప, వచ్చు సతతనతసకలనసుమతీశ
మకుటమణిఘృణిసువిరాజమానచరణ, జలరుహుండగురామరాజప్రభునకు. 212

సీ. జగడాలు పచరించుజవదారిఁజౌదంతిఁదలవాకిటనెప్పుడు మెలఁగుపొలఁతి
నల్లవలువదాల్పుఁజెల్లనిబలుఁడీవిఁ గన్నులుచెవులుగాఁగలుగుఁ దేని
వెన్నునియన్నన్న వేల్పులదొరవాలునఱకుడిమోములనలరుసామిఁ
జొట్టుకైదువజోడు గట్టులరేకిసూనిఁ బుడుకుఁదొడుకుమఱిపుడుకుఁజెట్టు

తే. బొబ్బమెకమును సిరింకుమబ్బునబ్బు, గొబ్బ సంతతవిజయజేగీయమాన
మగుచుఁజాళుక్యనారాయణాంకుఁ డైన, బుక్కరాజేంద్రురామభూభుజునియశము.

మ. ఒకకందర్పునిఁగూల్చె శంకరునికోపోద్రేకఫాలాక్షిపా
వకుఁడేహెచ్చది రామభూవిభునిదుర్వారప్రతాపాగ్ని వా
రక విద్వేషిమనోజగర్వములసంగ్రామక్షమామండలిన్
వికలత్వంబు వహింపఁజేసె సకలోర్వీనాయకుల్మెచ్చఁగన్. 214

చ. సరసిజసద్మతో మిగుల సాటగు సత్గుణలక్షితాంగియై
పరఁగినలక్కమాంబను వివాహము బుక్కనృపాలురామభూ
వరుఁడయి యాపులోమజను వాసవుఁబోలి మహోనురక్తి సు
స్థిరతరభోగభాగ్యములఁ జెప్పలఁ జేసెను లక్కమాంబతోన్. 215

క. ఆరామనృపతికి మహో, దారుండగుతిమ్మరాజు ధన్యుఁడు కొండ
మ్మారమణుఁడు బుధనుతిపస, చ్చారిత్రుఁడు రంగవిభుఁడు జనియించిరిగన్. 216

క. అతతభుజబలమున రిపు, భూతలనాయకులఁగలనఁ బొరిగొని కీర్తి
శ్రీతరుణిఁగాంచె విద్వ, ద్వ్రాతములకుఁ దిమ్మనృపతి ధనమిడి వేడ్కన్. 217

క. ఆతిమ్మనృపతి భూకాం, తాతిలకంబై నయవృత్తుఁడై నేలుచు వి
ఖ్యాతిగ నప్పురి పేరన్, బ్రీతిని దనకులము వెలయఁ బెంపొందె మహిన్. 218

క. ఖండనభూమిని సాక్షా, ద్గాండీవిదలంపఁ గొండధాత్రీనాథా
ఖండలుఁ డగునని రిపుభూ, మండలపతులిత్తురరి నమస్కృతితోడన్. 219

క. దీనావనుఁడౌ కొండమ, హీనాథుం డాదవేని నేలుచుఁ బిదపన్
దానును సుతులును దల్పం, దానం బాయాదవేని ధామము పేరన్. 220

క. ఆరాజన్యులతమ్ముఁడు, శ్రీరంగాధీశ్వరుండు శ్రితసంరక్షా
ధౌరంధర్యముచే నా, శ్రీరంగాధీశుఁ డనఁగ క్షితి నుతిఁ గాంచెన్. 221

సీ. అంతఃకరణశుద్ధి నైన నవ్వులకైన నాడినమాటఁ సత్యంబు తేట
యనురక్తితో నైన నలుకలనైన నింపొదవెడు చూపు సంపదలచూపు
కృతమతి నైన సత్క్రియానుగతి నైన నలరెడు శీవి పుణ్యములు తావి
మమతతో నైన నేమఱియైనఁ దోడిపోఁడ్రగా పెంపుమిగులు ధర్మంబు సొంపు
తే. గాఁగ నసదృశబాహువిక్రమనిరూఢిఁ, దనరెఁ గర్ణాటరాజ్యపదస్థుఁ డగుచు
దుర్జయాహితరాజవిధుంతుదుండు, రామరాజేంద్రు శ్రీరంగరాజవిభుఁడు. 222

శా. రామాధీశ సిరంగరాజవిభుఁ డౌరా రాముతో సాటి సు
త్రామపౌత్రోద్భవునుద్దియౌచు శరవిద్యాప్రౌఢిచే మించియు
ద్దామామిత్రమహీశులం గెలిచి యుత్సాహంబుఁ బుట్టించి సం
గ్రామోర్విన్ జయలక్ష్మి కిన్వ్యయమనారాచాతి సేలాగతిన్. : 23

చ. అసదృశబాహుశౌర్యమున నారయ నెంగునజాతశత్రుఁడై
వసుధ సిరంగరాజజనవల్లభుఁడేలెడి యాదినంబులన్
బిసరుహమిత్రమండలము భేద్యత నొంది చెలంగె రంభతో
నొసపరి బాగులం గదిసియుండఁగ గల్గెఁగు బేరసూతికిన్. 224

చ. అనయ సిరంగరాజమనుజాధిపునిర్మలకీర్తి కాంతితో
సరిమెలఁగంగ నోడి కద చాలనడంగి మడింగి భీతిచే
నురుపడిఁ బాటి కాలెచటనూనుటలేక మొగంబు వాంచి యా
యురగకులాధిభర్త మహి నోరయి పోవుట పుట్టలెక్కుటల్. 225

మ. ఇల శ్రీరంగనృపప్రతాపము గడున్ హేరాళమై పర్వఁగా
వలఁ గాంతాయుతులై చరించు రిపుభూనాథుల్ భయభ్రాంతిచేఁ
బ్రళయార్కాగ్నులు రెండు నొక్కటయి భూభాగంబునం గప్పి రా
పలయుం జూడుఁడటంచు నొండొరులతో వాక్రుత్తు రల్లప్పుడున్. 226

తే. ప్రకటసాత్త్వికుఁడైనశ్రీరంగరాజు, లక్ష్మికెనయైనలక్షణాలక్షితాంగి
యైనతిమ్మాంబనుద్వాహమై చెలంగె, నధికతరభోగభాగ్యంబులతిశయిల్ల. 227

చ. అతనికిఁదిమ్మమాంబకు గుణాఢ్యుఁడు కోనఘనుండు సత్కృపాం
చితమతి తిమ్మరాజు నృపసింహుఁడు రామవిభుండు నార్యస
న్నుతుఁడగుతిమ్మలేంద్రుఁడు మనోజనిభాకృతియైన వేంకట
క్షితిపతి పుట్టిరంతయును శిష్టుల దుష్టులఁ బెంపనొంపఁగన్. 228

ఉ. వారలలోన నగ్రజుఁడు వారిసముద్భవవైరివంశవి
స్తారుఁడు కోనభూపతి బుధప్రకరంబుల నైజదానదీ
క్షారతిఁ జండబాహుబలశాత్రవనిగ్రహము నైజదానదీ
క్షారతి దివ్యభోగములఁ గల్గఁగఁ జేయు దయాతిసారతన్. 229

క. హితమతియగుకోనమహీ, పతికి త్రికినుద్దిగాఁగఁ బఱతెంచి తదం
చితగరిమకోడి భయమున, క్షితిధరజాధవుఁడు మూలశిఖరి వసించెన్. 230

ఆ. అతనియనుఁగుఁదమ్ముఁడగుతిమ్మభూపాలు, నర్యుఁడెలరుఁగీర్తిధుర్యుఁడచల
ధైర్యుఁడార్యవినుతచర్యుఁడంభోధిగాం, భీర్యుఁడసదృశోరుశౌర్యుఁడనఁగ. 231

సీ. జేజేలరాయనిఁ జెనకి కైకొనియెనో యర్జితంబైనట్టి సౌఖ్యంబుఁ
దలిరువిల్తునినోడఁదరిమి కైకొనియెనో సొగసైనయట్టువంటి సోయగంబుఁ
బుడమిదాల్పునకనఁగోలి కైకొనియెనో యంచితంబైనవాక్ప్రపంచయంబు
నళికలోచనునంటగెలిచి కైకొనియెనో రహినిఁగుబ్బడునిబ్బరంపుఁగలిమి

తే ననఁగఁదగ్గ ఘనఖ్యాతి నతిశయిల్లి, సర్వసర్వంసహాజనసన్నుతప్ర
తాపనిర్జితపరిపంథిభూమిపాలు, తేజుఁడైనట్టియార్వీటితిమ్మనృపతి. 232

తే. తత్క్రమంబునఁ బ్రాలేయధామవంశ, మతిక్రతార్థత్వము సహింప హారదలంచి
రామరాజనుదయించె నామహీశు, ననుజుఁదిరుమలరాయనినలరఁ బొగడ. 233

సీ. పిశితభుక్కులకుభృద్భుజాశనియైనపంకజాక్షుండు నీపాటివాఁడు
ధన్యసత్కమలసంభరణుఁడై రంజిల్లుకైరవాప్తుండు నీదారివాఁడు
కలితనేత్రలేఖాగర్వాపహారియౌనగధరశరాసనుఁడు నీకరణివాఁడు
ప్రస్ఫుటకమలజబాంధవుండైనట్టిజగదంబకుండు నీసాటివాఁడు

తే. అతికృపానూనకాంతిమహావిభూతి, తేజములఁగాక యితరులు దీటెయనుచుఁ
గవిజనానీకవర్ణనఁగాంచు జగతి, రహి వహించెనుదిరుమలరాయమౌళి. 234

సీ. ఏఘనుసౌందర్యమిందిరానందనుసంద మై సతులకానంద మొసఁగు
నెవ్వనివితరణమిందీవరాప్తునిరీతినర్థులకతిప్రియ మొనర్చు
నేరాజుభేరీభాంకారంబు రిపురాజతరుణులగర్భభేదనముఁ జేయు
నేనృపాలునిసేవ యొదిరించుటట్టడిరాకుమారులనుజీకాకుపఱచు
తే. నతఁడు నృపమాత్రుఁడే యరయను సపాద, కుతపశాహినిజామాదికుతలపతులఁ
జెండెదోర్గర్వఖర్వితాఖండలుండు, రణజయవిహారి తిరుమలరాయశౌరి. 235

చ. సరసిజపత్రనేత్రుఁడగు శౌరి పయోనిధికన్యకన్వియ
చ్చరులు నుతింపఁ జేకొనినచందమునన్గుణాభిరాముఁ డా
తిరుమలరాయశేఖరుఁడు ధీనుతులొప్పఁగ వెంగళాంబనుం
బరిణయమయ్యె వేడుకనపారమహావిభవంబులొప్పఁగన్. 236

క. పతిభక్తిచేనరుంధతి, స్తుతి సంపదచే సరోజభవనసరిగ స
న్నుతిఁగన్న వెంగళాంబకు, నితరవధూజనము సరిగ నెటులెన్నఁదగున్. 237

శా. ఆరామామణియందఁ దిర్మలనృపాగ్ర్యత్నుండు ప్రేమన్గనెన్
నీరేజాప్తసమానులన్సుతుల నిర్జిద్రప్రతాపారిసం
హారోగ్రప్రతిమానశౌర్య రఘునాథాఖ్యక్షమాభర్తనున్
శ్రీరంగాధిపు రామరాజవిభునిన్ శ్రీవేంకటాధీశ్వరున్. 238

క. ఆతిరుమలరాయతనూ, జాతచతుష్కమునగ్రజనితుండును వి
ఖ్యాతయశుఁడు రఘునాథను, హేతులనాశేశుఁడలరునినసన్నిభుఁడై. 239

మ. సమరోర్వి న్రఘునాథరాజవరుఁడాశ్వంబుద్ధతిన్ద్రోలి శౌ
ర్యమ్ము గంద్రుండనవొప్ప స్త్రుంగెనుడుగుపాధీశులన్నేత్రుఁబు
ల్లము గుల్మంబును నాలుగంటయయి ద్రొల్లన్వ్రేటువేటట్లుగా
నమరుల్లన్గొని మేల్మెబాసు ధరయానౌనంచు సన్నంపఁగన్. 240

సీ. నీరూపురేఖతో నేసరియంచుఁ బెనంగి మీనాంకుఁడనంగుఁడయ్యె
నీవాక్స్ఫురణకెన నేనిల్తునని యోడి చిలువరాయఁడు రసాతలముఁ దూరె
నీకీర్తికిని జత నేననియటుగాక యబ్జారి చిన్నెగా హరిణమునిచె
నీప్రతాపముజోడు నేనని నిలువకి ఖరకరుండుడువీథిఁ బఱవఁజొచ్చె
తే. నౌర నీసాటియితరులెట్లనఁగ వెలసె, నష్టదిగ్రాజహృదయాభయదవరాహ
బిరుదకేతనుఁ డరిగిరిభిదురపాణి, యైనరఘునాథమేదినీజానియలరు. 241

క. ఆరఘునాథమహాధా, త్రీరమణునియనుజుఁడైన శ్రీరంగవిభుం

డారాముమాడ్కి నసుమతి, నారూఢిగ నేలె నిర్జితాహితుఁడగుచుఁ. 242

సీ. తొలిపల్కు గుత్తాలఁదోలెడు నెఱజాణకూర్మ్ముమ్మనుమని కొడుకుకొడుకు
జాలుఁదొయ్యలి నేలుజాణయెన్నెడువాని కొమ్మనై దొడులోఁగొన్నయతఁడు
చిలువలఁదినుచుండుపులుఁగుఁద త్తడినెక్కు నట్టివేలుపు గేస్తురాలికొడుకు
చిలుకపైఁజనువానిచెలికానిచేసున పొఁగగూరనుండెడిదొరసుతుండు

తే దానగాంభీర్యసౌందర్యధర్మ్ములను, సాటిపత్తురుగాకొరుల్నా లెతలఁప
నారవీటిపురాధ్యక్షుఁడాతిరుమల, రాయదేవేంద్రు శ్రీరంగరాయమణికి. 243

సీ గడివిజాపురనరకామినీగర్భముల్ ఛేదించునెవ్వని భేరిరవము
దామిడిబోయునిగామువట్టములు ధూళిగాఁజేయునే దొరబలంబు
గోలకొండనజీర్ల కోటలకాయముల్ చించునే రాజేంద్రుచేతికత్తి
సకలభూపాలకాస్థానసన్నుతిఁగాంచి వెలయునే పూరునివిజయలక్ష్మి

తే. యతఁడు కపలన్నపతియే యఘువిదూర, చర్యుఁడాశ్రితరక్షావిచక్షణుండు
జీర్ణకర్ణాటభూపునర్జీవనుండు, రమ్యగుణశాలి శ్రీరంగరాయమౌళి. 244

తే రాజగుణహారి శ్రీరంగరాయశౌరి, ప్రీతితోఁదిమ్మమాంబను బెండ్లియయ్యె
నావధూవరులఖిలసౌఖ్యము మిగుల, మెలసిరవని ధరాత్మజేశులనుబోలి. 245

క. ఆవిభుతమ్ముఁడు రామన, రావిల్లఘుఁడాఱు నాదిరాజుల చర్యల్
ధీవరనుతరాకేందుయ, శోవిస్తారతనునధికశూరత్వమునన్. 246

మ. ఘననిర్ఘోషము శైలరాజతనయాకాంతో రుఘక్కాపటు
స్వనమున్గెల్చిన రామరాజవరునిస్వాణంపునాదంబులే
విని భూరేతరులై తురుష్కయవనోర్వీనాయకుల్గామినీ
జనయుక్తంబుగ డాగియుండురు మహాశైలంబులన్గానలన్. 247

ఉ. రామమహీశ్వరుండు రణరంగమునందు నిజాముసేనలన్
భీమపరాక్రమస్ఫురణఁ బీఁచమణంచఁగ సాటికెన్నుచున్
రాముఁరణంబుచందమిది రాయిటఁ డాతఁడెయౌనటంచునా
తామరసోద్భవోద్భవుఁడు తాళములొత్తును నాట్యమాడుచున్. 248

క. కృతకృత్యుండగురామ, క్షితిపతి నరసింగమాఖ్యసీమంతినినం
చితధర్మ్మవిధినిఁబరిణయ, మతిముదముదలిర్పనయ్యెనాసతిపలనన్. 249

క. అజనపతి కాంతివిభవ, రాజేంద్రుని విజయనిధిపరాక్రమరేఖా
రాజితఘను శ్రీతిరుమల, రాజునుగనియెఁదదనంతరంబున మతియుఙ్. 250

క. అతనికి శ్రీరంగమహీ, పతిగలిగెను నామహానుభావుఁడు శౌర్యో
న్నతి వేంకటపతిరాయనృ, పతి చేయువరాజపట్టబంధముఁ బొందెన్. 251

చ. తిరుమలరాయరాజహిమదీధితి రామమహామహీమనో
హరుని సిరంగరాయని యనార్యజనస్తుతిచేఁ దనర్చు నా
నిరుపమదానవైఖరుల నించె నజాండముఁ దత్కృపాంబుకై
శరనిధియప్పులంబొగలెఁ జందురుఁ డుంగిడుఁ గొండ సారసున్. 252

సీ. పాఱదా రిపుకదంబము బెడాబెడలుగా నుపవడి మొనలపై నుఱికినపుడె
భయమందదా పద్మబాంధవమండలంబరిఖండనోత్సాహ మలరినపుడె
మోహంబు చెందదా ముగ్ధాంగనారాజి సోయగంబొక్కింత చూచినపుడె
సమ్మోదమందదా క్ష్మాజనానీకంబు కరుణార్ద్రదృష్టిచేఁ గనినయపుడె
తే. యారయ సహాయసూరుఁడు నరికృతాంతుఁ, డంగనాజనసూత్ప్రతాంతకుఁడు
ధర్మతత్పరుఁ డనుచు భూపవ్రజంబు వినుతిఁ, గనియె శ్రీరంగచికరాయమనుజవిభుఁడు.

తే. రాజకులభూషణుఁడు చిక్కరాయభూప, శౌరి పరిణయించె జిల్లెళ్ళ నారసింహ
రాజదేవేంద్రపుత్త్రియంభోజనేత్ర, గుణసయోబమ్మదేవి నాయపవలన. 254

తే. ఆవసుమతీశునకు రామదేవరాయ, లుదయమైనను రిపురాజులొకఁగి శైల
గుహలఁ జేరిరి రవిదోఁచ ఘూకచయము, లతిభయంబున నొందుగ నణఁగుపగిది. 255

సీ. సింగనృపతి భీమసేనుఁడు రాయప్పశ్వేతాశ్వుఁడయ్యనచెన్ననృపులు
మాద్రేయులితరభూమండలేశ్వరులు విరాటపాంచాలాదిరథికవరులు
రఘునాథనాయకాగ్రణి యనుకృష్ణసహాయమ్ముగాఁగను నాజిఁ గెంచు
పిరప్పయాచనవిభుమాకభూపనుత్సాసనసౌబలతతిఁ గకర్ణ
తే యుక్తముగ జంగరాజదుర్యోధనుని బ, ధించి సంతసమున రామదేవరాయ
ధర్మతనయుండు ప్రజలు మోదంబెలర్ప, ధరణిఁ బాలించె ధర్మవిస్ఫురణ మెఱయ.

సీ. రాజాధిరాజవీరప్రతాపోజ్జ్వలుండగు రామదేవరాయనృపతు హీన
ధాముఁడు పోచిరాడ్రామరాజాత్మజయోబమదేవి గొబ్బూరివంశ
పావనుఁడరిగిరిపాకారి యలిరాజుసుత కొండమయుఁ గులసతులుగాఁగ
వరియించి యోషితాద్వయమతిధర్మసహాయమై వర్తిల్లనధ్వరములు
తే. భూసురోపనయనతులాపురుషకన్య, కాశ్వగజగోహిరణ్యవస్త్రాన్నభూము
ఖాదిదానంబులొనరించియాదిరాజ, చర్య వర్తిల్లె భూజనుల్ సన్నుతింప. 257

అ. రామదేవరాయరాజేం, దు,సత్కీర్తి. పాటివతువన భుజంగములు

పతికి జిహ్వ సరిగఁ బగిలెనంచును భీతి, సీరి మేన నీలిచీరఁ గప్పె. 258

తే. మనుచరితనిట్లు సుతుఁడు మన్నఁడునుదనర, నలరురామానవీభర్తకనుజుఁడైన
వీరవేంకటపతిరాయవిభుఁడు వసుధ, కెల్లరాజయ్యె భూజనులెల్లఁ బొగడ. 259

సీ. బలముగూడినఁ జూచి నిలువనియిభరాముకొడుకుభీతికి గోలకొండ సాక్షి
వెన్నాడి తత్సేన వీఁగఁదోలుటకునుబ్బ్రుధురక్తమునను బ్బపెన్న సాక్షి
నీవాఁడననఁ బ్రోచి నిర్భయంబుగ వానికిని మేరయిడుటకుఁ గృష్ణ సాక్షి
యెదిరించుపైరులమద మెల్లనాలీలఁ దూలించుటకును నందెల సాక్షి

తే. గాఁగనసదృశబాహువిక్రమవిభూతి, దనకు వేలూరు నగరాజధానిగాఁగ
వీరవేంకటపతిరాయవిభుఁడు మిగుల, ధరణిఁ బాలించె ధర్మతత్పరతఁ జెలఁగి. 260

సీ. వాఙ్మహావిభవంబు వర్ణింతునంటినా భావింపఁబన్నగభర్తయతఁడు
గుణములచెలువుఁ బేర్కొనియెదనంటినా వీక్షింప శేషాద్రివిభుఁడతండు
అతిధర్మవర్తన నుతియింతునంటినా దండనయాధర్మజుండతండు
నీతిమార్గస్ఫూర్తిరీతిట్టిదంటినా పరికింపఁగా బృహస్పతియతండు

తే. గాన బుధజనసన్నుతిఁ గన్నయార, వీటివేంకటపతిరాయవిభునినితర
మనుజనాథులరీతిని వినుతిసేయ, నలవియే యాఘనుండు కేవలుఁడె తలఁప. 261

సీ. పరమపాతివ్రత్యగరిమచే మిక్కిలియతిశయిల్లినవెంకటమ్మగారిఁ
జిరయశోనిధియైనజిల్లెళ్లరంగనృపాధిపుపుత్రి నోబమ్మగారి
జిల్లెళ్లకృష్ణరాట్ఛీతమయూఖుప్రియాత్మజయైనకృష్ణమ్మగారి
భూరిశౌర్యోగ్రగోబ్బూరియోబక్ష్మాధ్యక్షుతనూజఁ గొండమ్మగారి

తే. నెమ్మి సరసఁ బాణిగ్రహణమ్ముఁ జేసి, వీరవేంకటపతిరాయవిభుఁడు వేడ్క
నలరునప్పద్మముఖులతో ననుదినంబు, నధికసౌఖ్యాంబునిధి నోలలాడె మిగుల. 262

ఉ. ధీరసుమేరువేంకటపతిక్షితినాథునిచారుకీర్తిదా
నారయఁ బద్మజాండమున నంతట నిండి పొగడ్తఁ గాంచె స
ద్ధీరులచేతనయ్యమృతదీధితికిన్భుజమధ్యమంబునన్
భూరికళంకమున్నెగపెఁ బోల్కికి నేనెనయంచుఁ దోఁచినన్. 263

తే. రహినినిటువలె యామినీరాజవంశ, వర్ధనుండగుతిరుమలవసుమతీశు
ననుజుఁడగు వేంకటాద్రిరాజాన్వితంబుఁ, దలరునాదిమనృపచర్య మెలఁగి మిగుల.

ఆ. అసదృశోరుశౌర్యుఁ డాహవగాండీవి, వేంకటాద్రిరాజవిబుధరాజు
అని బరీదు గెలిచియాతనిబిరుదుమే, కొమ్ముఁ గొనియె భూజనమ్ము వొగడ. 265

సీ. కందుకక్రీడగాఁగదనరంగస్థలిఁగడు వజీరులమస్తకములఁదునిమి
హరులనుబొరిగొని కరులనుదునిమి తదారోహకులఁద్రుంచి వీరభటవి
దళనంబుసేసి దుర్భరపతాకలఁగూల్పఁగనుఁగొని కాందిశీకత వహించి
వీసుఁబట్టనునాస విడిచి నిజాము యేదుల్ఖాను కుతుపశాహుల్దళంబు
తే. విచ్చి వెన్నిచ్చి కనుకనియిచ్చఁబఱచి, మెచ్చఁజొచ్చినవభయంబునిచ్చి విజయ
కాహళులుమ్రోయనియమించెన్మహాజనంబు,లభినుతులొనర్పఁగా వేంకటాద్రిరాజు.

ఉ. ఏలెనుగందనోలుపుర మింద్రసమానుఁడు వేంకటాద్రిభూ
పాలుఁడు ధర్మరీతినరివర్గము బీరముదక్కి మత్తశుం
డాలతురంగహేమఘననవ్యమణీచయమిచ్చి రేపగల్
ఫాలతరాగ్రసీమఁగరపంకజయుగ్మముఁ జేర్చి కొల్వఁగన్. 267

చ. అనిశము గోహిరణ్యవసుధాశ్వతులాదిసమస్తదానముల్.
వనరుహనేత్రుఁగూర్చి ద్విజవర్గము రాగిలనిచ్చి రంగమాం
బను మఱి కృష్ణమన్గ వివాహము సక్రమమొప్ప వారివ
ల్లనుగనె వేంకటాద్రినృపలక్ష్ముఁడు రంగపరామరాజులన్. 268

తే. దర్పితారాతిగర్వవిదారకాత్తి, చండదోర్గర్వమండితమండలాగ్ర
పాండితిని మించె రామభూపాలుఁడఖిల, రాజసన్నుతులెసఁగ ధరాతలమున. 269

ఉ. సంగరరంగమందు హరిశౌర్యమునన్భవనైకదీప్తుఁడై
రంగపరాజశేఖరుఁడరాతిబలంబులనుక్కడంచె సా
రంగధరుండొ యాపరశురాముఁడొ స్కందుఁడొ రాఘవుండొ యి
న్నంగనితండటంచును జనమ్ము సన్నుతులుల్లసిల్లఁగన్. 270

మ. ధరణీచక్రము నాల్గుపాదములచే ధర్మంబు వర్తిల్లఁగాఁ
బరిపాలించెను రంగపాధిపుఁడు శుంభద్బాహుగర్వోన్నతి
స్థిరుఁడామేటి మఖంబులన్ద్విజులచేఁజేయింపఁగా దేవభూ
సురసంఘంబతితుష్టిచే సిరులచే శోభిల్లనశ్రాంతమున్. 271

శా. నెమ్మిన్ రంగపరాజశేఖరుఁడు కోనేటమ్మఁదిమ్మమ్మఁజె
న్నమ్మమ్మువ్వురఁబెండ్లియయ్యెనుప్రమోదాయత్తుఁడై బంధులో
కమ్ముల్మెచ్చ మహావిభూతినిటులాకాంతామణుల్గాను సౌ
ఖ్యమ్ముంగాంచెను ధర్మతత్పరతనత్యంతంబు వర్తిల్లుచున్. 272

న్వితుఁడైనవేంకటాద్రి, క్షితిపతి జనియించె నార్యకీర్తనలెసఁగన్. 273

క. ఆరంగపురాజధరి, శ్రీరమణునకుదయమయ్యెఁ దిమ్మాంబాయో
పారత్నమువలన మహో, దారుఁడు గోపాలరాజధన్యుండెలమిన్. 274

సీ. శ్రీకృష్ణగోపాలసేవావిహారవిచక్షణుండురుధర్మరక్షణుండు
నందితకువలయానందకరాన్వయమండనుండఖిలారిఖండనుండు
రాజీవపత్త్రేక్షణాజనతాపంచసాయకుండర్థ్యర్థదాయకుండు
బాహుబలోగ్రసపాదమహాబలభంజనుండాశ్రితరంజనుండు
తే. సతతసేవకనరవరాంచితకిరీట, ఘటితమణిఘృణిలలితాంఘ్రికమలుఁడార
వీటిగోపాలరాజభూవిభుఁడు కంద, నోలు నిజరాజధానిగా నేలె ధరణి. 275

క. చాల వితీర్ణినిఁగర్ణునిఁ, బోలును దుర్జయవిరోధిభూపాలకగో
పాలవిధూటీజనగో, పాలుఁడు గోపాలరాజపార్థివుఁడెలమిన్. 276

ఉ. శ్రీలలమిజ్జెలంగఁగ వరించె ముదంబున రంగపేంద్రుగో
పాలనృపాలచంద్రుఁడతిపావని గొబ్బురిగిర్యధారుణీ
పాలునిపుత్త్రి వెంగమను పంకజనేత్రి జితేల్లరంగిగో
త్రాలలనామనోహరుసుతామణిఁదిమ్మమనున్మహోన్నతిన్. 277

క. ఆపద్మముఖులుదనునను, రూపగుణంబుల భజింప రూఢిగఁగాంచెన్
గోపాలరాజరాజని, శాసతి సతతంబు సకలసౌఖ్యములెలమిన్. 278

తే. అనని నిట్టునలెఁబుత్త్రపౌత్త్రాభివృద్ధి, గహాని వర్ధిల్లుతిరుమలరాయవేంక
టాద్రిరాజానుజద్వయమధికకీర్తిఁ, గొలువ నళిరామభూపాలుఁడలరు మిగుల.

తే. సలకవిభుతిమ్మరాజుసేనలనుద్రుంచి, గుత్తిఁబెనుగొండ మఱి గండికోటఁగంద
నోలుపురమాదవేనవలీల గెలిచి, తొలుదొలుత రామనృపతి దోర్బలము మెఱసె. 280

శా. తారాధీశ్వరగోత్రపాలనచమత్కారుండునై దానవి
స్తారోదగ్రతనర్ధి మించి రిపులన్ దండించి ధాత్రీజనా
ధారప్రక్రియనొందియింద్రజిపురాధ్యక్షేశుఁడై మించు మా
శ్రీరంగేంద్రునిరామరాజవిభుఁడా శ్రీరాముచందంబునన్. 281

సీ. హరిశౌర్యుఁడగుతిరుమలాధీశ్వరుండుదదపరజుండగు వేంకటాద్రిరాజు
భుజయుగంబుగ బలస్ఫురణతోఁగరిహరిరథవీరభటులతో దొరలతోడఁ
దనయాజ్ఞమీఱినకినుక నిజాముపై దండెత్తి తఱిమియుద్దండవృత్తి
నతఁడేలుచున్నట్టియామదానగరంబు చాలెత్తి మఱియామదాలు వేసి

ఆ. సేతుకాశిమధ్యభూతలనుతజయ, శ్రీవరించి వేడ్కఁ జేఁ జెలంగె
రామమూర్తియైనరామరాజేంద్రుఁడు, సాంద్రవిభవజితసురేంద్రుఁ డెలమి. 282

సీ. దళితనిజామాదిబలశోణితప్రవాహినులచే జలధి నేఘనుఁడు నించెఁ
గుతుబుకోసుబమత్స్యకురుకరూశాదిభూపతులచేఁ గాన్కలే ప్రభుపుగొనియెఁ
దనపేర దేవతాస్థలులనవసరముల్భక్తితో నెప్డు నేపతియొనర్చె
నతిరాత్రపౌండరీకాదియాగమ్ములు సేయించి ప్రీతి నేక్షితిపుఁ డమరె
తే. నతఁడు కర్ణాటరాజ్యరమాధినాథుఁ, డార్యరక్షావిచక్షణుం డద్రిధైర్యుఁ
డనఘచారిత్రుఁ డఖిలరాజాధిరాజ, రాజపరమేశ్వరుఁడు రామరాజవిభుఁడు. 283

క. నడతయొకింతయు లేదె, క్కడు బహుగండములుఁ బొఁదుకొనునని గిరులన్
విడిచి సుఖవసతిఁ గొలక్కై, పుడమిపడఁతి రామరాజభుజమున నిలిచెన్. 284

శా. రారాజే యభిమానశీలుఁడు సుభద్రానాథుఁడే ధన్వి కం
పారిఫాలోద్భవుఁడే సురూపి రవియే యత్యుగ్రతేజుండు మం
దారక్ష్మారుహమే ప్రదాత విధుఁడే నందత్కళారాశి మా
శ్రీరంగాధిపురామరాజమహీభృచ్ఛ్రీతాంశు వర్ణించుచోన్. 285

ఉ. యామపతీశవంశకలశాంబుధిపూర్ణసుధామయూఖుఁడౌ
రామనృపాలుకీర్తిసరి రానుబెనంగి తొలంగి మూలను
ద్దామతఁ గొండయెక్కి హిమధామసరుండురుభీతి మేనఁ దా
సాముననార్యనుంచి మఱి సామునఁ గప్పె మదేభచర్మమున్. 286

చ. ఎలమిని రామరాజవసుధేశుప్రతాపమవార్యమై మహిన్
జెలువుగ నిండఁబర్వె శశిశేఖరదివ్యమహాశరాశుగ
జ్వలనశిఖాసముత్కరముచందమునందమునొందె నెంతయున్
సలకయతిమ్మయప్రముఖశత్రుపురంబులనెల్ల నాఁటయున్. 287

## బిరుదగద్యము.

జయజయ, స్వస్తి, సమస్తప్రశస్తాసుభద్ర, రణరంగరామభద్ర, కల్యాణమహీపాలభాస్వర, కల్యాణపురవరాధీశ్వర, కన్యాకుమారీభీమరథీతటాంతనిక్షేపవిజయస్తంభ, స్తోత్రార్హయశఃప్రక్రియాపావనచరిత్ర, ఆత్రేయగోత్రక్షత్రియకులపవిత్ర, మహితకేళికాపారాయణ, మహితచాళుక్యనారాయణ, ధానుష్కచక్రవర్తిబిరుద, చాళుక్యచక్రవర్తిబిరుద, నానావర్ణమండలీకరగండ, దైత్యేభరగండ. హత్తిబ్బరగండ, భాసురభుజాదండ, జయబిరుదరగండ, అసమశూరగండ,

హొసబిరుదరగండ, గండరగండ, ఘనీకృతమదేభశరజన్యలంపట, త్రిభువన
బిరుదులవెన్నుసమ్మెట, పట్టైసరాయనిజానిష్ట, ఒడయరాయనిశాభట్టశిష్ట, వర్గరాయ
ఘనప్రియంకర, అష్టవిగ్రాయమనోభయంకర, విజయచరితసింహాసనాభాస్వర,
విజయనగరసింహాసనాధీశ్వర, యుక్తవర్గసద్యోధనపుర, గుత్తిదుర్గనిర్భేదనపుర,
వాదిపురతక్కాభరణ, ఆదవేనిదుర్గాపహరణ, ఘనచండవర్గబాధక, పెనుగొండ
దుర్గసాధక, మంద్రగిరిదుర్గభాస్వర, చంద్రగిరిదుర్గరాజ్యాధీశ్వర, శబ్దపరిశుద్ధ
పాలక, ఉద్దగిరిరాజ్యపాలక, కాయదుర్గతనయబంధుర, రాయదుర్గావనధురంధర,
వందనశీలకిరీటపాదక, కందనవోలుకవాటభేదక, చాటూరుఘణితినిర్వాహక, జా
టూరుసమరనిర్వాహక, చండనపాటిఖడ్గనాయక, కొండవీటిదుర్గనాయక, పుట్టప
ల్లిసీమాధిష్ఠితధామసాగర, గట్టుహళ్లిసీమాప్రతిష్ఠితధామసాగర, సంకాదిమహీరసమా
సంగిత, బంకాపురవీరరమాలింగిత, సాంద్రకీర్తినిరంతర, చంద్రగుప్తిధరాంతర, ఆచా
రరాజ్యావయవచర్య, రామూరురాజ్యహరణధుర్య, మదచండవర్గాదిదాయక, ముదు
గంటిదుర్గాధినాయక, పరిభల్లువరణభూషణ, ఓరుగల్లునగరపోషణ, విజయకరాయ
తసాయక, విజయాపురభయదాయక, నర్మానాదికరక్షోపకార, సొల్లాపురసంక్షోభ
కార, కల్యాదినృపకబాధక, కల్యాణనగరసాధక, సామదానముఖ్యశీలసంజన, ఆ
మదానగరసాలభంజన, ధానకరమార్గవిక్రాంతిసార, దేవగిరిదుర్గ సమాక్రాంతిధీర,
గౌతమీస్నానపావనాకార, కౌతుకాఖిలభూజనాధార, బలిచాపలిజన్యదాయక,
హాలిపురచాంచల్యకారక, ఘుడితకూటతమసింహసంహనన, బెడదకోటనగరసింహ
సంహనన, బలికిరికూటపాకలశౌర్య, కలుబరిగికోటపాటనధుర్య, నగరసమాక్రమ
ణవిచార, సగరసమాక్రమణధీర, పరచండనిర్గతకింకర, పరచండదుర్గభయంకర,
సంసదుర్గకేతుహరణ, హంసదుర్గనిబర్హణ, స్వర్ణాటకవర్గసద్గ్రంథనాసిక, కర్ణాటక
బుధధన్యాసిక, జుమ్నూరభయనిర్ణాయక, నిర్మూరుసామజసముద్రద్రునిష్ఠాధిదా
యక, సామగిరిదాపక, రామగిరిదుర్గప్రతిష్ఠాపక, మేదినీతలసమగ్రసంపాదన,
యాదగిరిదుర్గభేదన, శీలచండమృదుభాషణ, గోలకొండపురదూషణ, అయాలకొండ
చండవిమతహాలాహల, అయిలకొండహరణకౌతూహల, సానుభల్లుధృతిపరాక్రమ,
సానుగల్లుకృతిపరాక్రమ, పానుగంటిదుర్గపాటనధుర్య, భూనుతసాహసధుర్య,
నెల్లితిచండిదుల్లగ్న, బెల్లముకొండవల్లభ, నిలయలోపగర్జితాకార, మలయకేళిమహి
మాధార, కామసమాచరణాక్రమణ, సోమపదమానచణాక్రమణ, శావగదుర్గబా
ధక, మావుదుర్గసాధక, ఖండితసమగ్రసంధాచణ, దండితసమస్తశత్రుగణ,
అక్షౌహిణీషకక్షానికర, మక్షకోటదక్షనికర, మక్షకోటశిక్షానికర, అక్షౌహిణీ
శిక్షానికర, ఢిల్లీశనిజాస్తకల్లోలజాలక, ఢిల్లీపురహల్లకల్లోలహాలిక, కేలీసుమందార

గతబృందాయక, గోలేరుసందేరూభయసందాయక, కటంబవర్గసంభాసుర, కలంబ
దుర్గకంపాసుర, భూగోళరుచిరభూషణ, పైగోవనగరభీషణ, కొండపల్లిహరణ,
చండకరనిభప్రతాపభరణ, వినుకొండపాలక, వినూత్నకృతనాగార్జునుని కొండ
సాలజాలక, అవంతీకలితపూరణ, అవంతీమదవిదారణ, కటకరాజ్యాధివర్తన, కట
కరాజ్యఘటితకీర్తన, అజికరేంద్రదారుణశరాసన, రాజమహేంద్రరాజధనుశ్శా
సన, బూదలఖానుతిక్తాంగహరణ, యేదులఖానుసప్తాంగహరణ, నిదానమలకగుణ
సహజాపగాధిచారక, నిదానమలకభుజాబలాపహారక, రమాధిపవినుతాపదానకీర్తన,
ఇమాదనమలకమానమర్దన, ఘృతరిపుదళనబంధుర, కుతపనమల్కదళసింధుర, కరీ
శతరుణాకాంక్షసుగుణాభరణ, ఐదీదుబలహరణ, భుజకృతరిపుధావనావిధాన, గజ
పతివినుతపరాక్రమాభిధాన, కలికర్కశసమగ్రస్తంభీకృతారాతివర్గవిశాల, కలివర్గ
మననిర్గతపరతర్కవారాశివర్గకేళి, గిరిదుర్గ వనదుర్గ జలదుర్గ స్థలదుర్గ చతురశీతిదుర్గ
సమస్తవళవిభాళి, రిపురాజగోపికాగోపాల, గాయగోవాళ, శ్రీరంగరాజరామ
భూపాల, విజయీభవ, దిగ్విజయీభవ. 288

తే. అని హిమాచలసేతుపర్యంతధరణి, వతులసభలందు సత్కవుల్ ప్రణుతిసేయ
వెలసెనెంతయునార్వీటికులపయోధి, చంద్రుఁడైనట్టిరామరాజ్ఞవిభుండు. 289

తే. అనఘుఁడావైరసేని భీమాధిపేంద్రు, పట్టి దమయంతిచేపట్టినట్టికీర్తి
రామభూపాలకుఁడు కృష్ణరాయతనయ, యగుతిరుమలాంబనుద్వాహమయ్యె వేడ్క.

చ. శతమఖునింబులోమజను శంకరునిన్గిరిపుత్రి శంబరా
హితు రతిదేవిఁబోలుచునహీనసుఖానుభవాప్తి రామభూ
పతియును దిర్మలాంబయును భానుసమానునిఁగృష్ణపాద్యునం
చితగుణుఁబెద్దతిమ్మనృపశేఖరుఁగాంచిరి హర్ష మొప్పఁగన్. 291

సీ. మఱియును నారామమానవాధీశుండు జిల్లేళ్లకులసుధాసింధుచంద్రుఁ
డగు పెద్దనందిరాజాగ్రణిసుతనప్పలాంబనుబోచిరాజాన్వయావ
తంసముఁదిమ్మభూధవుప్రియాత్మజఁగొండమ్మలక్ష్మమ్మయునఁగఁబరఁగు
సుసిజనదనల వరుసతోనిరువురనతివైభవోన్నతులతిశయిల్ల

తే. సతులనిట్లుముగ్గురను బంధునితతివొగడఁ, బరిణయంబయ్యె సంభ్రమభరితుఁడగుచు
నబ్జగర్భగురుండు పీతాంబరుండు, శ్రీమహీశుము నను వరించినట్లు. 292

క. ఆతతధర్మపరతనా, శాతోదరులందు రామజనపాలుఁడు వి
ఖ్యాతిగ దక్షిణనాయక, రీతి మెలఁగి వినుతిఁదా ధరిత్రినిఁగాంచెన్. 293

తే. ఆయదూద్వహుదేవులయందు మిగులఁ, గాంతునను రక్తిఁగనుభోజకన్యపగిది
రామభూపాలుసతులలో రమణుమన్న, నలను లక్ష్మాంబ మిక్కిలియలరుచుండు.

శా. ఆరామక్షితిభర్తగాంచెను బ్రహ్మోదాయత్తుఁడై కొండమాం
బారామామణివల్లఁగొండగరణీపాలేంద్రు సద్వర్తనుం
డారాచూరిపురీశుఁడిమ్మవిభు లక్ష్మాంబాపయోజాస్యయం
దారూఢాత్ము సిరంగరాజవసుధాధ్యక్షున్దయాఢ్యాత్మునిన్. 295

తే. ఈవిధంబునఁదిరుమలదేవి కొండ, మాంబ లక్ష్మమ్మయను దేవులందు రామ
ధరణిపతి గాంచె సుతుల నేవురను వార, లలరిరీశునిపంచాస్యములనుబోలి. 296

క. వితరణరేఖను రాధా, సుతుఁ డంచితభోగగరిమ సుత్రాముఁడనన్
నుతిఁగాంచెఁగృష్ణరాయ, క్షితిపరుదౌహిత్రుఁడైనకృష్ణేంద్రుఁడిలన్ 297

క. కృష్ణమహీపతి గంపవ, కృష్ణుఁడు విమతబలహననకీర్తిని సాక్షా
త్కృష్ణుఁడు సత్పోషణను, తీక్ష్ణకిరణసదృశుఁడెన్ననురుతేజమునన్. 298

మ. హరిశౌర్యుండగు రామరాజవిభుకృష్ణాధీశసత్కీర్తియా
సురనాథేభము నెంపఁగొట్టి జలజస్తోమంబులంగట్టి భా
సురముక్తామణికాంతిఁదట్టి తుహినక్షోణీధ్రమున్మెట్టి తా
నురిఁబొమ్మంచను బొమ్మఁబెట్టుఁగరఁచున్న క్షీశ్వరత్రీశులన్. 299

ఉ. ధైర్యయుఁడు రామరాజపెదతిమ్మవిభుండని వాజిఁదోలి లోఁ
బాయనిభీతిచేత మొన భగ్నముగా యవనుల్దొలంగనా
చాయ నిజాముఁడడ్డపడి సామజయూథముఁద్రుంచెఁజూపరుల్
వాయుజుఁడంచు నెంచఁగనవార్యసముజ్జ్వలబాహుశౌర్యుఁడై. 300

క. పెదతిమ్మనృపతి మజీయును, మదకరిహరివీరభటసమాజముతోడన్
గదనమునఁగదియుతురకల, సదమదముగఁజునిమె బాహుసంరంభమునన్. 301

ఉ. రాయకులీనుఁడైనయళిరామనృపాలుని పెద్దతిమ్మభూ
నాయకమౌళి యిచ్చు దిననాథతనూభవుమాడ్కి నర్థికిన్
ద్రోయక కోరుకోరికలు తూర్ణముగాఁగడుఁగీర్తిచంద్రికల్
దోయజసంభవాండమునఁదోరములై కనుపట్టుచుండఁగన్. 302

ఉ. మావులు నేనుఁగుబ్బటసమాజము పేనుఁగు పెంటగాఁగ గం
గావలినుండి కృష్ణదనుకానొనరించి నిజాముఁదోలి రా
మావనినాథుఁగొండవిభుఁడాహవకేళిఁజరించెఁజూచియా
దేవతలెల్లనీఘనుఁడు దేవపరాత్తు జుఁడంచు నెంచఁగన్. 303

ఉ. సారదయావిశిష్టగుణసన్నుతరామనృపాలుకొండధా
త్రీరమణోగ్రఖడ్గహతిఁ ద్రెళ్లి తురుష్కవిభుల్ పరింతురి
చ్ఛారతినొక్కటొక్క తెఱఁగంబు పదైదుగురట్లు చేసితా
చారుమృగీవిలోచనలసంగతి నైజగుణంబె యౌఁగదా. 304

ఉ. ఏలుచు నా పెనుగొండిపురమింద్రసమానుఁడు కొండధారుణీ
పాలుఁడు పొల్చె శాత్రవులు బంటుతనంబులు మాని చానడిన్
వేళ యెఱింగి కాంచి మఱి వేళమునన్ మకుటాగ్రరత్నరు
గ్జాలముచేత నాత్మపదకంజయుగంబు నలంకరింపఁగన్. 305

క. నూరహవాహాధీశ్వరు, కూరిమిసుతఁ దిరుమలాంబఁ గులసతిగ మహో
దారత వరించె రామ, క్ష్మారమణుని కొండనృపతి కడు వేడుకతోన్. 306

క. ఆమహితాత్మునితనయుఁడు, రామాధిపుఁ డహితకమలరాకాశశియై
భూమిఁ బ్రజ లెప్పుడు నధిక, క్షేమించఁగ నేలె నీతి చెలువు దలిర్పన్. 307

క. హరిభక్తిపరుఁడు సుగుణా, కరుఁ డంచితదానవిజితకర్ణుఁడు రజనీ
కరకులుఁడు కొండధాత్రీ, శ్వరరామనృపాలుఁ డిలను జనను లినలరన్. 308

సీ. గొబ్బూరికులవార్ధికుముదాప్తుఁడౌ నోబవిశ్వంభరాధీశవిభునికూర్మి
తనయ యానరసింగమను నూరహాన్వయపావనుండగు నోబపార్థివేంద్రు
పుత్త్రి నోబమ్మను బోచిరాట్పన్నృపాఖ్యునిసుత జానకమ్మ నిట్లు
వరుసతో ముగ్వురఁ బరిణయంబై వారబనితంబు నను రక్తి నాత్మ గర్మ
తే. వర్తనకును సహాయులై వర్తిలంగ, నఖిలతరభోగభాగ్యంబు లా సతీత్ర
యంబుతోఁ గూడఁ దాఁ జాలననుభవించె, రామభూవరుకొండ్రాజు రామరాజు. 309

క. రామారితిమ్మవిభుఁడు క, రామారిని రిపులఁ దునుమ రంజిలు శుభసం
సూచకములు దోడ్తోడ సు, రీచయమునకును బ్రమోదవృద్ధి దలిర్పన్. 310

ఉ. నారద వింటె చిత్రమిది నారకవాసులు గాక దేవతా
వారిజగంధులం గలసి వత్తురు నగ్గొలుసంగ దేనుసం
హారులు మ్లేచ్ఛులన్న వినుమా సురవల్లభ యాజిభూమి రా
మారిపురీశుతిమ్మవిభునుగ్రకరాసిని మగ్గఁగాఁ జుమీ. 311

. అన సురలెల్ల సంశయమె యబ్జజసంభవుమాట తథ్యమా
[illegible]

దుని మెడివేళ నాశ్వికునితోఁ దురగంబును మావటీనితో
డనుగరి ఖడ్గయుక్తము భటప్రకరంబును డొల్ల వాసవా. 312

చ. అనఘుఁడు రామభూవరుప్రియాత్మజుఁ డాచినతిమ్మమానవేం
ద్రునిపటుశౌర్యమాశశివిరోచనభూధరతారకంబుగా
దినదినముం బ్రియంబునను దీవనలిచ్చిరియెల్ల దేవతల్
ఘనముగఁ బూలవాన జడిగాఁ గురియించిరియాడిరచ్చరల్. 313

ఉ. భూరిపరాక్రమోజ్జ్వలుఁడు పుణ్యచరిత్రుఁడు రామరాజు రా
మారిపురీశుతిమ్మనృపసోమునినిర్మలచారుకీర్తితో
సారెకు సాటిరాఁ బెనఁగి చాలక కాదె జడల్ధరించి గౌ
రీరమణుండు గప్పెను ధరిత్రియెఱుంగఁగ వ్యాఘ్రచర్మమున్. 314

క. రామారితిమ్మరాజధరాచక్రేశ్వరుఁడు పాణెరాజుప్రియసుతా
పోచమదేవిని మోద, ప్రాచుర్యము మదిఁదలిర్పఁ బరిణయమయ్యెన్. 315

క. వీరాగ్రణి శ్రీరంగధరారమణుఁడు నదుల సాగరము లోఁగొనున
ట్లారూఢి రిపులఁబోరిగొని, వారలసంపదలఁగొనియె వాఁడనివేడ్కన్. 316

చ. అతిశయదానలోలుఁడు మహామహుఁడాశ్రితవప్రపంజరుం
డతులితధర్మమార్గుఁ డభియాతిభయంకరమూర్తియార్యస
మ్మతమతి రామభూవరకుమారకుఁడై నసిరంగరాజుతో
క్షితివరులెవ్వరీడతనికిన్మఱి సాటియతండెయా మహిన్. 317

శా. దక్షధ్వంసియు రామరాజమనుజాధ్యక్షేశు శ్రీరంగరా
జక్షోణీందుఁడు నొక్కరూపమయనీసర్వంసహాన్నాధుసం
రక్షన్ శత్రుపురీహరత్వమున శౌర్యస్ఫూర్తి నట్లయ్యు య
జ్ఞక్షోభోగ్రుఁడతండిలందు మఘరక్షాదక్షుఁ డీక్షింపఁగన్. 318

మ. పరమప్రీతి వినమ్రులై సకలభూపాలుర్ధనుంగొల్వఁగాఁ
గరుణాంభోనిధి రామభూవరుసిరంగక్ష్మాతలాధీశుఁడు
ర్వరఁ బాలించె భగీరథున్నగరునిన్ రాముఁ ద్రిశంకూద్భవున్
బురుకుత్సున్నగయునంబరీషు భరతున్ బూరున్నలుం బోలుచున్. 319

మ. అళిరామేంద్రసిరంగరాజమనుజాధ్యక్షేశుసత్కీర్తి ని
ర్మలకాంతుల్నిబిడంబుగాఁ గలయఁ బర్వంజూడఁ జెన్నొందెనీ

జలజాతప్రభవాండభాండము మహాశ్చర్యంబు సంధిల్లఁగాఁ
బొలుపొందంగ వివర్ణనీయమయి కర్పూరంపుబొట్టోయనన్. 320

తే. బాహుబలభీమ సంగ్రామపరశురామ, రామభూవరశ్రీరంగరాయవిభుని
భూరితేజోఽరుణద్యుతి భువనములరెఁ, బుష్పితాశోకభూరుహస్ఫూర్తిఁదనరి.

చ. కడిమిఁగిరీటిమాడ్కి నుతిఁగన్నసిరంగమహీవిభుండు మే
ల్నడకలపోచిరాజరఘునాథనృపాలునికూర్మిపుత్రికన్
బుడమిపడంతిదాల్మి నవఁ బోలినలక్ష్మమనువ్వరించెనిం
పడరఁగ రాఘవుండు జనకాత్మజఁ గైకొనుచందమేర్పడన్. 322

సీ. అనవరతాభ్యుదయాభిలాషాశ్రితప్రతతికి ముంగొంగుపసిఁడియనఁగ
వినుతవిద్వత్కవివిసరంబులకు గృహస్థితయైనయాకామధేనువనఁగ
వంశానుగుణ్యప్రవర్తనులౌబంధువితతిపాలిటికల్పలతికయనఁగ
సరసాన్నదానదీక్షామహానిపుణత్వమునను గండపెయన్నపూర్ణయనఁగఁ
తే. జతురుదధివేష్టితావనీచక్రమునను, గలుగుసర్వసర్వంసహాతిలవరేణ్య
కామినీజనసన్నుతుల్గాంచి మిగులఁ, దేజరిల్లి నలక్ష్మమ్మ దేవివలన. 323

క. అతిగుణనిధి శ్రీరంగ, క్షితిపతికుదయించిరార్యకీర్తితసుగుణా
న్వితులు సుతులు పెదవేంకట, పతి చినవేంకటపతియనఁబరఁగనిరువురున్. 324

మ. అరిభూపాలకులాజి నిక్కముగ జాయార్థంబు సక్రోధులై
శరధిం గట్టి కపర్ది నాఁగఁ బురముల్ శౌర్యోన్నతిన్ మ్రొంచు దా
శరథిం గా మది నెంచి కాన్కలిడి యాజ్ఞానత్తులై కొల్తురా
కరుణాంభోనిధిఁ బెద్దవేంకటపతిక్ష్మాపాలు నెల్లప్పుడున్. 325

శా. శ్రీరంగాధిపు పెద్దవేంకటనరిత్రీజాని యుద్యద్భుజా
సారంబొప్పఁగ నేలె నెంతయు నుగ్రష్ఠాసేతుమధ్యక్షితిన్
దూరీభూతవిపత్సమానవపరస్తోమప్రచారంబుగా
నారూఢిన్ధరణీజనుల్సకలసౌఖ్యావాప్తి రాణింపఁగన్. 326

సీ. వనజనివాసానివాసకృపారసాసారాలవాలవీక్షణముచేత
శరసుధామందారశరదభ్రడిండీరధవళసత్కీర్తిసంతతులచేత
నలజయంతవసంతనలకూబరనితాంతవరరూపకలితవిస్ఫురణచేత
రణరంగచండదోర్బలదుర్జయాహితగణగర్వహరణవిక్రమముచేతఁ
తే. బుండరీకాక్షుఁ దద్భ్రాతఁ బుత్రు మిత్రుఁ, దెగడి ప్రహసించి యుపేక్షించి ధిక్కరించి

మించెనెంతయు శ్రీరంగమేదినీశు, పెద్దవేంకటపతిరాయభిదురపాణి. 327

క. గొబ్బూరివంశమణి హ, న్నిబ్బరగండఁడగునోబనృపవరుసుతయౌ
నబ్బంగారమ్మను మది, నుబ్బుచుఁ బెదవేంకటపతియొనర వరించెన్. 328

క. అతనిసహోదరుఁడబ్జా, హితకులకలశాబ్ధిపూర్ణహిమరుచి బుధస
మ్మతమతియౌచినవేంకట, పతిగుణతతి నుతికలవియె ఫణిపతికైనన్. 329

తే. భక్తజనమందిరాంగణపారిజాత, మైన శ్రీవేంకటాచలాధ్యక్షుపగిది
భవ్యసాత్వికగుణగణభాగ్జియగుచుఁ, జిన్నవేంకటపతిరాజసింహుఁడలరు. 330

సీ. పెనుబాఁపకవణంబుఁ దినువారువము రౌతుపట్టిసోయగముతోఁ బరఁగువాఁడు
కలిమిచూపుమిటారికత్తియతోఁ బుట్టుపసమించురంగుతో నెసఁగువాఁడు
తపసిరాకన్నాఁపదాలుపుచెలికానిదళమైనయీవితోఁ దనరువాఁడు
తాటిటెక్కెమువానితల్లినెయ్యపుఁబట్టి మించుబీరంబుతో మెఱయువాఁడు
తే. రాజమాత్రుండె శ్రీరంగరాజుచిన్న, వేంకటపతీశుఁడఖిలపృథ్వీవరేంద్ర
మకుటమణిఘృణిసువిరాజమానపాద, పద్ముఁడాశ్రితజనపద్మభాస్కరుండు. 331

సీ. మొగమియ్యకనుబరాఙ్ముఖుఁడైనఁ గదియఁబోకనుజిరాయువుగల్గఁగానొనర్చుఁ
గని కరమ్ములు మోడ్పఁగనికరమ్మునఁ బ్రోచి ముదముతో సకలసంపదలఁగూర్చుఁ
గలసియుండకనుజపలమతి నాగవాసముఁ జేర నిజవధూజనులఁ జేర్చు
నెదురుగా రాఁగ్రుచ్చిరెయెత్తి వేగమె వేల్పుపొలఁతులపాలింట్లఁ బొందఁ దార్చు
తే. శత్రులవీరప్రతాపరాజాధిరాజ, రాజపరమేశబిరుదవిరాజమానుఁ
డైనచినవేంకటేంద్రుబాహాసిపుత్రి, చిత్రమిదియని బుధులు చర్చింతురెప్పుడు.

సీ. ఒకనాఁడు చినవేంకటోర్వీశ్వరుఁడు విరూపాక్షసేవాసక్తినచ్చటికిని
నరిగి క్రమ్మఱఁ ద్రోవనయందొక్కయెడ రాముసుత్రాముఁడునుబొడమాపినట్లు
తోఁచిన భయము సంతోషంబుఁ బెనఁగొనఁ బ్రకటరోమాంచకంచుకితగాత్రుఁ
డై వచ్చి నెమ్మది హరిఁదల్చి నిద్రింప డంబైనమణికిరీటంబుఁ దాల్చి
ఆ. దివ్యభూషణములు దివ్యమాల్యంబులు, దివ్యగంధములును దివ్యవస్త్ర
ములునుదాల్చి దివ్యమూర్తితోఁ గోదండ, పాణియైనరామభద్రుఁ డెదుట. 333

క. వచ్చెను నిల్చెనఁగనుఁగొని, యచ్చెరువీరాజిచటికి నరుదెంచుటయే
మిచ్చనుదలఁచుకనోయది, యొచ్చెముపడనీక దానినొనఁగూర్పఁదగున్. 334

సీ. అనుచునుదప్పపోయినంతనోచినవేంకటాధిప నీవు పంపాధినాథుఁ
డగునీశు భజియించియరుదేరఁ ద్రోవను బొడనూపినట్టి యాభూమిభుజుఁడ

నేను నాపేరు నీకెఱిఁగింతుఁ గోదండపాణియౌ శ్రీరామభద్రుఁ డండ్రు
మమ్ము భూజనులన్నమాట విన్నంతన నిటలతటాగ్రసంఘటితహ స్త
తే. కమలుఁడై దండములఁబెట్టి కనకపీఠ, మందునాసీనుఁ గాఁజేసి యాగమోక్త
సరణిఁబూజించి తత్పాదజలజములకు, భక్తిఁబ్రణమిల్లియిట్లని ప్రణుతిఁజేసె 335

## చక్రబంధము.

శా. భవ్యా కోసలసూతినందన రమాభావేందుసారంగకా
క్రవ్యాదప్రహరప్రవీణ నయరక్షాగణ్య నామాంకితా
దివ్యాండప్రచయప్రభావనరథా దీనస్పృహాకంటకా
కావ్యారంభహితక్రమా విదతి నాకారీ శ్రితానందకా. 336

## నాగబంధము.

చ. పరమదయాకరా రవిజభంజన బోధవిహారభాసురా
కరగృతచాప నీరజజకంజసురప్రకరాశనాంబుజా
మరధరణీజహారశరమారవిపక్షపయోదసారకీ
ర్తిరమశతావిహార ధరధీర వసుప్రజనూతిపావకా. 337

## గోమూత్రికాబంధము.

క. మురహర ధృతగిరివర పర, వరద రమాధీశ గోప వర్ణితచరణా
దరధర నుత కరివర సుర, వరద రసాధీన గోప వందితచరణా. 338

## చతుశ్చరణగర్భకందము.

గిరిధర కమలాధ్యక్షా, సరసీరుహపత్రనయన శరనిధిశయనా
మురహర సన్నుతనామా, కరుణాకర నరసఖ హరి కరివరరక్షా. 339
1. శరనిధిశయనా మురహర, సరసీరుహపత్రనయన సన్నుతనామా
కరివరరక్షా గిరిధర, కరుణాకర నరసఖ హరి కమలాధ్యక్షా. 340
2. శరనిధిశయనా గిరిధర, సరసీరుహపత్రనయన సన్నుతనామా
కరివరరక్షా కరుణా, కర నరసఖ హరి మురహర కమలాధ్యక్షా. 341

## ద్వికందగర్భక్రౌంచపదవృత్తము.

ధారుణిపారావారసుతారత్నములిరుగడల సతతమును బాదాం
భోరుహసేవల్గూరిమిఁ బూరంబుగ నెదఁబనిచి పొలుపుగఁ జేయన్
జేరి సురల్దైవారముచే రంజిలునటులొనరిచి చెలఁగఁగ మండే
[illegible]రిదవర్ణున్ శౌరిని వైరివ్రజదమను జగదవనునినిఁ గొల్తున్. 342

క. ధారుణిపారావారసు, తారత్నములిరుగడల సతతఘనుబాదాం
భోరుహసేవల్గూరిమిఁ, బూరంబుగ నెదలనునిచి పొలుపుగఁ జేయన్. 343

క. చేరి సురల్గైవారము, చే రంజిలునట్టులొనరిచి చెలఁగఁగనుండే
వారిదవర్ణున్ శౌరిని, వైరివ్రజదమను జగదవనునినిగొల్తున్. 344

## నవగ్రహాష్టదిక్పాలకదశావతారనామగర్భకందము.

హరి శశి కుజ బుధ గురు కవి, హరిసుత తమకేతు హరియమాప్రపకధనే
శ్వరశంకర శరచరయుగ, కిరి నరహరి వటు త్రిరామ కితవ ముఖహరయా. 345

## దండకము.

శ్రీజానకీనిస్తులోరోజ కాశ్మీరకస్తూరికాగంధపంకాంకితోరస్థ్సలా, నిర్జరారాతి వంశాటవీదాహదావానలా, కోటిసూర్యప్రకాశా, త్రిలోకేశ, విశ్వస్వరూపా, శుభాలాప, గోరాజహంసాభ్రమాతంగవాహాదిగీర్వాణసందోహకోటీరకోటిస్ఫుటానర్ఘ్యరత్నప్రభాకీర్ణపాదారవిందా, సునాభీసరోజాతగర్భార్భకాకారరాజచ్ఛతానంద, గౌరీశవాగీశనాకేశభోగీశులైనన్ భవద్దివ్యచారిత్రముల్సన్నుతుల్సేయఁగాఁ జాలరే నెంతవాఁడన్ మహామూఢచిత్తుండ మత్తుండనైనన్ భవత్కృత్యముల్సన్నుతుల్సేసెదం జిత్తమందుంచి రక్షింపవే, దేవ, మీనాకృతిందాల్చి, సుప్తాబ్జసంజాతనిశ్శ్వాసవేదాపహర్త్రాసురారాతి మర్దించి యా బ్రహ్మకున్వేదముల్గ్రమ్మఱంజేర్పవే, కచ్ఛపాకారముంబూని పాథోధినిర్మగ్నమంథాచలేంద్రంబు వెన్నాఁగి దూర్వాసశాపాహతాఖండలశ్రీపునర్లాభముంజేయవే, ఘృష్టిరూపంబుచేఁ జండబాహాబలోదగ్రహేమాక్షరక్షుగపతిం ద్రుంచి పాథోనిమజ్జద్రసాకాంతనత్యంతసంతోషితస్వాంతగాఁజేసి శృంగాగ్రభాగంబునన్నిల్పవే, మర్త్యసింహుండవై స్తంభమందుద్భవంబంది సాయంసమారంభకాలంబునందూరుయుగ్మస్థలాసాదితాదిత్యవిద్వేషిరాట్కుక్షివిచ్ఛేదనోత్సాహముంజూపి నీబంటుపంతంబుఁ జెల్లింపవే, గుజ్జుపాఱుండవై నిర్జితామర్త్యనాథప్రకర్షానుమోదాత్ముఁడైనట్టి వైరోచనిన్మట్టి జీర్ణేంద్రరాజ్యప్రతిష్ఠాపనాచార్యవిఖ్యాతినిం జెందవే, రేణుకాగర్భపేటీలసద్రత్నరామావతారంబుచే సాహసాధాతిశౌర్యోగ్రరాజత్సహస్రోరుదోర్ముఖ్యరాజన్య సందోహముంజెండి సర్వంసహాచక్రమాద్యంతముంగశ్యపబ్రహ్మకుం దానరూపంబుగా నీయవే, రామభద్రాఖ్యచే గాధిపుత్త్రుండు గావించుయాగావనార్థంబు వేంచేసి యాతాటకానామఘోరాచరిం బుత్త్రయుక్తంబుగాఁ ద్రుంచి మారీచుని న్వారిధిన్ముంచి పాషాణరూపంబుచేనున్నమౌనీంద్రయోషాలలామంబు దోషంబులెల్లన్ని

వేషంబులో నంఘ్రిరేణుప్రభావంబుచేతం దొలంగించి చంచద్గుణోపేతకై లోక
విఖ్యాతకై విస్ఫురద్భాగ్యసంభూతికై సీతకై దర్పకారాతికోదండదండంబు వేదం
డ మంభోజకాండంబు ఖండించుచందంబునం ద్రుంచి భూపుత్రి నిర్వేడ్కతోఁ
బెండ్లియై చాల దోశ్చండగర్వాతిరేకోన్నతిన్మించు నాజామదగ్న్యున్నివారించి
యాకైకయేశాత్మజామోదమౌనట్లుగాఁ దండ్రిసత్యంబుఁ బాలించి రాజ్యాభి
లాషంబుఁ జాలించి ఘోరాపరాధున్విరాధుం బడంగూల్చి నానామృగాకీర్ణమౌ దండ
కారణ్యభూమిం బ్రవేశించి మునీంద్రవిద్వేషణుం దూషణుం ద్రుంచి మాయా
కురంగాకృతౌనీచు మారీచు ఖండించి పాదోరుసంఘట్టనక్షుణ్ణనానావిధగ్రావు
సుగ్రీవునింబంటుగా నేలి సంగ్రామరంగస్థలీజృంభణోద్యద్భుజాశాలి నావాలినా
క్రమ్మునం గూలఁగా నేసి బాణాగ్నికీలంబయోరాశినింకించి భాస్వద్యశోహేతువౌ
సేతువుం గట్టి నిశ్శంక లంకాపురింజుట్టి మాయావులున్యుద్ధచాతుర్యసంపన్నులు న్గ
ర్వదుర్వారులున్ దేవతావ్రాతసంహారులు న్సైన్యనాయాకసంకర్ణాదిరాత్రించరాధీ
శులం ద్రుంచి యాఖండలస్యందనంబెక్కి దుర్వారగర్వోన్నతిన్ లోకవిద్రా
వణున్ రావణున్ గూల్చి లంకాపురాధీశుఁ గాఁ గుంభకర్ణానుజుం బట్టముం గట్టి
వైశ్వానరాభీలకీలాప్రవేశక్రియాత్యంతశుద్ధాత్మ యైనట్టి ధాత్రీసుతన్వేడ్కఁ జే
పట్టి రాత్రించరుల్వానరుల్గొల్వఁగాఁ బుష్పకం బెక్కి యక్కైకయీనందనాలం
కృతంబౌనయోధ్యాపురంబుం బ్రవేశించి కౌసల్యకుం గైకకున్ శ్రీసుమిత్రామహా
దేవికిన్ భక్తితో దండముల్వెట్టి మిత్రానుజాచార్యసామంతమంత్రిక్షమానాయ
కుల్సంతసంబందఁ బట్టాభిషిక్తుండవై సీతతోఁ గూడ సౌభాగ్యభోగాభివృద్ధిం బ్రవ
ర్ధిల్లవే, రోహిణీపుత్రరామస్వరూపంబుచే లాంగలోద్ధూతనాగాధిభూపట్టణాకా
రరేఖన్విజృంభించి భీతాత్ముఁ డౌకౌరవేంద్రుం గృపం బ్రోవవే, బుద్ధభావంబుచేనా
సురీమానభంగంబుఁ గావించి శూలాత్తునింద్రాదిబృందారకానీకసంస్తుత్యశశ్వజ్జయ
శ్రీ వరింపన్నియోగింపవే, కల్కివై ధర్మమార్గేతరోర్వీజనవ్రాతముం ద్రుంచియు
త్సన్నవర్ణాశ్రమాచారసద్వర్తనోద్ధారకత్వంబునం బొల్చునాహ్లాదభావాప్రమేయుం
డవౌనట్టిదేవుండవున్నీవకావే, త్రిలోకంబులన్ లీలఁ బుట్టింప రక్షింప సంహారముం
జేయఁగాఁ జాలియున్నట్టి మూర్తిత్రయాకారసంభూతిహేతు స్వయంవ్యక్తమా
యాపరబ్రహ్మము న్నీవకావే, భుజంగేంద్రతల్పా, ప్రపన్నాఖిలాపద్వరానల్ప
కల్పా, భవద్భక్తి నాకుం బ్రసాదించి రక్షింపవే, భానువంశాబ్ధిరాకాసుధాధామ,
దైత్యేంద్రహృద్భీమ, నీలాంబుదశ్యామ, కోదండరామా, నమస్తే నమస్తే
నమస్తే నమః. 346

తే. అనుచు వినుతింపనారాముఁడనిరెయుఁచిన్న, వేంకటపతిక్ష్మానాథ వినుము నీదు
పుత్త్రుఁడగువీర వేంకటభూవరునకు, నగ్రసుతుఁ శుద్ధవిల్లు మదంశమునను. 347

క. అనియానతిచ్చి రాముఁడు, గనుఁగొననంతర్హితుండుగా మేల్కనియా
చిన వేంకటపతి బాంధవ, జనములకావిధముఁదెలిపి సంతోషమునన్. 348

క. చిన వేంకటపతినృపమణి, కనక ప్రాకారముఖ్యకైంకర్యంబుల్
జనులెన్నఁగ మోదంబొ, ప్పనొనర్చి భజించె రామభద్రస్వామిన్. 349

ఉ. ఈమహిఁజిన్న వేంకటపతీశ్వరుఁడర్థుఁ జెందఁజేయు ము
క్తామితహారవాహమదహస్తి సువర్ణముఖోరుసంపదల్
ప్రేమను శత్రుకోటికిని భీషణరేఖనుగల్గఁజేయు ము
క్తామితహారవాహమదహస్తిసువర్ణముఖోరుసంపదల్. 350

సీ. ఏధన్యునిజధామమిందిరాకాంతకు మానితకేళికామందిరంబు
ఏఘనుభుజపీఠమీమహికామోదకరరమణీయసౌఖ్యప్రదంబు
ఏభూభుజునిజిహ్వ యాభారతికి నెప్డుఁగమనీయనృత్తరంగస్థలంబు
ఏకాంతుకరుణావిలోకనంబాశ్రితగురుజనములకు ముంగొంగుపసిఁడి
తే. యతఁడు సామాన్యుఁడే సగరాంబరీష, భరతనలరంతిహైహయప్రముఖపూర్వ
రాజచర్యుండు శ్రీరంగరాజచంద్రు, చిన్న వేంకటపతినృపశేఖరుండు. 351

సీ. జంటమొగంబులసామిముద్దులకుఱ్ఱతల్లిగేస్తుఁడు సిగఁదాల్చుపువ్వు
పడిగలజంకతత్తడి నెక్కునెఱరౌతుపారుగూరిదొరకును బోరుగుఱ్ఱి
నిరునాలు మేనులనెసఁగు వేలుపుతండ్రిపట్టిపట్టిపుబలుపంజ మెకముఁ
దనబిడ్డనుజూపులనుగాచుకొనుడాలుగలమేటితల్లినిఁగన్నవాని
తే. నక్కుఁజఱచియునట్టాఁగి చెక్కిలడఁచి, కలఁచి నీరుగఁజేసి నల్గడలయందుఁ
గడిమి నెంతయుఁజెలఁగుచుఁగలయ మెలఁగి,యుబ్బుఁజిన్న వేంకటపతిగబ్బియసము.

క. చిన వేంకటపతినరవరు, ఘననిర్మలతేజమలరుఁగర్ణాటమహీ
వనజాయతాక్షి మైఁబూ, సినయభినవకుంకుమంబు చెలువుదలిర్పన్. 353

మ. పరమప్రీతి జిలెళ్లనారపమహీపాలేశుసత్పుత్త్రుఁడా
మరసాక్షుండిరువెంగళాంబనరిసంహాసైకశూరుండు భా
సురధైర్యుండగుచిన్న వేంకటపతిక్షోణీంద్రుఁడుద్వాహమ
య్యె రమన్నన్నగరాజతల్పుఁడు వివాహంబైనచందంబునన్. 354

క. మతిచేఁగమనీయతరా, కృతిచేఁబతిభక్తిచేనొగిందగనాభా

రతికిన్ రతికిని సతికిని, నతిశయముయినతిరువెంగళాంబికయందున్. 355

మ. జననంబందిరి చిన్నవేంకటమహీశస్వామికిన్నందనుల్
ఘనచారిత్రుఁడు తిర్మలాధిపుఁడు సంగ్రామాష్టనుండంచు భూ
జనసంస్తుత్యతఁ గాంచు వేంకటపతిక్ష్మాజానియున్ధర్మవ
ర్తన రాణ్మించుసిరంగరాయమనుజాధ్యక్షుండన్నవ్వరున్. 356

క. కృతిమెఱుఁగుటయరశరణన, హితమతి మనుచుట కవీంద్రులేమడిగిన స
మ్మతినిచ్చుట చినవేంకట, పతితిరుమలనృపతికెపుడుఁ బాయనిగుణముల్. 357

సీ. గోపాలమూర్తియౌగోపాలభూపాలచంద్రుఁడు దనదురాజ్యంబునవను
బట్టంబుఁగట్టిన బాహాబలస్ఫూర్తి మెఱసి ధర్మంబున ధరణినేలి
వర్ణాశ్రమంబుల వరుసతో నడపుచు నీతిబాధలులేక ప్రీతి జనులు
సంపదలనుదేల సవనోత్సవంబులు దఱచుగానూరూర జఱుగుచుండ

తే. సకలనరనాయకులుగనుసన్నమెలఁగఁ, దనకు వేలూరు నిజరాజధాని గాఁగఁ
బరఁగెఁగడుఁజిన్నవేంకటపతికుమార, రత్నమైనట్టి శ్రీరంగరాయమౌళి. 358

క. దిమ్మరివైరులఁబొరిగొని, కొమ్మనుచునుబసిఁడి వేలకొలఁదులుగా ని
త్యమ్మునుగవులకునొసఁగుట, నిమ్మగు శ్రీరంగమానవేంద్రునిగుణముల్. 359

సీ. ధాటీనిరాఘాటఘోటకోద్ధూతపాంసుపటలంబు నల్లడఁబొఱఁజల్లి
బంధురతరగంధసింధురనికరశీకరము నిబ్బరముగఁజిలికి చిలికి
వితతదోర్బలవిజృంభితయోధశరగణ గండాహతులఁ జాల బెండువఱిచి
వీరరసావేశఘోరసద్భటవిభేదఘట్టనలనుజాపమ్ముపెట్టి

తే. యుదయగిరిదండవెలుఁగొండుచుండుకుతుప,శాహుబలదర్ప దనహుతాశనునినడఁచి
వినుతిఁగాంచెను సకలభూజనులచేత, రమ్యగుణహారి శ్రీరంగరాయశౌరి. 360

సీ. మామమామగువానిమామనుగన్నయయ్యమూరిమిమనుమనికొడుకుకొడుకు
కొండలదొరపట్టి కొడుకుతేజీమేఁతమేఁతమూలగువానిమేటితాత
తొలుఁబల్కు గుత్తాలఁదోలెడునాతనిమనుమనిమనుమనిపగతుసుతుఁడు
బిడ్డగేస్తునితండ్రిబిడ్డనిమామన్నకొడుకునుక్కడఁచినకడిఁదిమగఁడు

తే. దానగుణమున వితతప్రతాపమునను, జక్కఁదనముననసహాయసాహసమున
సాటియగుఁగాకయితరులసాటియౌటులఁ, జేయఁగావచ్చు శ్రీరంగరాయమణికి.

క. శ్రీరంగరాయశశిగొబ్బూరికులుండైనవెంగళోర్వీశుతనూ
జారత్నముఁబాపమ్మన, పారవిభవమలరఁగా వివాహంబయ్యెన్. 362

సీ. మఱి పోచిరాట్కులమండనుండగు వెంగభూనాయకాగ్రణిపుత్త్రి యైన
రాఘునమ్మను బోచిరాజువేంకటరాజుతనయ వెంగమ్మను దా వివాహమయ్యె
నా సతీత్రయమును ననురక్తితో సర్వకర్మసహాయ మై తగ భజింప
నతిశయభోగభాగ్యాభివృద్ధిని జాల రాణించి ధర్మమార్గప్రచారి.
తే. యనుచు విద్వజ్జనంబులు వినుతిసేయ, వెలసె నెంతయు ననసహాయవిక్రమాఢ్యుఁ
డావపీటిపురాధీశుఁ డైనచిన్న, వేంకటపతీంద్రు శ్రీరంగవిభుఁడు మిగుల. 363

సీ. దరముతోఁ జీనికప్పురముతో ఘనశకంధరముతోఁ జోడు గాఁ దనర మెలఁగి
శరముతోఁ దుహినభూధరముతో ఋక్షవిసరముతోఁ బ్రతియనఁ జాల మెఱసి
హారములతో ముత్యపుసరులతో దైవతతరులతో ననురక్తిఁ దగ నొనర్చి
రాజుతో నింద్రేభరాజుతోఁ బన్నగరాజుతో నెనయగు రంగుఁ బూని
తే. దశదిశాత్యంతపరిపూర్ణతను వహించి, రహిని వెలసెను శ్రీరంగరాయమౌళి
ధాళధళ్యప్రభాముఖ్యధవళకీర్తి, కవిజనాధీశవర్ణనగమై చెలంగ. 364

క. ఇట్టిగుణంబులు గలతోఁ, బుట్టువులనురక్తిఁ గొలువఁ బోరుల రిపులన్
గొట్టి మనుమార్గచర్యను, బట్టగుచును వేంకటేశ పార్థివుఁ డలరున్. 365

చ. కుటిలవిరోధిరాజమదకుంజరసింహకిశోరమూర్తి వి
స్ఫుటహరిభక్తితత్పరుఁడు పూరుకులీనుఁడు ధర్మవేది వేం
కటపతిరాయశేఖరుఁ డగణ్యగుణాకరుఁ డమ్మహాత్మునిం
బటుమతియౌ బృహస్పతికిఁ బన్నగభర్తకు నెన్న శక్యమే. 366

సీ. తా భుజింపఁగలేక తలిగ వడ్డించినయన్నంబు సతతంబు నమ్ముకొనుట
పారి బీదతనమున నారులకుఁ దనసొమ్ము పుడకమాత్రం బైనఁ బొరయనీక
యొకటికి రెండుగా నొగి వడ్డి రాఁబట్టి ధనమెల్ల మూలను దాఁచుకొనుట
తనుఁ జూడవచ్చినఁ గనికరంబును లేక కలసొమ్ములెల్లను గిలుబుకొనుట
తే. మానె నేనియు నెనవచ్చు మానితాన్న, దానవితరణభోగప్రజానురంజ
నపరుఁ డై నట్టిచినవేంకటపతి వేంక, టపతికి నినలశ్రీ వేంకటపతి యరయ. 367

చ. జలరుహబాంధవాత్మజుఁ డొసంగును రేఁపటిపూటభక్తితో
గలువలరాయఁ డిచ్చు నొడికంబుగ మాఁపటివేళ వేడ్కచే
నెలమి నొసంగు వేంకటపతీంద్రుఁడు రేఁపును మాఁపు నర్థిన
ర్థులకు సమస్తవస్తువులు దోరముగా ననివార్యదాతృతన్. 368

సీ. వైభవంబున నెనవచ్చును మఘవుఁ డులో భీతి డాఁగకయున్న భిదురపాణి
సౌందర్యమునఁ గొంత సరివచ్చుఁ బురహరుకనువెచ్చఁ గనకున్న మనసిజుండు
గాంభీర్యమునఁ బోలు ఘనరాఘవాస్త్రాగ్రమున నివ్వెఱక యున్నఁ గంధిరాజు
కాంతినిఁ బ్రతియౌ మఖధ్వంసిపదహతిఁ గందుఁ జెందకయున్నఁ గమలవైరి
తే. యనుచుఁ జతురంబునిధివేష్టితావనీశ, సకలకవిజననికరంబు లభినుతింప
నలరునార్వీటిపురవరాధ్యక్షుఁ డైన, రణజయవిహారి వేంకటరాయశౌరి. 369

చ. ఇనవిభుఁ డైన వేంకటపతీశుఁడు దక్షిణబాహుపీఠిని
పెనయ వహింప భూభరమహోన్నతరాక్రమశేషు నింతె భూ
జనములు సర్వసంపదలఁ బొంగి చెలంగి సుఖింప నాగభూ
భృన్నగవరాహభోగులకు మానుగ నూఱటుగల్గె నెంతయున్. 370

సీ. ఆగమోక్తసుదక్షిణాన్వితముగఁ జేయు సవనితో దశదశసవనములను
బహ్వ్యమ్ములను భూసురవర్యులకిచ్చునుదలుచుగా బహువిధదానములను
ఆరూఢిగాఁగ నూతనముబెట్టించు సద్రసోపేతాన్నసత్రములను
గనకగోపురసప్రకలితంబుగా వేడ్కఁ గట్టించు దేవతాగారములను
తే. రాజమాత్రుండె ధరణీపరాహబిరుద, వినుతుఁ డాత్రేయగోత్రపవిత్రుఁ డాన
తారకోటీరరుగ్భాసిజితాంఘ్రిధాము, వసుఁడు వేంకటపతిరాయరాజమౌళి. 371

సీ. నెఱయీఁగి బలుఁ జెట్టునిగనిగల్లడునవ్వ చిక్కులదొరరంగు స్రుక్కఁ జేసి
జగడాలమునిఁ జేనిజిగిఁ గేరి వినువాఁక చాయలనింబునటుఁ బాయఁ ద్రోచి
పలుకుఁజెలికలకోల్కతళుకులగిమ మించి యంచలమైసిరిఁ గొంచెపఱచి
తెరగంటిరొకిమ్మని తేజనొంపునునెల్చి పాలరాయనిపసఁ బాఱఁదోలి
తే. ప్రొద్దుకడవేళఁ బూచునాపూవుతావి, కళకుఁ బుట్టించి చావంత యనువుఁ దగడి
కడిమి నలుగడలంను వేంకటపతీశు, నసము మిగుల మేలనఁగఁ జెన్నలరుమందు. 372

ఉ. ఇమ్మహియందు వేంకటపతీంద్రునభోమణిసాటియౌ ప్రతా
పమ్మనివార్యతన్వెలఁగి బంధురమై నలుదిక్కులెల్లనుం
గ్రమ్మిన దుర్జయాహితధరావరులెల్లను భీతిచే దివాం
ధమ్ములఁ బోలి డాఁగిరి మదంబులుపెంగి గుహాంతరంబులన్. 373

సీ. రాజాధిరాజవీరప్రతాపాంకుఁడౌ వేంకటపతిరాయవిభుఁడు వేడ్క
నూరపకృష్ణపక్షోణీశసత్పుత్రి నప్పలాంబనునమరాద్రిధైర్యుఁ
డసఘుండు పోచిరాజాన్వయుండు గురఘునాథరాజేందుని నందనలను
విమలసచ్చారిత్ర వెంగమ్మ పద్మాయతాక్షి కోనేటమ్మయననిరుపమ

తే. నొగి వరించెను సతులను ముగురియందు, నశ్వినియునాదియగుతారకాళిలో ర
మణునియనురక్తిఁగాంచురోహిణివిధమున, నలరుఁబతిమన్ననలనప్పలాంబ మిగుల.

ఉ. అంబుధిరుద్ధభూస్థలిని నారసి చూచిన దీటు లేదుగా
యంబుదవేణులందు సుగుణావళిచేతను యానధూతకా
దంబకుఁబోషితాశ్రితకదంబకునాస్యనిరస్తశీతరు
గ్బింబకు భద్రదప్రథితకీర్తివిడంబకునప్పలాంబకున్. 375

క. దీనులను బ్రోచు సతతము, మానకృపారసనిగుంభితోజ్జ్వలమతియై
జానుగనిల వేంకటపతి, భూనాథునియప్పలాంబ బుధనుతులెసఁగన్. 376

సీ. తాలిమిచే భూతధాత్రికిఁ బ్రతివచ్చు వాగ్వైఖరిని సరస్వతికి హెచ్చు
సత్యవాక్పరిధిని సత్యభామకునీడు వైభవంబుననిందిరావనితజోడు
మాంగల్యమున సర్వమంగళకెనఁజాలు భద్రసంపదఁగల్మిపడఁతిఁబోలు
నన్నదానంబున నన్నపూర్ణకుసాటి పతిభక్తి నలయరుంధతికిఁబోటి
తే. యనఁగఁబొగడొందు నుభయాన్వయంబులకును, వన్నెవాసియుఁగలుగంగవసుధనార
వీటి వేంకటపతిపృథివీవరాప్తు, కాంతనర్ధాంగలక్ష్మియౌనప్పలాంబ. 377

క. వారిరువురుగని రనఘుల, వీరాగ్రణి రామరాజవిభునిన్ శౌర్యో
దారుండనఁదగుతిమ్మప, రారమణుని వేంకటాద్రిరాజవిభోజున్. 378

తే. ఘనతరాన్యోన్యమోదంబుగలుగ మెలఁగి, చెలఁగుచుండెడియారాజసింహవరులు
యన్నదమ్ములసౌభ్రాత్రమభినుతింపఁ, జిలువరాయనికైనను నలవియవునె. 379

సీ. కమలాతనూభవాకారరేఖనుబొల్చి సతులనుమోహావసతులఁజేయుఁ
గదనగాండీవివిఖ్యాతిని రాణించి పరులను సురవధూవరులఁజేయు
దేవతాభూజవితీర్ణినిఁదనరుచుఁగవులసంపన్నహార్దవులఁజేయు
వినుతసద్ధర్మప్రవీణత్వమున మించి జనులను సన్మోదఘనులఁజేయు
తే. ననుచు వినుతింతురఖిలనరాధిపేంద్ర, సభలనెప్పుడు సత్కవీశ్వరులు వేడ్క
లలర నెంతయునార్వీటికులపవిత్రుఁ, డైనవేంకటపతినృపాలాఢ్యునెలమి. 380

సీ. ఘనధర్మసద్గుణకమనీయమగుటనో పలుకు రామామోఘబాణమయ్యె
వర్ణితమిత్రానువర్తనంబవుటనో పృథివీధరణమింపురేఖయయ్యె
ఘోరారికర్ణవిదారణంబగుటనో సాహసంబింద్రజోత్సాహమయ్యె
వరవర్ణినీమనోహరవృత్తియౌటనో సోయగంబు సుమాస్త్రుచాయయయ్యె
తే. నార పరిపంథిరాజగర్వాంధకార, నలినహితుఁడైనతిమ్మభూనాయకునకు

ననుచుఁ బొగడుదురఖిలనృపామృతాంశు,లహరహంబును మదితొత్తులగుచుఁ జెలఁగి.

క. రాముసకు లక్ష్మణుఁడు సు,త్రామునకుఁ ద్రివిక్రమాభిధానుండట్లా
రామాధిపునకుఁదిమ్మధ, రామండలపతి మహానురక్తిగ మెలఁగున్. 382

సీ. కరుణారసార్ద్రితసరినచ్చునొక్కింత పదినూఱు చేతుఁబసఁగువాఁడు
వైభవంబునఁ బ్రతివచ్చునుబరికింపనొకసహస్రముకన్నులొనరువాఁడు
క్ష్మాభారభరణదక్షత నెనయగుఁజూడ దశశతాననములఁదనరువాఁడు
పరమ తేజంబునఁ బాటియౌనెన్నంగ వేయికరంబుల వెలయువాఁడు

తే. గాకయితరుల నెటు దీటుగా నుతింప, వచ్చు మనుమార్గచరితుఁ డవార్యబాహు[ను.
శౌర్యుఁ డంభోధిగాంభీర్యుఁ డార్యవినుతుఁ, డయిన యార్వీటితిమ్మభూపాఢ్యునకు

చ. పొడఁగననర్థికర్థమిడి పోయెదమూరికినంచుఁ దెప్పని
ప్పుడెకదయిచ్చినాపనక భూరికృపామతి వస్తువాహనా
లుడుగరలిచ్చియన్నసుగుణోజ్జ్వలుఁ డార్వీటితిమ్మలేంద్రుఁడీ
నడపడిగల్గునే శిబినృనాథదధీచులకున్న నిమ్మహిన్. 384

## ప్రహరణకలితవృత్తము.

చతురభుజబలశోభనజూఁడగునా, ర్వీటితిరుమలభూవిభుపటహము ది
క్తటములవియనుద్ధతిచనఁదనయం, తట సయపడి శాత్రవులిడుదురరిన్. 385

## ఫలసదనవృత్తము.

నిటలతటమున బొమలు నిచి కలనియందా, ర్వీటితిరుమలనృపశశి వితతకరహేతి
స్ఫుటతఁ బఱపనరితతిపాలులెడపంతం,తట వనములఁ జనిందడఁబడుచు భీతిన్.

## కుసుమితలతావేల్లితవృత్తము.

క్షోణిపై ఖడ్గాళిద్యుతితతి మిణుంగుర్లుగాఁ గానిపించున్
గోపోద్రేకప్రాకటమదరిపుక్షోణిపాలాంబురుట్ఛ
భాపాళుల్వ్రీడఁగ నలుదెసలంబర్వియార్వీటితిమ్మ.
క్ష్మాపాలాంభోజహితుబలపరాగంబు ధ్వాంతంబుఁ జేయున్. 387

సీ. పలుమాఱు వైరిభూపాలురరాజ్యసప్తాంగముల్గట్టిల్క నాక్రమించు
జగజెట్టివలెఁజేరి జలకట్టిగతిఁమాఱి చలపట్టి బుసకొట్టి చప్పరించుఁ
బుసమిదాలువువేయిపడగల్లాడంగ నడి మెట్టుఁ గిలకొట్టు బడలుపడఁగఁ
గదలమోరతోఁ పునూఁకుడుఁజేసి కోటాడి కొమ్ములనెగఁదట్టుఁ జిమ్మిచిమ్మి

తే. కలఁచి కబళించి కడుపడి బలిమి మించి, గెలిచియార్వీటి వేంకటక్షితిపుతిర్మ
లేంద్రుఁ డలమూఁపునను నిల్చియిరవుకొనియె, రాజనుతులొప్ప ధరణీవరాహమూర్తి.

మ. అనిలో నార్వీటితిర్మలాధిపుమహోగ్రాసిన్ రిపుల్ భగ్గి పా
వనలీలన్ రవి దాఁటి దేవగణికావాటింజరించిందుఁ బ్ర
జ్జనుగూర్చుండిన మోవిగంటిఁ గని లజ్జన్ రంభ కన్వాల్చె నా
వనమున్వంచె ఘృతాచి పూనిరి సునందామేనకల్మానమున్. 389

శా. భీతిన్నన్యపరాఙ్ముఖాహితవరుల్ భీమాటవీవాసులై
శీతోష్ణాదులకోర్చి యోగనిరతిన్ శీర్ణానిలాహారులై
చేతోజారి భజించుచుంజటిలులై చిత్రంబు సంరక్షసం
ప్రీతింగాంతురు రాయలాధిపునిమాశ్రీతిర్మలాధీశు చేన్. 390

తే. చేఁదు దిగ మ్రింగి సుధ నుఁ జేర్చినట్టి, హరునివలెనాశ్రితావగుణాళినడఁచి
గుణమొకింతయుఁగలిగినఁగొని గ్రహించు, రాయలాధిపుతిరుమలరాయశౌరి. 391

సీ. పరకాంతలఁ గన్నతల్లిఁ గా భావించి చూచుఁడు పరధనంబుఁ దృణంబుపగిదిఁ జూచుఁ
బరులదూషింపఁ డెప్పటికిని గఱ్ఱైన బొంకు నాలికయందుఁ బొసఁగనీఁడు
న్యాయమార్గమొకింత పాయ వర్తిల్లఁడు ధర్మమొన్నాళ్లసైనఁ దప్పఁబోఁడు
చాడిఁ జెప్పిన విననీఁడు సెన్నఁటికినొకింతైనఁ గోపంబు పొంతఁ జనఁడు

తే. విడువఁడాశ్రితరక్షయే వేళనైన, ధరలనలనృగరామభూపతులఁ బోలి
మేలిగొనములమేలిమి మెలఁగ మరగి, భానునిభుఁడైన తిరుమలపార్థివుండు. 392

చ. సరసకళాప్రవీణుఁడతిసాహసుఁడంచితధర్మవేది భూ
సురవరపోషి దాని రిపుసూదనుఁడద్వయతానువర్తియీ
శ్వరభజనాతిసక్తమతి సాధుజనాదరణుండటంచును
ర్వర నుతిఁ దిర్మలక్షితిపవారిజమిత్రుఁడు గాంచె నెంతయున్. 393

సీ. కట్టించె నేరాజు గగనంబునొఱయ విరూపాక్షప్రాగ్ద్వారగోపురంబుఁ
బెట్టించె నెన్నృపభిదురపాణి హృదిష్టమృష్టాన్నసత్రంబు నిత్యుఁ గూర్చి
చేయించె నేపుణ్యశీలుండు ద్విజులకు పడుగులు పెండిండ్లు కడు ముదమునఁ
గావించె నేమహీకాంతుఁడు ముప్పొద్దు పంపాధిపతికి సపర్య భక్తిఁ

తే. దలఁచు నేధన్యుఁ డాత్మను దనకుఁగలుగు, మానితైశ్వర్యమీశ్వరాధీనమనుచు
నతఁడు మనుజేంద్రమాత్రుఁడె యధిపమౌళి, రాయలాధిపుతిరుమలరాయమౌళి.

ఉ. ఆఱవీటితిరుమలాధీశ్వరుఁడు రాము, భద్రకథ లఘుద్విపదనొనర్చ

పరమభక్తినా ప్రబంధంబు శ్రీవిరూ, పాక్షుపేరఁ జేసె నంకితముగ. 395

సీ. శ్రీరంగనాథుఁగవేరజాతటమున మును ధర్మవర్మప్రార్థనఁ బొనర్చి
నిలిపినవైఖరిని మహీధరశ్రేష్ఠమైనకిష్కింధాభిధానదివ్య
నగభేదియై రమానాయకదేహశ్రమాంబుస్వరూపంబున ననఘమూర్తి
యగుతుంగభద్రామహానది మధ్యమ శ్రీరంగమందిరక్షేత్రమునను
తే. క్రముకముఖభూజముల మల్లికాప్రతతుల, తాళిఁగలవనమును వేసి యాయుపవన
సీమయందును శ్రీరంగధామునునిచె, రాయలోర్వీశుతిరుమలరాయవిభుఁడు. 396

తే. చెలువు నల్లిండ్లు వనము నికేతుదేవ, భవనసత్రప్రపాసుతులనఁ బరఁగుసప్త
సంతతులఁ గాంచె వరుసను సుజనములు, పొగడ నార్వీటితిరుమలభూభుజుండు.

చ. అమరఁదగులీలఁ దిక్పతులన్ నృపాధిపుసద్గుణశీలధారుణీ
ధవమునఁ బుట్టి సర్వవిబుధప్రణుతుం డల్లరంగదేవతా
నరపతిలోకముల్ప్రియ నవ్వరసన్వాహరించి రాజశే
ఖరశిరమాపహించుటను గాంచెనుగీర్తి సుపుత్రసంతతియున్. 398

సీ. గంధసింధురజవసైంధవవీరగణంబులు బుధ్యాగ్ర్యసంపదగాఁగ
దిగ్గజకర్ణబాధకరసుభటాట్టహాసముల్వేదమంత్రాళిగాఁగ
దళితాహితాశ్వమత్తగజఘటాలంకృతధరాతలంబు వితర్దిగాఁగ
ఖండతరాటోపమండలపరిపంథిరాజవరులు పశుప్రతతిగాఁగ
తే. భూతభేతాళదేవతాప్రీతిగాఁగ, జటులసంగరసవనప్రపంచంబొనర్చి
వినుతికెక్కెను ధరను నార్వీటితిరుమల, భూమిపాలుప్రతాపాగ్నిసోమయాజి. 399

తే. పటుయశోనిధి చిన్నవేంకటపతీంద్ర, వీరవేంకటపతిరాయవిభుతిరుమల
నృపతి జిల్లేళ్లకొండమహీవరాఘ్య, తనయురాలైనట్టికోనేటమ్మను వరించె. 400

క. అనసూయతార్యతాశుచు, లనసూయాంచిసుధాంశునల్లముఖుల దీ
టన నారవీటితిరుమల, ఘనుకోనేటమ్మ వినుతిఁ గాంచె ధరిత్రిన్. 401

సీ. సన్నుతికెక్కినసతతాన్నదానంబు వోఁడమినాయన్నపూర్ణ సాటి
గణుతింపఁదగినట్టికడుఁదాల్మిగోనమున జలరాశిమేఖలారలన సాటి
సంస్తుతింపఁగఁదగుసర్వలక్షణములఁ బాలేటిదొరముద్దుపట్టి సాటి
వినుతికిఁజాలినవిమలమాంగల్యతఁ జలిమలఁబొడమినచెలువ సాటి
తే. గాకయితరమహీనాథకామినులను, సాటియనవచ్చునెట్టులార్వీటితిరుమ
లక్షితీశ్వరునర్ధాంగలక్ష్మియనఁగఁ, బరఁగుకోనేటమ్మను బుధవరులసభల. 402

సీ. దుర్జయరాజన్యదోశ్శక్తులుడిగించి సర్వసర్వంసహాచక్రభార
ధరణదక్షత మహాప్రౌఢులౌ శ్రీకృష్ణరాయలు నార్వీటిరామరాజ
తిరుమలరాయాదిధరణినాయకులును వారలదేవులు వసుధఁగీర్తిఁ
గనరె యాకీర్తికి జననంబు పోషితకవిజనసన్నుతిగాదెయట్టి
తే. కవిజనాధారవిఖ్యాతిఁ గాంచి మిగులఁ, గవులఁబోషించి తన్నుతి కబ్బములను
తింపవెలసెను నార్వీటితిరుమలక్క, మావరేంద్రుకోనేటమ్మ మహిని మిగుల. 403

శా. దీనత్రాణుఁడు తిమ్మరాజమహీభృద్దేవేంద్రుఁడుద్యద్భుజా
నూనస్ఫారబలాహతాహితమహీశోత్సాహుఁడాపోచిరా
మ్భానాథోత్తమరామరాజతనయన్ బూతాత్ముఁ దిర్వంగళాం
బానారీమణినగ్నిసాక్షిగను జేపట్టెం బ్రమోదాత్ముఁడై. 404

క. ఆమదిరాక్షులు తిమ్మ, క్ష్మామండలపతియు మనిరి సౌఖ్యోన్నతులన్
శ్రీమేదినులను హరిబలెఁ, బ్రేమలు చిత్తముల మిగులఁబెనఁగొని నిగుడన్. 405

మ. అమరాహార్యసమానధైర్యుఁ డరివర్యధ్వంసి సద్వైభవా
నిమిషేంద్రుం డగుతిమ్మరాజమణి కోనేటమ్మ శ్రీరంగభూ
రమణున్ శ్రీచినవేంకటక్షితిపునిన్ రాజద్గుణాంభోనిధిం
బ్రమదంబొప్పఁగఁగాంచి సంతతము బుధవ్రాతంబు గీర్తింపఁగన్. 406

చ. ఎలమినిఁ దిమ్మరాయవసుధేశుసిరంగనృపాలవర్యుఁడు
జ్జ్వలవిజయాతిశౌర్యపరవైరిసవర్ణితరూపచండదో
ర్బలమహనీయదానగుణరాజిలి కాంతులఁ గేలిసేయు నా
బలరిపుపుత్రసింహాసురపాలరతీశబలాబ్దచంద్రులన్. 407

క. కురుకులమణియగు శ్రీరం, గరమావరుయశము దీటుగాఁ బూననుదా
సరిగాక డాఁగె శారద, సరసిజభవవదనజలజసదనములందున్. 408

సీ. పరమవైభవమునఁ బ్రతివచ్చునొక్కింత చుక్కపేరిటినాఁతిసుతునితాత
విక్రమోదగ్రత వినుతింప సరివచ్చుఁ జుక్కపేరిటినాఁతిసుతునితాత
గాంభీర్యగుణమున గణుతింప సరివచ్చుఁ జుక్కపేరిటినాఁతిసుతునితాత
యధికబలంబున నరయనుద్దనవచ్చుఁ జుక్కపేరిటినాఁతిసుతునితాత
తే. కాకయితెఱుఁగెట్టు దీటుగా నుతింప, వచ్చు నార్వీటిపురవంశవర్ధనుండు
విమతగజసింహుఁడగు తిమ్మవిభుతనూజ, చిన్నవేంకటపతిరాయశీతఘృణికి. 409

మ. అనిఁదిమ్మాధిపుచిన్నవేంకటనృపాగ్రక్షుండు గీర్వాణరా
ట్టనయుండంచును మాల్కొనన్ వెలిచి యార్తత్రాణపారీణుఁడై

ఘను సేవించుట యుక్తమంచు రిపుభూకాంతుల్ మదేభాశ్వమం
డనముల్ దెచ్చిరొసంగి పెట్టుదురు దండంబుల్ వినీతాత్ములై. 410

మ. ఇలఁ దిమ్మప్రభుచిన్నవేంకటధరిత్రీశోరుసత్కీర్తినిన్
గలధౌతాద్రిని నాగిరీంద్రమును నుత్తుంబాబ్ధిపాథీశుపైఁ
దెలుపొందన్ శివు నాగిరీశుతల్పై శీతాంశునిన్ గంగనున్
దులలోనిట్లు జూఁడుంచి తూఁచ ములుదాఁ దోచున్ యశంబున్నెడన్. 411

తే. ఇట్లు సుతియుక్తమిల నుతికెక్కియుసుఁగుఁ, దమ్ముఁడౌ తిమ్మభూభర్త నెమ్మిఁగొలువ
రాజకులమణి కోదండరామవిభుఁడు, దనరుఁ గర్ణాటరాజ్యపదస్థుఁడగుచు. 412

క. ప్రణుతపరాక్రమతిగ్మకి, రణుఁడార్యనుతుండు సకలరాజమకుటప
న్మణిరంగదంఘ్రిభాసుర, గుణియౌ రామవిభుఁబొగడ గురునకు వశమే. 413

క. వనజాహితకులుఁడగు శ్రీ, చినవేంకటపతినృపాలశేఖరునకుఁదా
మనుగరుణ నిచ్చి వచియిం, చినయట్టినగంబొసంగు చిత్తముతోడన్. 414

సీ. జగములు గంపింప సాహసవృత్తిని సనిరక్తకై గర్వవిధ్వంసియగుట
పట్టాభిషేకవిఫలతనొందియు జటివేషధారియై వనముప్రవేశమగుట
యపరాధియగువానినవనిలోనఁదుర్మింపలేకర్కతనూజుతోడాసపడుట
చెలరేఁగి మదిని వచింపక మిగులఁ బుణ్యజనౌఘసంహారియగుట
తే. పరిహరముగాఁగ ధర్మతత్పరత రాజ్య, మేలి యసహాయశూరత నెసఁగి పుణ్య
జనుల రక్షింపఁగోరి దాశరథి వేంక, టాద్రిపేంద్రుని రాముఁడై జనించె. 415

సీ. ఎంతఁజల్పినమానవంతఁజేయుటె కాని యంతలేదనుటయాపంత లేదు
సజ్జనసాంగత్యసరణినుండుటె కాని యితరమార్గమొకింత లేదు
ప్రాకటసుకృతసంగ్రహబుద్ధియే కాని నీతిదూరంబైనరీతి లేదు
పరధనంబు తృణంబుపగిదిఁ గాంచుటె కాని మోమెత్తి చూచుట మొదలె లేదు
తే. దుష్టనిగ్రహమొనరింపఁ దొడరుఁగాని, పరుల గుణదోషమెన్నుటవలను లేదు
రాముఁబోలిన సుగుణాభిరాముఁడైన, వేంకటపతీంద్రు రామభూవిభునికరయ. 416

సీ. అలసటచేనైన ననృతమౌ మాటాడఁడాడినమాట శిలాక్షరంబు
మఱచియైనను నసన్మార్గవర్తనలేదు సర్వత్ర ధర్మప్రవర్తనంబు
కలనైననొరులను నలుకతోఁ జూడఁడు చూచిన సంతతశుభకరంబు
వలయికలోనైననర్థికీయఁడు కొంచెమిచ్చిన దారిద్ర్యమెల్లఁదొలఁగు
తే. నెప్పటికినైనఁ బ్రజలకల్లెంతయంత, సంతసమెకాని వేరగుచందమొందఁ

డనుచు ధరనభినుతిఁగాంచియలరునార, వీటివేంకటపతిరామవిభుఁడు మిగుల. 417

సీ. సదయప్రవర్తన శౌరిదాఁబ్రతివచ్చు నరసారథియనంగఁబరఁగఁడేని
ఘనగుణస్ఫూర్తి సాగరుఁడుదానెనయగు విషధినామంబున వెలయఁడేని
కాంతిని రోహిణీకాంతుండు సరిఁబోలు దోషాకరాఖ్యతోఁదొడరఁడేని
సర్వజ్ఞతను త్రిలోచనుఁడు చూడఁగనొప్పుఁ దామసగుణముఁదాఁదాల్పఁడేని

తే. యితనికనుచును బుధతతుల్ నుతియొనర్పఁ, దనరునెంతయు లోకైకధన్యుఁడఖిల
వసుమతీభారభరణనిర్వాహకుండు, వేంకటపతింద్రిరామపృథ్వీవరుండు. 418

మ. వనజాదిప్రసవాశుగంబులు శుకాశ్వంబిక్షుచాపంబు మీ
నసమోదగ్రపతాక దాఁచి ధరకుజ్ రాఁబోవులక్ష్మీసుతుం
డని భావింతురు నెమ్మనమ్ములను మోదాభ్రాంతిచే భామినుల్
ఘను రామక్షితిపాధ్యనార్తజనరక్షాదక్షు నెల్లప్పుడున్. 419

## ల య గ్రా హి.

దిక్కుల జయించుమది నెక్కుడుగ రామపతి పెక్కగుబలంబులిరుచక్కిఁగొలువంగా
నొక్కపయనంబుసననిక్కడికి రాఁదలఁచునిక్కమిది వార్తవిని కెక్కుడగుమారుం
డొక్కరుఁడుగల్గఁడిప నెక్కడివిచారములు మ్రొక్కికొలువన్ వలెను స్రుక్కి పనసీమన్
ద్రొక్కవలెఁగాలగతులక్కరణి వచ్చుహరి దిక్కనుచు వీరములు దక్కుదురు వైరుల్.

సీ. ఘనఘనాఘనసముత్కరగళితాశనిఘోషఘోరరవముల బెట్టు గెలిచి
ప్రళయకాలోగ్రభైరవకరఘంటికాఘణఘణధ్వనులనుగడు హసించి
సృష్టనర్మాహర్యక్షవిభిన్నోన్నతస్తంభకటపటారావములను బరిహసించి
ఘోరవేహామాత్యవిదారణోద్ధతకిటిఘుటఘుటస్వనములఁ గొంచెపఱిచి

తే ధరను వెలసెను రిపునృపధవపథూని, కాయములగర్భనిర్భేదక్రమవిహారి
గౌరవంబార్యులెంచంగఁగాంచి రామ, ధారుణీనాథుభూరిభేరీరవంబు. 421

చ పరధరణీశరాజ్యముల బల్విడి రామనృపాలుసేన స
త్వరమునవాక్రమింపఁజనఁదత్పదరేణువు దిక్కులందునం
బరమున నిండఁబొల్పెసఁగె భాస్కరుఁడుంబగలింటిదీపమై
యరయఁగ ధూళిధూసరితమయ్యె నభశ్చరకుంతలాగ్రముల్. 422

శా. ఉత్సారోవాణుఁడై దిగంబరుఁడునై యుగ్రాంశుఁడై పొల్పఁగా
శిక్షేత్రంబునఁబోవువాఁడు చటులాజిన్ రామభూపాలకా
ధ్వత్తున్ మార్కొని తత్కరాసినిహతుండైనట్టివాఁడాసహ

స్త్రాక్షేత్రేంద్రము నెక్కి కుత్రాసనుండై దివ్యుఁడౌఁజూడఁగన్. 423

మ. కనఁగాఁజిత్రముగాఁగఁజేయు రణరంగక్షోణియందున్న శ
త్రునృపాలావళియర్కమండలముఁదోదోపాడుచున్ దాటి వే
చని రంభాదినిలింపవామనయనాసంఘంబుతో నెప్పుడున్
ఘనదాంపత్యమునొంద రామమహిభృత్ఖడ్గాబ్జజుండెంతయున్. 424

ఉ. శ్రీకరమూర్తి రామనృపశేఖరుఁడాజి విరోధిభూపవా
నీకముఁద్రుంపఁదన్మకుటనిర్గతరత్నములు ప్రవాహినుల్
వే కొనిపోయి నింపఁబ్రభవింబొగిపంబడెనిమ్మెం బయోధి ర
త్నాకరమంచుఁగాక కలవా మును వార్ధియందు రత్నముల్. 425

మ. అనిలో రామనృపాలుబారిఁబడి శత్రామాత్యశుండాలవా
హనపుత్రాప్తులపంగఁగాంచి హతశేషారాతిసర్గంబు భీ
తిని వింధ్యాదిమహీధరంబులను నెంతే దాఁగి గ్రాసార్థమై
వనితాయుక్తముగా వసించుచుల పర్ణంబు నాకెత్తుచున్. 426

శా. వీక్షింపంబడె రామభూవిభుఁడు నౌదార్యంబుచే మించి జ
న్యక్షోణిన్ రిపుకోటులందునుమునత్యంతంబు తత్పంకజా
తాక్షుల్ దీనతరార్తులై కురియుబాష్పాంబుప్రవాహంబు ప్ర
త్యక్షప్రక్రియనాక్రమించి మరుదేశాంతంబులన్ మించుటల్. 427

ఉ. తామసులై బలాబలముఁదాముదలంపక నిన్ను నిర్వసిం
గ్రామముఁజేసియోడి రిపురాజులు పుట్టలు నెట్టులెక్కి శ్రీ
రామనిరాంశసంజనిత రామమహీమహిరాజకీర్తి సే
వా మముఁగావవేయనిన వాల్మి సత్కృతి భ్రమ నవ్వుచున్. 428

ఉ. రాముని హైహయుం బరశురాముని హైమవతీకుమారు సు
త్రామతనూజుఁబోలిన పరాక్రమమున్న నమందరంబుచే
రామవిభుండు శత్రుజలరాశి మథించుచు వేడ్కఁగాంచెఁ ద
త్నాముజఘోటకప్రముఖసంపదలెల్ల సురేంద్రువైఖరిన్. 429

## విజయసీసమాలిక.

శ్రీమన్మహాసుధాధామవంశంబుర్వి వినుతికెక్కఁగనుద్భవించినట్టి
రఘురామమూర్తియౌ రామరాజక్షమాపాలుండు జూటూరిబైట మున్ను
ఖండనభూమినిఁబన్నినాఁగతురబారికి నడచి యాహారశౌర్య

గరిమచేఁగరులను హయంబదాతులఁ బోరిఁగొని జయలక్ష్మిఁ బొందెనట్టు
లాసనమును పేరనమరినపురియొద్ద మైసూరివారటు మాఱుకొనను
గణుతికెక్కినగంధసింధురతురంగమవీరభటనికాయములు పెక్కు
గలదళముల వారిదళవాయిలైనకుమారయ్య చనుదెంచి పోరుఁ దీర్పఁ
గని కరిపుటఁగన్న కంఠీరవేంద్రునికైవడి మిగుల దుర్గర్వమెసఁగ
మేలైన కాసరకోటతిమ్మయ సబినీసుకృష్ణయ కార్యనిపుణుఁడైన
పుట్టి వేంకటపతితిమ్మాపాలుఁడాదిగాఁగలదొరల్ చతురంగబలముతోడ
నిరుగడ వెనుక ముందఱఁ ద్రొక్కి నడువంగ ధరణీవరాహపతాక మెఱయ
బలరజంబంబుదపథసురకామినీబృందధమ్మిల్లంబులందు నిండఁ
బలుమాఱు దెచ్చుచుఁ గంధవాహనుఁడు నాట్యమెలమితో నాడుచునిట్టిరణముఁ
గాననేరెటువ ముదమున గౌరవపాండవుల్ పెనఁగిరీరీతిని వినుతిచేయ
ఖడ్గమరీచులాకసము దిక్కులఁ గప్ప సుతహితబంధుసంతతులతోడఁ
గరులకుఁ గరులును హయములకు హయములును కాల్బలంబునకును కాల్బలంబు
దలపడి పోర శాత్రవసేనలఁ గుపడించినప్పుడుగని నిజసేనఁ జెదర
నియ్యక పురికొల్పి ప్రయ్యాలు గాననిమొనఁ జొచ్చి చించుచు మూలలుగను
జొరఁబోరి మఱియును జొప్పువాగక విశ్వరూపుఁ బూనినశౌరిరూపు మాడ్కి
నరులకందఱకును నన్నిరూపంబులనక్కడక్కడ మొనకాని నిలిచి
శూలిపోలిక లయకాలునికైవడి మారిమసఁగురీతి మాఱులేక
రంపపుపాటుఁ జేతంపవననవనీలఁ గందుకక్రీడగాఁ గంధరములు
ధర డొల్లఁబదములు కరములు కాయంబును బ్రక్కడొక్కనియే యుపయుపరాక
ఖండనువఱిగినట్లుండ గాత్రంబులఖండముల్ కుప్పలుగాఁ గనూలు
విదళితద్విపమును వినిహతహయము నిపాతితవీరపదాతియును వి
ఖండితవాహవేదండచయాగ్రసకంధరంబును విశకలితపాద
కర్ణనాసోష్ఠమస్తకకంఠకరంబు విభ్రష్టకేయూరహారమును భూష
ణంబు విశ్రుతసింహనాదంబును విదార్యమాణగదాసితోమరరథాంగ
పరశుపట్టసశూలపరిఘంబు వినిహతిచామరకేతనచ్ఛత్రమును వి
లీయమానతురగాళి ఖురసముద్ధూతవిపులపాంసుంబు విరహితాన
కారానకరటిఘీంకారఘంటాఘణంఘణత్కారభూషణఝణత్కారతురగ
కింకిణీనూపురక్రేంకారవీరభటాన్యోన్యధిక్కారసమాజిభూమి
యగునట్లుగాను మహాస్రప్రవాహముల్ ఛత్రియుతంబుగా సాఁగి పాఱ
శాకినీప్రముఖపిశాచజంబుకకంకవాయసంబులకుఁ దనివారఁ బెద్ద

పబ్బంబుగా వీరభటసామజాశ్వాళిఁబోరిఁగొని హారులనుగరులఁబట్టి
శరణన్న నృపతులఁగరుణతోఁగాచుచుఁబఱవడిఁగొందఱఁబట్టి విడిచి
కాందిశీకత నలుగడలకుఁబాటిన వెంటనంటక మళ్లివిడుపట్టుఁ
జూఱగాఁగొని జయభేరుల మ్రోయంగ సైన్యంబులిరుగడపార్శ్వములఁగొలువ
నిజశిబిరంబున నిండువేడుకఁదలపూవు వాడక సుఖంబున వసించి
క్షితిసురోత్తముల్లాశీర్వాద మొనరింపఁబ్రమదలు నీరాజనములొసంగ
రామ రాజకులాబ్ధిరాకాసుధాకర రాజాధిరాజ వీరప్రతాప
రాజమార్తాండ సుత్రామసన్నిభయష్టదిగ్రాజభయదార్క తేజ రాజ
పరమేశ యనుచును భటకవిగాయకుల్ వినుతింపనసదృశవిజయగమన
తే. బొందెఁగడు శ్రీవిరూపాక్షుభూరికరుణ, సిరముగానెంతయును దనుఁజేరనార
వీటిపురవంశమణియార్యవినుతచరితుఁ, డైనకోదండరామరాయనరవరుఁడు. 430
సీ. ఎల్లప్పుడునుగనులెఱ్ఱగాఁజేసుక వడి మోరతోఁ బనుగనుతెగయును
గనుఁగొనుచూరక తనపుఁదానపఁకును బుడిబుడి కడుపుల్లో ముడుచు మొగము
మదవృత్తి మేననుగదుఁడఁమాఁగుచు బయల్ సానసా రకునుజేబారలిడును
గాలావటించునే వేళనుజూచిన బుసకొట్టుచుంబంట విసముఁబెట్టు
తే. ననుచు భూదారహార్దనాగాహివరుఁ, బరిహసించుచు ధారణీసరసిజాక్షి
భామినీలోకనూతనపంచబాణు, రామరాజేంద్రుఁమూఁపు రహి వహించె. 431
సీ. ఘనమదోద్ధతవృత్తి కరిశాబకములందు గతివిభ్రమము రథాంగములయందు
పరపీడనము వీరభటసంకులములందు త్వరితలాఘవము సైంధవములందు
ధర్మవిధ్వంసంబు దారుణాహవమందు ఖరకరత్వము సాయకములయందు
భీషణారావంబు భేరిభాంకృతులందు యతిచంచలత మండలాగ్రమంద
తే. కాని తనయందుఁబ్రజయందుఁగానఁబడక, యుండనేలెను ధారుణీమండలంబు
శౌర్యమునవాదిరాజన్యచర్య మెఱసి, రాజకులభూషణుండు రామరాజవిభుఁడు.
మ. కుముదాప్తాన్వయభూపు రామవిభునింగో వ్వంగనక్రాంతసుం
గములై వచ్చి నిజాంకగుర్ధపతాకల్ చాల శోభిల్లపా
శీములంజొట్టును డిగ్గి కాన్కలిడి హాళింబలంబుల జేయుచ్వారం
బ్రమదంబందఁగఁజేయుచుండురురు సర్వక్షోణిపాలాగ్రణుల్. 433
క. అనవరతకృతాధ్వరములు, ననిమిషులకు మిగుల మోదమున్రించుచుఁగాం
చెను భూజనులెంచఁగ వరు,సను రామవిభుండు సత్సంతానంబుల్. 434
క. శ్రీంపెడిగినసన,కి నంతయు నదిరామనరవరాగ్రణియొసఁగుక్

సంతతవితరణరేఖా, చింతామణియనుచు బుధులు క్షితి నుతిచేయన్. 435

మ. అలరన్ రామవిభుండు శిక్షితముగా నార్యప్రజస్తుత్యమై
వెలయన్నర్చనపూర్వధర్మవిలసద్విద్యావిశేషంబును
జ్వలమైనట్టిగుణంబు నద్దెసలనున్ వ్యాకీర్ణమై మార్గణా
వళులెల్లప్పుడు సన్నిధిన్ మిగులనున్ వర్తిల్లఁ జిత్రంబుగన్. 436

మ. ఘనకర్ణాదులఁబోలు రామధరణీకాంతేశునౌదార్యమున్
గని యాశారసువర్ణభూధరములన్ గాపుంచికీశేంద్రులన్
దనరన్నెమ్మది దేవతల్విబుధవిత్తప్రేమలేదిమ్మహా
త్మునకిట్లున్నను వీనిసేఁపని సురస్తోమంబు మోదంబునన్. 437

మ. జనపాలాయిదియేమి కల్పకము శేవన్ భూమిపై రాల్చెఁ గ్రొ
న్ననలన్నన్ వినుమో శచీశ ధరణీనాథాద్యుఁడౌ రామరా
జనిశంబర్థులకర్థినర్థమిడు మిత్రాత్మోద్భవున్ మీఱియం
చును జెప్పన్ దలయూఁచి మెచ్చుచునటంచన్ దెల్పు వాఁడంగ్రితోన్. 438

చ. తిరముగ నిల్కోఁ కఁగట్టిఁ దీర్పనిరాముఁడు కింసకీమనున్
గరళిము లేని శంకరుఁడు కందఁదఁ జెందనిశీతభానుఁడున్
సరియగుఁగాకయున్నసటు సాటగునంచు జనంబులెంపఁగాఁ
బరఁగు ధరిత్రి రామనరపాలునికీర్తి మనోజ్ఞమూర్తియై. 439

సీ. ఘోరవిద్వారిధరారమణౌఘనోద్గర్వంబు కారంబుఁగిడను మాన్పి
దుష్టాహితేశవధూసంఘమానసేందీవరోల్లాసంబుఁబోవఁద్రోచి
దర్పితాజేయశాత్రవయామినీరాజమండలముసంభ్రమముమాణించి
పరిపంథిమానవవరచాయమై ఘనప్రాలేయపటలంబుఁ బాఱఁదోలి
తే. హిలిపయోరుహములకునింపెసఁగఁజేసి, శ్రీజనస్తుతి సొంగనద్దెసలు వెలుఁగ
ధరణిఁగోదండరామరాడ్ధరణిపాల, వినుతిభూరిప్రతాపభాస్కరుఁడు చెలఁగు.

సీ. జిగిమెండిసరిగంచు చెంగావినలువని కాంతిమంతుగఁ గంతయుఁగట్టుకొనఁగ
శ్రీగంధమిళితకాశ్మీరపంకంబని తెలుపోయుదురు మేననలఁదుకొనఁగ
జాజులజాతియైనసంపంగిదండని చూతురు కొప్పునఁజుట్టుకొనఁగ
ఘనహారపద్మరాగయుతభూషణమని ప్రీతిఁబొందు సురాత్మ బెట్టుకొనఁగ
తే. భ్రమసి తిరుగుదురట్టుల దిగ్భామలెప్పుడును జతుర్వారశృంగారమును ఘటింపఁ
గమలజాండంబునిండ చెల్వలరు రామ, విభునికీర్తిప్రతాపములు వెలయుచుండ. 441

శా. కారుణ్యాంబుధి పోచిరాట్కులసుధాకిరణ్ఢీశుఁడర్థార్థి మం
దారుండై విలసిల్లుకృష్ణమనుజాధ్యక్షేందుసత్పుత్త్రి నాం
చారమ్మన్ బరియించె రామధరణీశస్వామి మోదంబునన్
శ్రీరాంభోనిధికన్యనచ్యుతుఁడు మున్ జేపట్టినట్టుంబలెన్. 442

తే. రాజమణియోజిలెల్లతిర్మలరాజు, తనయ వెంకమదేవిను ద్వాహమయ్యె
నారవీటిరామభూపాలకాగ్రగణ్యుఁ, డఖిలబాంధవనికరంబు లభినుతింప. 443

ఉ. సూరపవంశవర్ణనుఁడు సూరిజనావనుఁడైనయోబధా
త్రీరమణీశునాత్మజ సుధీనుతనుగ్గమదేవినిన్ మహో
దారుఁడు రామరాజహిమధాముఁడు వేడ్కను బెండ్లియయ్యె నా
గౌరిని మోదమొప్పఁ గిరకంధరుఁడున్ బరియించుకొంగిగిన్. 444

మ. కురువంశాగ్రణిరాయలాధిపునిశ్రీకోదండరామాఖ్యభూ
వరుఁడంభోజహితాన్వయాబ్ధిశశి శశ్వత్కీర్తియౌ పోచిరా
ట్పరణీపాలనియుచ్చిరాజుతనయన్ ధన్యస్వశీలాంకన్
హరిణాంకాస్యను రాగమొంచను వివాహంబయ్యె మోదంబునన్. 445

ఉ. సంగివరంగిభార్గవుఁడు సాధుజనావనుఁడౌ జిల్లెల్లతి
ర్వేంగళనాథరాజసుతను విశ్రుతసద్గుణశాలివాల సా
రంగశిరాస్యనుగ్గమను రామవిభుండు వివాహమయ్యెను
ప్పొంగుచు సర్వబంధుచయము౯ దగునౌనని సన్నుతింపఁగన్. 446

తే. వెండ్రమునల జిల్లెల్లతిర్వేంగళేంద్రు, తనయయైనట్టి నాంచారమను బరంగ
నారవీటికోదండరామావనీశుఁ, డఖిలబాంధవసందోహమభినుతింప. 447

సీ. కావేరికాల్వలు గాఁ దీర్చి కట్టించి కట్టినాతని పేరుఁ గలిగి తనరు
కులమొప్పఁ జేసిన జగ్గరాజువంశజుఁడగు చోళభూపాలునన్వయాబ్ధి
సోముఁడౌ వరదరాట్త్రోణీశునప్పలమానవాధిశుకుమారికఁ జిరు
వెంగళాంబను నారవీటివంశలలాముఁడౌ రాయలాధీశునగ్రతనయుఁ

తే. డఖిలరాజన్యమస్తకన్యస్తముకుట, మాన్యమణిరాజపాదతామరసుఁడలఘు
చరితుఁడైనట్టిరామరాజ్ఞనవిభుండు, పరిణయంబయ్యె బాంధవప్రణుతులెసఁగ. 448

ఉ. భానుని నప్పుడింతయెడఁ బాయనిఛాయయుఁ బోలి రామభూ
జానిమనంబు రా మెలఁగి చాల సపర్యలొనర్చు మన్ననన్
మానుగఁ గాంచి బాంధవసమాజము సొంపు వహింపనంగనా

మానవతీచయంబు గుణమండనసన్నుతిఁగాంచె నెంతయుఁన్ గీతిచేయఁన్. 425

చ. భరతకులప్రదీపుఁడరిభంజనుఁడంచితరాజధర్మత
త్పరమతియారవీటిపురధాముఁడు రామమహీతలాధిపే
శ్వరుఁడు మదిన్ బ్రమోదమొదవన్ గనెనుగ్గమదేవి యందు భా
సురసుకుమారునిన్ సుగుణశోభితునింబెద వేంకటాధిపున్. 450

క. ఘనుఁడగురామన్నృపాలుఁడు, కనినాంచారమ్మయందుఁగడుమోదముతో
దను జినవేంకటపతిన్నృప, వనజాహితు రాజవంశవర్ధనునఘున్. 451

క. వెండియు నాంచారమ్మకు, మండితయశుఁడైనరామమనుజేశునకా
ఖండలసన్నిభుఁడగుకో, దండమహీపాలతుహినధాముఁడు పుట్టెన్. 452

మ. శమితారాతిబలుండు రామమనుజేశస్వామి రాజాస్యరా
గమదేవీమణివల్లఁగాంచెను మహాహ్లాదంబుతో ధన్యునిం
బ్రమదానూతనపంచబాణుసుగుణభ్రాజిష్ణుఁబంచాస్యవి
క్రముఁబాహాబలగభీరు వేంకటపతిక్ష్మాపాలకాగ్రేసరున్. 453

సీ. సంగీతసాహిత్యసరసవిద్యాప్రౌఢి రాజీవగర్భతనూజు భోజు
ఘనధర్మగుణగణకాంతిని స్తంద్రతి గానణాంతకుఁడైనరాము సోముఁ
జండతరాటోపసౌందర్యశైఖరి త్క్ష్మాధరకన్యాకుమారు మారు
సకలభూభరణభుజాబలవిస్ఫూర్తిఁబవనభుజకులసార్వభౌము భీముఁ
తే. దెగడిప్రహసించియుఁజికించిధిక్కరించి,మించిసరిఁబోల్చిప్రతియయి మేటియగుచుఁ
దనరుఁగోదండరామభూధవునిపెద్ద, వేంకటోర్వీశ్వరుండార్యవినుతులెసఁగ. 454

చ. బలిసదనంబుఁబొదుకొని పన్నగభర్తనిపంగఁజేసి భూ
తలముజనాక్రమించెను సుధాజలరాశి మథించి నాకమున్
గలయఁగఁబర్వి కల్పకముఁగైకొనెనిట్లు జగత్త్రయంబునన్
వెలసెను రామరాజుపెద వేంకటభూపతికీర్తి వేడుకన్. 455

తే. అప్పుడుర్విఁగోదండరామావనీశు, పెద్దవేంకటనరపతి పెండ్లియయ్యె
నెలమిఁబోచిరాట్పినవేంకటేశుపుత్రిఁ, గోనమాంబను బాంధవకోటియలర 456

సీ. సతతంబునతిభక్తిఁబతిసేవసేయుచునతులితసంపదయతిశయిల్ల
నత్తమామలుపట్టిననురక్తినడచుచుఁదోడికోడండ్రతోఁగూడి మెలఁగి
వదినెలు మఱఁదండ్రుమదమందనట్లన మఱఁదులఁదారతమ్యములఁబ్రోచి
సుతులఁబ్రీతినిఁగాంచి హితబంధుబుధదాసదాసీజనంబుల దయను మనిచి

శా. కారుణ్యాంబుధి ప్రోడ మెట్టినిల్లు, సన్నెవాసినిఁ జెలఁగంగ మన్ననఁగనె
నారవీటి వేంకటపతిక్ష్మాధినాథు, కోనమాంబకు సాటి యేమానవతులు. 457

క. రతిమదనుల శచీంద్రుల, గతి సౌఖ్యములందు మనిరి కాకోదరరా
ణ్ణుతపెద్ద వేంకటాద్రి, క్షితిపతి కోనాంబ విబుధకీర్తనలెసఁగన్. 458

సీ. హరిరాజహరిరాజహరిరాజులకు సాటి పటుబలాజ్ఞానూనభాసనముల
హరిహయహరిహయహరిహయులకు సరి వితతక్షమాకాంతవిభవములను
హరిసుతహరిసుతహరిసుతులకు నెన వినుతజనౌదార్యవిక్రమముల
హరిపౌత్రహరిపౌత్రహరిపౌత్రులకుఁ బ్రతి సద్ధర్మవిజ్ఞానసాహసముల
తే. ననుచు నెవ్వాని వినుతింతురఖిలవిబుధు, లగణుహీరకశతకోటి యారవీటి
వంశకలశాబ్ధిరాకాసుధాంశుఁడతఁడు, పరఁగుఁ బెదవేంకటక్ష్మాభర్త యలమి. 459

ఉ. ఆలములోన రాచమనుజాధిపుమా పెదవేంకటావనీ
పాలుఁడు శత్రులందును మఁబల్వురఁ దగు నిద్ధరప్రవాహముల్
చాలఁగ వార్ధినించె నటుచాలునె భార్గవరాముసాటి
భీలతయొంతకొండ యని చెప్పఁగ నేల 460

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.— 1923.